ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
# జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం 11.08.2024 | సంపుటి : 11 సంచిక : 32 | పేజీలు : 12 వెల: రూ. 4/-
RNI NO.APTEL / 2013 /50370

సామాన్యుని స్వరం
JANAMSAKSHI TV
జనంసాక్షి tv JANAMSAKSHI


Simultaneously Published from Hyderabad & Karimnagar
ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్



భారత్‌-మాల్దీవుల బంధం

## బలోపేతానికి కృషిచేస్తాం

- మాల్దీవుల పర్యటనలో విదేశాంగ మంత్రి జైశంకర్‌
- అధ్యక్షుడు మొహమ్మద్‌ ముయిజ్జుతో భేటీ

న్యూఢిల్లీ(జనంసాక్షి):మాల్దీవుల పర్యటనలో ఉన్న భారత విదేశాంగ మంత్రి ఎస్‌ జైశంకర్‌.. ఆ దేశ అధ్యక్షుడు మొహమ్మద్‌ ముయిజ్జుతో భేటీ అయ్యారు.

మిగతా 2లో..

తెలంగాణలో కొత్త విమానాశ్రయాల

## ఏర్పాటును పరిశీలిస్తాం



12లో

## గూగుల్‌ దిగ్గజంతో రేవంత్‌ భేటీ

సంస్థ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించిన ముఖ్యమంత్రి

- పలు అంశాలపై అధికారులతో చర్చ
- హైదరాబాద్‌లో సెంటర్‌ విస్తరణకు జోయిటిస్‌ కంపెనీ సుముఖం



కాలిఫోర్నియాలోని గూగుల్‌ ప్రధాన కార్యాలయాన్ని సందర్శిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌ రెడ్డి


హైదరాబాద్‌(జనంసాక్షి): అమెరికాలో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన కొనసాగుతోంది. కాలిఫోర్నియాలో గూగుల్‌ ప్రధాన కార్యాలయాన్ని సీఎం సందర్శించారు. ఆ సంస్థ ప్రతినిధులతో ఆయన చర్చలు జరిపారు. రాష్ట్ర అభివృద్ధిలో సాంకేతిక పరిజ్ఞాన వినియోగంపై రేవంత్‌రెడ్డి చర్చలు జరిపినట్లు సీఎం కార్యాలయ వర్గాలు వెల్లడించాయి. గూగుల్‌ ప్రతినిధులు వారికి ఆహ్వానం పలికారు.సీఎం వెంట మంత్రి శ్రీధర్‌బాబు, ఐటీ, పరిశ్రమల శాఖ ఉన్నతాధికారులు ఉన్నారు. ప్రపంచంలో ప్రముఖ జంతు ఆరోగ్య సంస్థగా పేరొందిన జోయిటిస్‌ కంపెనీ హైదరాబాద్‌లోని కెపాబులిటీ సెంటర్‌ విస్తరించాలని నిర్ణయించింది. 2024 సెప్టెంబర్‌ నుంచి ఈ విస్తరణ కార్యకలాపాలు ప్రారంభించాలని నిర్ణయించింది. దీంతో వందలాది మందికి కొత్త ఉద్యోగాలు లభించనున్నాయి. హైదరాబాద్‌లో జోయిటిస్‌ ఇండియా కెపాబిలిటీ సెంటర్‌ను విస్తరించనున్నట్లు ప్రకటించింది. అమెరికా పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్‌ రెడ్డి మంత్రి శ్రీధర్‌బాబుతో పాటు అధికారుల బృందంతో కంపెనీ ప్రతినిధులు సమావేశమయ్యారు.

మిగతా 2లో..

## తెలంగాణ ప్రభుత్వంతో కలిసి పనిచేస్తాం

బయోడిజైన్‌ రంగంలో నైపుణ్యాల అభివృద్ధి లక్ష్యం • ప్రభుత్వంతో భాగస్వామ్యం.. శాటిలైట్‌ సెంటర్‌ పై ఆసక్తి

ముఖ్యమంత్రికి లేఖను అందించిన స్టాన్‌ఫోర్డ్‌ యూనివర్సిటీ బృందం



న్యూయార్క్‌(జనంసాక్షి): అమెరికాలో ముఖ్యమంత్రి రేవంత్‌ రెడ్డి బృందం పర్యటన కొనసాగుతోంది. కాలిఫోర్నియాలోని స్టాన్‌ ఫోర్డ్‌ యూనివర్సిటీ, గూగుల్‌ ప్రధాన కార్యాలయం, జొయిటిస్‌ కంపెనీని సీఎం

మిగతా 2లో..



## రేషన్‌ కార్డుకు మార్గదర్శకాలు జారీ

గ్రామీణప్రాంతాల్లో వార్షికాదాయం రూ.లక్షన్నర, మాగాణి 3.50 ఎకరాలు, చెలక 7.5 ఎకరాలు ప్రామాణికం • పట్టణప్రాంతాల్లో రూ. 2 లక్షలుగా నిర్ధారణ

- సక్సేనా కమిటీ సిఫారసుల మేరకే అర్హత ప్రమాణాలు
- ప్రజాప్రతినిధుల అభిప్రాయాలూ పరిగణలోకి..
- మంత్రివర్గ ఉపసంఘం భేటీలో నిర్ణయం
- విధివిధానాలపై పూర్తి కసరత్తు
- వివరాలు వెల్లడించిన మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

హైదరాబాద్‌(జనంసాక్షి): ఏళ్లుగా తెల్ల రేషన్‌ కార్డు కోసం ఎదురు చూస్తున్న ప్రజలకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. రేషన్‌ కార్డుల జారీ పక్రియను వేగవంతం చేసింది. అర్హులందరికీ తెల్ల రేషన్‌ కార్డులు మంజూరు చేస్తామని ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం.. ఆ దిశగా అడుగులు వేస్తోంది. తాజాగా ఇదే అంశంపై రాష్ట్ర కేబినెట్‌ సబ్‌ కమిటీ భేటీ అయ్యింది. మంత్రి ఉత్తమ్‌ కుమార్‌ రెడ్డి అధ్యక్షత జరిగిన ఈ సమావేశంలో ఇతర మంత్రులు, సంబంధిత శాఖా అధికారులు హాజరయ్యారు. రేషన్‌ కార్డుల జారీపై మంత్రి ఉత్తమ్‌ కీలక వ్యాఖ్యలు చేశారు. శనివారం నాడు కొత్త రేషన్‌ కార్డుల మంజూరీపై సచివాలయంలో జరిగిన మంత్రివర్గ ఉపసంఘం భేటీకి చైర్మన్‌గా మంత్రి ఉత్తమ్‌ కుమార్‌ రెడ్డి వ్యవహరించారు. ఈ సమావేశానికి మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌ రెడ్డి, దామోదర రాజనరసింహ హాజరయ్యారు.తెల్లరేషన్‌ కార్డుల పంపిణీకి విధివిధానాలపై మంత్రులు ఉత్తమ్‌ కుమార్‌ రెడ్డి, దామోదర రాజనర్సింహా, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో కూడిన మంత్రివర్గ ఉపసంఘం సమావేశమై చర్చించింది. రాష్ట్రంలో అర్హులైన ప్రజలందరికీ తెల్ల రేషన్‌ కార్డు జారీ చేస్తామని మంత్రి ఉత్తమ్‌ కుమార్‌ రెడ్డి తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో వార్షిక ఆదాయం లక్షన్నర, మాగాణి 3.50 ఎకరాలు, చెలక 7.5 ఎకరాలు ప్రామాణికంగా తెల్ల రేషన్‌ కార్డు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే పట్టణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రెండు లక్షలుగా నిర్ణయించారు. పట్టణ ప్రాంతాల్లో భూములను కాకుండా వార్షిక ఆదాయాన్ని ఆధారంగా రేషన్‌ కార్డు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. రేషన్‌ కార్డుల పంపిణీలో లబ్దిదారుల ఎంపికకు విధి విధానాల రూపకల్పన

మిగతా 2లో..

## తెలంగాణలో టీడీపీని బలోపేతం చేస్తాం

త్వరలోనే పార్టీకి కొత్త అధ్యక్షుడి నియామకం

ఆంధ్రప్రదేశ్‌ ముఖ్యమంత్రి చంద్రబాబు

హైదరాబాద్‌(జనంసాక్షి):తెలుగు ప్రజల కోసం పుట్టిందే తెలుగుదేశం పార్టీ అని, తెలంగానలోనూ పార్టీ బలోపేతం కావాల్సి ఉందని టిడిపి అధినేత, ఎపి సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. శనివారం ఎన్టీఆర్‌ ట్రస్ట్‌ భవన్లో ముఖ్య నేతలతో చంద్రబాబు నాయుడు సమావేశం అయ్యారు. తెలంగాణాలో పార్టీ పునర్నిర్మాణం పై చర్చ జరిగింది., ప్రస్తుతం ఉన్న పార్టీ పదవులు అన్ని రద్దు చేసినట్లు.., రాష్ట్ర నూతన అధ్యక్ష ఎన్నికకు త్వరలో నిర్ణయం తీసుకోబోతున్నట్లు

మిగతా 2లో..

## బయ్యారంలో వెంటనే ఉక్కు ఫ్యాక్టరీని ఏర్పాటు చేయాలి

నూతన రైల్వేలైన్‌ దృష్ట్యా వెంటనే పూర్తి చేయాలి

వినోద్‌ కుమార్‌ డిమాండ్‌

2లో

## మూడో విడత రుణమాఫీకి సర్కారు సిద్ధం



- రాష్ట్రంలో అన్ని ప్రాజెక్టులు నిండాయి
- అన్నింటా జల విద్యుత్‌ ఉత్పత్తిని పెంచండి
- అధికారులతో డిప్యూటి సిఎం భట్టి సమీక్ష

హైదరాబాద్‌(జనంసాక్షి):త్వరలో మూడో విడత రుణమాఫీకి సర్కారు సిద్ధమవుతోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. కాగా జల విద్యుత్‌ కేంద్రాల్లో గరిష్ఠ విద్యుత్‌ ఉత్పత్తికి చీఫ్‌ ఇంజినీర్లు చర్యలు చేపట్టాలని తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశాలు జారీ చేశారు. కృష్ణా, గోదావరి నదీ పరివాహక ప్రాంతాలతోపాటు పలు ప్రాంతాల్లో భారీగా వర్షాలు కురుస్తున్నందున వీలైనంత ఎక్కువ ఉత్పత్తిపై థర్మల్‌, హైడల్‌ ప్రాజెక్టుల సీఈలు దృష్టి సారించాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన థర్మల్‌, హైడల్‌ విద్యుత్‌ ఉత్పాదకతకు సంబంధించి మహాత్మా జ్యోతిరావు పూలే ప్రజాభవన్‌లో ఆ శాఖల సీఈలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో అధికారులకు పలు సూచనలు చేశారు. థర్మల్‌ పవర్‌ ప్రాజెక్టులకు సంబంధించి ప్రతిప్లాంట్‌లో కనీసం 17రోజులకు సరిపడా బొగ్గు నిల్వలు అందుబాటులో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. ప్రజల

మిగతా 2లో..



బీఆర్‌ఎస్‌,బీజేపీ విలీనం

## అంతా ట్రాష్‌

భారాస ఔట్‌డేటెడ్‌ పార్టీ • కేటీఆర్‌ జైలు కెళ్లడం ఖాయం

ఆ పని రేవంత్‌ చూసుకుంటారు : బండి సంజయ్‌

హైదరాబాద్‌(జనంసాక్షి):మాజీ మంత్రి కేటీఆర్‌కు జైలు తప్పదని, ఆయన చేసిన అరాచకాలు, అవినీతి అందరికీ తెలుసునని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌ అన్నారు. బిజెపి, బిఆర్‌ఎస్‌ విలీనం వార్తలను ఆయన కొట్టి పారేశారు. బిఆర్‌ఎస్‌ పని అయిపోయిందని అన్నారు. శనివారం ఆయన

మిగతా 2లో..

## ఎస్సీ వర్గీకరణకు రాష్ట్రప్రభుత్వాలను ఆదేశించండి

- ప్రధానమంత్రి మోదీ చొరవ చూపాలి
- అమలుకు అన్ని రాష్ట్రాలూ త్వరగా ముందుకురావాలి
- ఇప్పటికే నాలుగు రాష్ట్రాల సీఎంలు ముందుకొచ్చారు
- రిజర్వేషన్లు అన్ని కుటుంబాలకు అందుబాటులోకి రావాలి
- మందకృష్ణ మాదిగ



న్యూఢిల్లీ(జనంసాక్షి):ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలుకు రాష్ట్రాలు త్వరగా ముందుకు రావాలని ఎమ్మార్పీఎస్‌ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ అన్నారు. ఈ రిజర్వేషన్ల వర్గీకరణపై ప్రధాని మోదీ నిర్దిష్టంగా హామీ ఇచ్చారని చెప్పారు. దిల్లీలో మందకృష్ణ మీడియాతో మాట్లాడారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాకారంలో మోదీ, అమిత్‌షా పాత్ర ఎంతో ఉంది. ప్రధాని, కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నాం. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలుకు రాష్ట్రాలు త్వరగా ముందుకు రావాలి. వర్గీకరణ డిమాండ్‌ ఉన్న ప్రతి రాష్ట్రంలో ప్రభుత్వాలు వెంటనే అమలు చేయాలి. వెంటనే అమలయ్యేలా రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించాలని మోదీకి విజ్ఞప్తి చేశా. సుప్రీంకోర్టు ధర్మాసనంలోని ప్రతి జడ్జికీ పేరు పేరునా ధన్యవాదాలు. రాజ్యాంగం అమలు

మిగతా 2లో..



## వయనాడ్‌ విలయం కలిచివేసింది

- బాధితులకు అన్ని విధాలా అండగా ఉంటాం
- క్షతగాత్రులకు ప్రధాని మోడీ పరామర్శ
- దెబ్బతిన్న ప్రాంతాల్లో ఏరియల్‌ సర్వే
- ముఖ్యమంత్రి పినరయ్‌తో కలసి సమీక్ష

తిరువనంతపురం(జనంసాక్షి):కేరళలో ప్రకృతి ప్రకోపానికి బలైన వయనాడ్‌ బాధితులకు అండగా ఉంటామని ప్రధాని మోడీ ప్రకటించారు. వారికి తగి సహాయం అందిస్తామని అన్నారు. వయనాడ్‌ విలయ ప్రాంతంలో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటించారు. భారీ వర్షాలు, వరదలతో కొండచరియలు విరిగిపడిన ఘటనలో బాధితులు, ప్రాణాలతో బయటపడిన వారిని మోదీ పరామర్శించారు. అనంతరం కేరళ సీఎం పినరయి విజయన్‌, గవర్నర్‌ ఆరిఫ్‌ మహ్మద్‌ ఖాన్‌, కేంద్రమంత్రి సురేష్‌ గోపి, ఇతర యవనాడ్‌ ఉన్నతాధికారులతో ప్రధాని సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. వయనాడ్‌లో కొండచరియలు విగిరిపడినప్పటి నుంచి ఘటనకు సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నట్లు చెప్పారు. ఈ విపత్తులో వందలమంది తమ సర్వస్వాన్ని

మిగతా 2లో..

## గాజాలో పాఠశాలపై ఇజ్రాయెల్‌ దాడి

### 100 మందికి పైగా మృతి!

గాజాస్ట్రిప్‌(జనంసాక్షి):హమాస్‌, హెజ్‌బొల్లాల కీలక నేతల హత్యల నేపథ్యంలో ఇజ్రాయెల్‌పై ఏ క్షణమైనా దాడులు జరిగే ప్రమాదం పొంచి ఉండటంతో..పశ్చిమాసియాలో పరిస్థితులు తీవ్రంగా మారాయి. ఈ సమయంలో కూడా గాజాపై ఇజ్రాయెల్‌ దాడులు కొనసాగిస్తోంది. తాజాగా తూర్పు గాజాలోని ఓ పాఠశాలలో తలదాచుకుంటున్న వారిపై ఇజ్రాయెల్‌ దాడి చేసింది. అంతర్జాతీయ మీడియా తెలిపిన వివరాల ప్రకారం తూర్పు గాజాలో నిరాశ్రయులు తలదాచుకుంటున్న ఓ పాఠశాలను లక్ష్యంగా చేసుకొని ఇజ్రాయెల్‌ దాడులకు పాల్పడింది. ఈ దాడిలో దాదాపు వంద మందికి పైగా ప్రజలు మరణించగా, పలువురు గాయపడినట్లు స్థానిక మీడియా వెల్లడించింది.గత వారంలో గాజాలోని మూడు పాఠశాలలపై ఇజ్రాయెల్‌ దాడులకు పాల్పడింది. ఇటీవల ఓ పాఠశాలపై ఇజ్రాయెల్‌ జరిపిన దాడుల్లో 30 మంది మరణించగా పలువురు గాయాలపాలయ్యారు. ఆగస్టు 1న దలాల్‌ అల్‌-ముఘ్రాబీ స్కూల్‌పై చేసిన దాడుల్లో 15 మంది మరణించారు.అక్టోబరు 7న హమాస్‌ ఉగ్రవాదుల మెరుపు దాడుల నేపథ్యంలో.. అందుకు ప్రతీకారంగా గాజాపై ఇజ్రాయెల్‌ విరుచుకుపడుతోన్న విషయం తెలిసిందే. ఈ

మిగతా 2లో..



## బ్రెజిల్‌లో ఘోర విమాన ప్రమాదం

సావోపాలో వద్ద కుప్ప కూలిన విమానం • 61 మంది ప్రయాణికుల దుర్మరణం



న్యూఢిల్లీ(జనంసాక్షి): బ్రెజిల్‌లో ఘోర విమాన ప్రమాదం జరిగింది. సావోపాలో వద్ద ఓ విమానం అదుపు తప్పి కుప్ప కూలింది. ఈ ప్రమాదంలో విమానంలో ఉన్న 61 మంది ప్రాణాలు కోల్పోయారు. సోషల్‌ మీడియాలో ఈ ప్రమాద దృశ్యాలు వైరల్‌ అవుతున్నాయి. గాల్లో అదుపు తప్పి చక్కర్లు కొట్టిన విమానం ఒక్కసారిగా కూలిపోయింది. భారీ ఎత్తున

మిగతా 7లో..

## బంగ్లాదేశ్‌లో ఆగని అల్లర్లు

సుప్రీం జడ్జీలు దిగిపోవాలని నిరసనలు

రాజీనామా చేసిన సీజేఐ

ఢాకా(జనంసాక్షి): బంగ్లాదేశ్‌లో మరోసారి అల్లర్లు చెలరేగాయి. ఈసారి నిరసనకారులు సుప్రీంకోర్టును లక్ష్యంగా చేసుకున్నారు. ప్రధాన న్యాయమూర్తి వెంటనే రాజీనామా చేయాలని వారు డిమాండ్‌ చేశారు. అలాగే ఇతర న్యాయమూర్తులు దిగిపోవాలంటూ కోర్టు వద్ద నిరసనలు చేశారు. దాంతో ఆయన దిగొచ్చారు. తాను రాజీనామా చేస్తానని వెల్లడించారు. బంగ్లాదేశ్‌


మిగతా 7లో..

## జమ్మూకశ్మీర్‌లో మిలిటెంట్ల కాల్పులు

ఇద్దరు జవాన్లు మృతి • ముగ్గురికి గాయాలు

శ్రీనగర్‌(జనంసాక్షి):జమ్మూకశ్మీర్‌అనంత్‌నగర్‌ జిల్లాలో ఉగ్రవాదులతో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు జవాన్లు వీరమరణం పొందారు. సైనికుడితో పాటు మరో ఇద్దరు పౌరులు గాయపడ్డారు. దక్షిణ కశ్మీర్‌ జిల్లాలోని కోకెర్‌నాగ్‌లోని అహ్లాన్‌ గగుర్మండు ప్రాంతంలో

మిగతా 2లో..



### మూడో విడత రుణమాఫీకి

# సర్కారు సిద్ధం

అవసరాలు తీర్చేందుకు నిబద్ధతతో పని చేయాలని స్పష్టం చేశారు. పనిలో నిర్లక్ష్యం, అలసత్వాకి తావు లేదని హెచ్చరించారు. విద్యుత్ శాఖ అంటేనే ప్రజల కోసం నిరంతరం పనిచేసే శాఖ అని చెప్పుకొచ్చారు. 24/7 పని చేయాల్సిన అత్యవసర శాఖ అనే విషయాన్ని అధికారులు, సిబ్బంది గుర్తుపెట్టుకోవాలని హితవుపలికారు. విద్యుత్ ఉత్పత్తిలో ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని, నిర్దేశిత లక్ష్యాలను సాధించేందుకు అనుగుణంగా సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని భట్టి విక్రమార్క అధికారులకు చెప్పారు. సకాలంలో నిర్ణయాలు తీసుకోకపోవడం వల్లే గతంలో శ్రీశైలం, జూరాల వంటి హైడల్ విద్యుత్ ప్రాజెక్టుల్లో సాంకేతిక సమస్యలు తలెత్తాయని, తద్వారా ఏర్పడిన నష్టం గురించి అధికారులకు వివరించారు. ఇకపై నిర్ణయాలు తీసుకోవడంలో అలాంటి పరిస్థితి పునరావృతం కాకూడదని చెప్పారు. ఇందుకుగాను వారానికి ఒకసారి విద్యుత్ కేంద్రాల పరిస్థితి, ఉత్పాదకతకు సంబంధించిన నివేదికలు తనకు పంపాలని ఉప ముఖ్యమంత్రి ఆదేశించారు. విద్యుత్ శాఖలో పని చేసే ఉద్యోగులకు ఎలాంటి సమస్యలు ఉన్నా వినేందుకు, పరిష్కరించేందుకు తాను 24గంటలూ అందుబాటులో ఉంటానని డిప్యూటీ సీఎం భట్టి చెప్పారు. ఒకవేళ తాను అందుబాటులో లేకుంటే సమస్యలను విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ప్రాజెక్టులకు సంబంధించి సీఈలు నిర్లక్ష్యం వహించినట్లుగా ఉంటే రాతపూర్వకంగా వారి నుంచి వివరణ తీసుకోవాలని డిప్యూటీ సీఎం ఉన్నతాధికారు లకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశానికి ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ట్రాన్స్ కో జేఎమ్డీ శ్రీనివాస్, ఎనర్జీ ఓఎస్డీ సురేందర్ రెడ్డి, జెన్కో డైరెక్టర్లు, సీఈలు హాజరయ్యారు.

## ఎస్సీ వర్గీకరణకు రాష్ట్రప్రభుత్వాలను ఆదేశించండి

లోకి వచ్చి 70 ఏళ్లు దాటినా రిజర్వేషన్ల ఫలాలు చాలా కుటుంబాలకు అందలేదు. వర్గీకరణకు మద్దతుగా నిలిచిన ప్రతి నాయకుడికీ కృతజ్ఞతలు చెబుతున్నా. ఎస్సీ వర్గీకరణను దక్షిణాదిలో నలుగురు సీఎంలు వెంటనే స్వాగతించారు. సుప్రీంకోర్టు తీర్పుపై ఏపీ సీఎం చంద్రబాబు ముందుగానే స్పందించి స్వాగతిస్తున్నట్లు చెప్పారని మందకృష్ణ మాదిగ అన్నారు. గతంలో నారా చంద్రబాబు నాయుడు ఎస్సీ వర్గీకరణ అమలు చేశారని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ అన్నారు. శుక్రవారం జరిగిన టీడీపీ పోలిట్‌బ్యూరో సమావేశంలో కూడా ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారని సంతోషం వ్యక్తం చేశారు. ఆయనను కలిసి ధన్యవాదాలు తెలుపుతామన్నారు. విదేశీ పర్యటన నుంచి రాగానే సీఎం రేవంత్ రెడ్డిని కూడా కలిసి ధన్యవాదాలు చెబుతామని మందకృష్ణ మాదిగ పేర్కొన్నారు. కాగా మందకృష్ణ మాదిగ శుక్రవారం రాత్రి ఢిల్లీలో ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా ను మర్యాదపూర్వకంగా కలిసారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు అనుకూలంగా తీర్పు ఇచ్చిన నేపథ్యంలో వారిని కలిసారు. . దాదాపు 30 నిమిషాలపాటు ప్రధానితో భేటీ అయిన మందకృష్ణ ఎస్సీ వర్గీకరణకు సహకరించినందుకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే, మంద కృష్ణను ఆప్యాయంగా పలకరించి హత్తుకున్న ప్రధాని మోదీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంద కృష్ణ మాదిగ మాట్లాడుతూ. తెలుగు రాష్టాల్లో వర్గీకరణ త్వరితగతిన అమలు అయ్యేలా చూడాలని కోరారు. వర్గీకరణ అంశంపై కొందరు సుప్రీం కోర్టుకు వెళ్లే ఆలోచనలో ఉన్న నేపథ్యంలో ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా చూడాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల వర్గీకరణకు దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టుగ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. విద్యాసంస్థల్లో ప్రవేశాలు, ప్రభుత్వ ఉద్యోగాల్లో ఎస్సీ, ఎస్టీలకు కేటాయించిన రిజర్వేషన్లను ఉప వర్గీకరణ చేసే అధికారం.. ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు ఉంటుందని సుప్రీంకోర్టు తీర్పును వెలువరించింది.

## బీఆర్ఎస్,బీజేపీ విలీనం అంతా ట్రాష్

మీడియాతో చిట్ చాట్ చేశారు. కేటీఆర్ ను జైలుకు పంపే పనిని సీఎం రేవంత్ రెడ్డి చూసుకుంటారని చెప్పారు. తనతోపాటు ఎందరో బీజేపీ కార్యకర్తలను నాయకులను కేటీఆర్ జైల్లో వేసి హింసించారని దానిని తానింకా మర్చిపోలేదని అన్నారు. బీఆర్ఎస్ బీజేపీతో చర్చలు జరిపినట్టు వస్తున్నవి ఫేక్ న్యూస్ అని అన్నారు. బీఆర్ఎస్ ఓ ఔట్ డేటెడ్ పార్టీఅని అన్నారు. కవిత బెయిల్ కు బీజేపీకి ఎలాంటి సంబంధం లేదన్నారు. సిసోడియాకు బెయిల్ వస్తే బీజేపీకి ఏమైనా సంబంధం ఉందా..? అంటూ ప్రశ్నించారు. కోర్టు అంశాలను పార్టీతో ముడిపెట్టడం సరికాదని చెప్పారు. రాష్ట్రంలో నిజాయితీగా పనిచేసే ఐపీఎస్ లకు ఇప్పటికీ పోస్టింగ్ ఇవ్వకపోవడం విడ్డూరమన్నారు. బిఆర్ఎస్ కొమ్ముకాసిన ఐఏఎస్ లకే మళ్లీ పోస్టింగులు ఇస్తునారని చెప్పారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనకు మధ్య పెద్దగా తేడా ఏమిలేదని, అతి తక్కువ టైంలో ప్రజా వ్యతిరేకత చురగొన్న ఏకైక పార్టీ కాంగ్రెస్సేనని బండి సంజయ్ అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ మధ్యే పోటీ ఉంటుందని చెప్పారు. మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీ, జడ్పీటీసీలే మా బ్రాండ్ అంబాసిడర్లని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన సోదరుడి కోసమే అమెరికా వెళ్లారనటం సరికాదని బండి అన్నారు. రాజకీయాల్లో విమర్శలు చేసేటప్పుడు హుందాగా వ్యవహరించాలని పేర్కొన్నారు. ఇతర పార్టీలను చీల్చి లాభం పొందాలనే ఆలోచన బీజేపీకి లేదన్నారు. కాంగ్రెస్ కు ప్రజలు ఐదేళ్ల తీర్పు ఇచ్చారని, అధికారాన్ని ఉంచుకుంటారా? వదులుకుంటారా? అనేది వాళ్ల పై ఆధారపడి ఉంటుందని అన్నారు. అసదుద్దీన్ ఓ వైసీ ఎన్ని వక్ఫ్ బోర్డు భూములను కాపాడారో చెప్పాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు. గతంలో వక్ఫ్ బోర్డు భూములను కాంగ్రెస్, ఎంఐఎం నేతలు చాలా చోట్ల కబ్జా చేశారని విమర్శించారు. సవరణ బిల్లు ఆమోదం పొందితే అన్ని విషయాలు బయటికి వస్తాయని విరించారు. వక్ఫ్ బోర్డు భూములకు సంబంధించి ఎంత మంది పేద ముస్లింలకు ఇచ్చారో చెప్పగలరా అని ప్రశ్నించారు. వక్ఫ్ బోర్డు భూములను కాంగ్రెస్, ఎంఐఎం నేతలు చాలా చోట్ల కబ్జా చేశారని.. వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు ఆమోదం పొందితే... వాస్తవాలన్నీ బయటకు వస్తాయన్నారు. బీజేపీ స్టేట్ చీఫ్ ఎవరనేది జాతీయ అధ్యక్షుడు నడ్డా డిసైడ్ చేస్తారని అన్నారు. అధినాయకత్వం నిర్ణయమే పార్టీకి శిరోధార్యమని చెప్పారు.కాంగ్రెస్‌లో లుకలుకలు మొదలయ్యాయని.. ఇతర పార్టీలను చీల్చి లాభం పొందాలనే ఆలోచన బీజేపీకి లేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ కు ప్రజలు ఐదేళ్ల తీర్పు ఇచ్చారు.. ఐదేళ్లు అధికారాన్ని ఉంచుకుంటారా? వదులుకుంటారా? అనేది ప్రభుత్వ తీరుపై ఆధారపడి ఉందన్నారు. హైకమాండ్ ఎవర్నిబీజేపీ తెలంగాణ అధ్యక్షుడిగా నియమిస్తే వారి నేతృత్వంలో పని చేస్తామన్నారు.

### భారత్-మాల్దీవుల బంధం

## బలోపేతానికి కృషి చేస్తాం

ఈ సందర్భంగా వారిద్దరూ అనేక అంశాలపై చర్చలు జరిపారు. మూడు రోజులపర్యటనలో భాగంగా ఆగస్టు 11వరకు అక్కడే ఉండనున్న ఆయన.. ఇరు దేశాల ద్వైపాక్షిక అంశాలపై చర్చించనున్నారు. చివరిసారిగా 2023 జనవరిలో జైశంకర్ అక్కడ పర్యటించిన విషయం తెలిసిందే.భేటీకి సంబంధించి 'ఎక్స్'లో స్పందించిన జైశంకర్.. అధ్యక్షుడు డాక్టర్ మొహమ్మద్ ముయిజ్జుతో భేటీ కావడం విశేషమన్న ఆయన.. భారత ప్రధాని మోదీ తరఫున శుభాకాంక్షలు తెలియజేసినట్లు వివరించారు. తమ ప్రజలు, ఈ ప్రాంత ప్రయోజనాల కోసం భారత్-మాల్దీవుల మధ్య సంబంధాలను బలోపేతం చేసేందుకు ఇరు దేశాలు కట్టుబడి ఉన్నాయన్నారు. అనంతరం ముయిజ్జు మాట్లాడుతూ.. తమ మిత్రదేశాల్లో భారత్ ఎల్లప్పుడూ ఉంటుందని.. మాల్దీవులకు అవసరమైనప్పుడల్లా సహాయాన్ని అందిస్తుందని అన్నారు.




# గూగుల్ దిగ్గజంతో రేవంత్‌భేటి

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో తమ జోయిటిస్ ఇండియా కెపాబిలిటీ సెంటర్‌ను విస్తరించే నిర్ణయాన్ని స్వాగతించారు. తెలంగాణలో కొత్త ఆవిష్కరణలకు, వ్యాపార వృద్ధికి అపారమైన అవకాశాలున్నాయని అన్నారు. హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి లైఫ్ సైన్సెస్ హబ్‌గా తీర్చిదిద్దాలనే తమ ఆలోచనలకు ఈ పెట్టుబడులు దోహదపడుతాయన్నారు. వందలాది మందికి ఉద్యోగాలు లభిస్తాయన్నారు. ఫ్యూచరిస్టిక్ టెక్నాలజీలో జోయిటిస్ రంగ ప్రవేశం హైదరాబాద్‌కు మరింత గుర్తింపు తెస్తుందని సీఎం అన్నారు. ఇండియాలో తమ కంపెనీ విస్తరణకు హైదరాబాద్ అనువైన ప్రాంతమని, తెలంగాణ ప్రభుత్వంతో భాగస్వామ్యం కావటం సంతోషంగా ఉందని జోయిటిస్ కంపెనీ చీఫ్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ కీత్ సర్‌బాగ్ అన్నారు. తమ కంపెనీ విస్తరణ జంతు ఆరోగ్యానికి సంబంధించి సరికొత్త సాంకేతిక ఆవిష్కరణలకు ఉపయోగపడుతుం దన్నారు. హైదరాబాం ్‌దలో అందుబాటులో ఉన్న ప్రపంచ స్థాయి ప్రతిభా వనరులను సద్వినియోగం చేసుకుంటామని జోయిటిస్ ఇండియా కెపాబిలిటీ సెంటర్ వైస్ ప్రెసిడెంట్ అనిల్ రాఘవ్ అన్నారు. ప్రపంచంతో పోటీ పడే సేవలందించటంతో పాటు రాష్ట్ర అభివృద్ధిలో పాలుపంచుకుంటామన్నారు.

జోయిటిస్ కంపెనీ విస్తరణ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న వనరులు, తమ ప్రభుత్వ విధానాలపై ఉన్న నమ్మకాన్ని ప్రతిబింబించిందని పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. రాబోయే సంవత్సరాల్లో కొత్త ఉద్యోగాలతో పాటు జంతు ఆరోగ్య సంరక్షణలో మెరుగైన ఫలితాలు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో కంపెనీ విస్తరణకు ప్రభుత్వం తగిన సహకారం అందిస్తుందన్నారు. జోయిటిస్ కంపెనీ దాదాపు 70 సంవత్సరాలుగా జంతువుల అనారోగ్యం, రోగ నిర్ధారణ, నిరోధించే మార్గాలు, చికిత్స సంబంధిత అంశాలపై పని చేస్తోంది. జంతు సంరక్షణలో భాగంగా పశు వైద్యులు, పెంపుడు జంతువుల యజమానులు, రైతులకు అండగా నిలుస్తోంది. ఔషధాలతో పాటు వ్యాక్సిన్లు, రోగ నిర్ధారణలో కొత్త సాంకేతికత, ఆవిష్కరణలపై దాదాపు వంద దేశాలకు సేవలు అందిస్తోంది.



## తెలంగాణ ప్రభుత్వంతో కలిసి పనిచేస్తాం

సందర్శించారు.విద్య, నైపుణ్యాభివృద్ధి, హెల్త్ కేర్ రంగాల్లో పరస్పర సహకారంపై స్టాన్ ఫోర్డ్ సెంటర్ ఫర్ బయోడిజైన్ సీనియర్ ప్రతినిధులతో రేవంత్ రెడ్డి బృందం చర్చించింది. రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ ముందుకొచ్చింది. హెల్త్ కేర్ రంగంలో భాగస్వామ్యం, కొత్తగా ఏర్పాటు చేయనున్న లైఫ్ సైన్సెస్, స్కిల్ యూనివర్సిటీలకు మద్దతుతో పాటు.. రాష్ట్రంలో కేంద్రం ఏర్పాటు చేయాలని స్టాన్ ఫోర్డ్ బయోడిజైన్ అధికారులను రేవంత్‌రెడ్డి ఆహ్వానించారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో సాంకేతిక పరిజ్ఞానం వినియోగంపై గూగుల్ ప్రతినిధు లతో మాట్లాడారు. హైదరాబాద్‌లో తమ కెపాబులిటీ సెంటర్‌ను సెప్టెంబరులో విస్తరించనున్నట్లు జంతు ఆరోగ్య సంస్థ జొయిటిస్ ప్రకటించింది. కొత్త ఆవిష్క రణల అభివృద్ధితో తెలంగాణ దేశంలో ముందు వరుసలో ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. కొత్తగా ఏర్పాటు చేయనున్న లైఫ్ సైన్సెస్, యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీల్లో భాగస్వామ్యం కావాలని కోరారు. సానుకూలంగా స్పందించిన స్టాన్ ఫోర్డ్ యూనివర్సిటీ ప్రతినిధులు.. ప్రభుత్వానికి లేఖ సమర్పించారు. వైద్య పరికరాల పరిశ్రమ అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం చూపుతున్న చొరవ.. ఎంతో మందికి ఉపాధి కల్పిస్తుందని స్టాన్ ఫోర్డ్ ప్రతినిధులు అనురాగ్ మైరాల్, జోష్ మేకొవర్ పేర్కొన్నారు. కొత్త సంస్కరణలతో తెలంగాణ భారత్‌లో ముందు వరుసలో ఉందని సీఎం రేవంత్ రెడ్డి వారికి వివరించారు.స్టాన్ ఫోర్డ్ వంటి గ్లోబల్ లీడర్ల భాగ ్స్వామ్యంతో హెల్త్ కేర్ రంగంలో అవసరమైన ఆధునిక నైపుణ్యం, పరిజ్ఞానాన్ని తెలంగాణ యువత అందించాలనే లక్ష్యంతో ఉన్నట్లు సీఎం తెలిపారు. తెలంగాణ రాష్ట్రం, స్టాన్ ఫోర్డ్ భాగస్వామ్యం వల్ల ప్రపంచవ్యాప్తంగా హెల్త్ కేర్ రంగానికి ఉపయోగకరంగా ఉంటుందన్నారు. తెలంగాణలో స్టాన్ ఫోర్డ్ యూనివర్సిటీ శాటిలైట్ సెంటర్ ఏర్పాటును పరిశీలించాలని కోరారు. పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, సీఎస్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## జమ్మూకశ్మీర్‌లో మిలిటెంట్ల కాల్పులు..

ఉగ్రవాదులు సంచారిస్తున్నారన్న సమాచారం మేరకు భద్రతా బలగాలు అక్కడికి చేరుకొని చేరుకొని కార్డన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ క్రమంలో అటవీ ప్రాంతంలో నక్కిన ఉగ్రవాదులు తనిఖీలు చేస్తున్న భద్రతా బలగాలపైకి కాల్పులు జరిపారు. అటవీ ప్రాంతంలో ఇద్దరు ఉగ్రవాదులు ఉన్నారని.. వారిని సైనం చుట్టుముట్టినట్లు తెలుస్తున్నది.ప్రస్తుతం సంఘటనా స్థలంలో భద్రతా బలగాలు, ఉగ్రవాదులకు మధ్య కాల్పులు కొనసాగుతున్నట్లుగా ఆర్మీ అధికారులు తెలిపారు. ఇంతకు ముందు 6న బసంత్‌గఢ్ ప్రాంతంలో సాయంత్రం 4 గంటలకు భద్రతా బలగాలు, ఉగ్రవాదుల మధ్య ఎన్‌కౌంటర్ జరిగిన విషయం తెలిసిందే. రెండు గంటలపాటు ఇరువైపులా కాల్పులు జరిగాయి. ప్రతికూల వాతావరణం, పొగమంచు మధ్య సాయంత్రం వరకు భద్రతా బలగాలు సెర్చ్ ఆపరేషన్ నిర్వహించాయి.

## తెలంగాణలో టీడీపీని బలోపేతానికి చేస్తాం

ఆయన తెలిపారు. గ్రామ స్థాయిలో సభ్యత్వాల నమోదు కార్యక్రమం చేపట్టాలని చంద్రబాబు సూశించారు. తెలంగాణలో టీడీపీకి పూర్వవైభవం తెచ్చేలా పని చేయాలని టీడీపీ అధినేత చంద్రబాబు ఆదేశించారు. ఈ సదస్సులో ఆయన మాట్లాడుతూ.. అందరినీ చూడడానికి ఇక్కడికి వచ్చాను. ముఖ్యమంత్రి అయ్యాక ఒక్క సారే వచ్చాను. మరోసారి ఇక్కడ అందరినీ కలిసి రెండు గంటలు గడుపుదామని వచ్చాను. ఇక్కడ వచ్చిన తరువాత నాకు ఇచ్చిన ప్రతి అప్లికేషన్ తీసుకున్నాను. ఇక్కడ పార్టీ నీ మరోసారి బలోపేతం చేయాలని అందరూ కోరుకుంటున్నారు.. ఇక్కడ పార్టీలో పని చేయడానికి చాలా మంది సిద్ధంగా ఉన్నారు.. వారందరి కోసం పార్టీ బలపర్చాలని అనుకుంటున్నాము.. పార్టీ ఎలా బలపర్చాలనేది ఆలోచన చేస్తున్నాము.. కొన్ని ప్రత్యేకమైన పరిస్థితిలో ఇక్కడ అధ్యక్షున్ని పెట్టలేదు.. ఇక్కడ గత రెండు ఎన్నికలకి దూరంగా ఉన్నాము.. ఊహా జనిత ప్రశ్నలకు సమాధానం చెప్పాను..పార్టీని ఎలా బలోపేతం చేయాలని, ప్రజలకు ఎలా సేవలు అందించాలి అనేది ఆలోచిస్తునాం.. తెలుగు ప్రజల కోసం నిరంతరం పని చేసిన పార్టీ టీడీపీ. ఆంధ్రప్రదేశ్ లో వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది. దానిని దారిలోకి తెచ్చుకోవాలి. తెలంగాణలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తాను. తెలుగు ప్రజల మనోభావాల కోసం పని చేస్తాము. ఇప్పుడు ఏపీలో ఆలయాలపై దాడులు జరగడం లేదు. గత ప్రభుత్వంలో ఆలయాలపై దాడి చేసిన వారిని పై చర్యలు తీసుకుంటాం. తెలంగాణలో తెలుగు జాతి ఎదగాలి. విజన్ 2047 కోసం పనిచేస్తామన్నారు.

## బయ్యారంలో వెంటనే ఉక్కు ఫ్యాక్టరీని ఏర్పాటు చేయాలి

– నూతన రైల్వేలైన్ దృష్ట్యా వెంటనే పూర్తి చేయాలి
– వినోద్ కుమార్

హైదరాబాద్(జనంసాక్షి):భద్రాచలం – మల్కన్‌గిరి రైల్వే లైన్‌కు అనుమతుల దృష్ట్యా వెంటనే బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ నేత, మాజీ ఎంపీ వినోద్ కుమార్ డిమాండ్ చేశారు. రైల్వే లైన్ లేకపోవడం వల్లనే బయ్యారానికి ఉక్కు కర్మాగారం రావడం లేదని, ఛత్తీస్‌గఢ్‌లోని బైలదిల్లా విశాఖ కన్నా బయ్యారంకే దగ్గర అని పేర్కొన్నారు.బయ్యారంలో 300 మిలియన్ టన్నుల ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని గతంలోనే సెయిల్ ప్రాతిపాదించిందన్న ఆయన అక్కడ ఫ్యాక్టరీ వస్తే 4000 మందికి ప్రత్యక్షంగా, పదివేల మందికి పరోక్షంగా ఉద్యోగాలు వస్తాయని వివరించారు. బయ్యారంలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేస్తేనే ఈ రైల్వే లైన్ తెలంగాణకు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. కొత్త రైల్వే లైన్ ఖనిజ సంపదను గుజరాత్ తరలించేందుకు ఉపయోగపడేలా మారకూడదని వినోద్ కుమార్ వ్యాఖ్యానించారు.విభజన హామీల సాధనకు కృషిచేయాలి : 2030 నాటికి తలసరి ఉక్కు వినియోగాన్ని భారీగా పెంచాలని కేంద్రం 2017లో విధానం తీసుకొచ్చిందని, బయ్యారంలో ఉక్కు కర్మాగారం పెడితేనే ఈ తలసరి వినియోగం పెరుగుతుందని అన్నారు. పదేళ్లుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ తెలంగాణలో భారీ పరిశ్రమలకు పది పైసలైనా ఇచ్చిందా? అని ఆయన ప్రశ్నించారు. తెలంగాణ నుంచి గెలిచిన ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు విభజన హామీలు నెరవేర్చేందుకు కృషి చేయాలని వినోద్ కుమార్ కోరారు.భద్రాద్రి మీదుగా కొత్త రైలు మార్గం : ఎనిమిది కొత్త రైల్వే లైన్ల నిర్మాణానికి కేంద్రమంత్రి వర్గం శుక్రవారమే ఆమోదముద్ర వేసింది. ఈ మేరకు ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగిన సమావేశంలో కీలక నిర్ణయం తీసుకున్నారు. ఒడిశా, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్ర, ఝార్ఖండ్, బిహార్, బంగాల్‌లో వీటిని చేపట్టనున్నారు. అందులో భాగంగానే ఒడిశాలోని మల్కన్‌గిరి నుంచి భద్రాచలం మీదుగా పాండురంగాపురం వరకు రూ.4,109 కోట్లతో 200.60కి.మీ పొడవైన కొత్తలైన్ నిర్మాణం జరగనుంది. ఇది సాకారమైతే ఏపీ, తెలంగాణల నుంచి తూర్పు, ఈశాన్య రాష్ట్రాలకు అనుసంధానం పెరుగుతుంది.

## గాజాలో పాఠశాలపై ఇజ్రాయెల్ దాడి..

యుద్ధంలో ఇప్పటివరకు గాజాలో 40,000 మందికి పైగా పాలస్తీనియన్లు మరణించారు. ఇటీవల జరిగిన హమాస్, హెజ్‌బొల్లాల కీలక నేతల హత్యల నేపథ్యంలో పరిస్థితి తీవ్రరూపం దాల్చింది. హమాస్‌ను భూస్థాపితం చేస్తామంటూ ఇజ్రాయెల్ గాజాపై బాంబుల వర్షం కురిపిస్తోంది. వాటి ధాటికి అక్కడి భవనాలు, పాఠశాలలు, ఆసుపత్రులు, తాగునీటి వ్యవస్థలు ధ్వంసమయ్యాయి. ఈ దాడుల్లో ఇప్పటివరకు దాదాపు 40 వేల మంది పాలస్తీనీయులు మృతి చెందినట్లు స్థానిక ఆరోగ్య శాఖ వెల్లడించింది.

# వయనాడ్ విలయం కలిచివేసింది





కోల్పోయారని అన్నారు. ప్రకృతి విలయంలో వాళ్ల కలలన్నీ కల్లలైపోయాయని అన్నారు. ఈ దుఃఖ సమయంలో మీకు అండగా ఉంటామని బాధితులకు చెప్పినట్లు తెలిపారు. 'ఈ రోజు నేను రిలీఫ్ క్యాంపులో బాధితులను స్వయంగా కలిశాను. గాయపడిన వారిని ఆసుపత్రిలో పరామర్శించాను. వారు చాలా కష్ట పరిస్థితిలో ఉన్నారు. వయనాడ్ విలయంలో చిక్కుకున్న వారికి అండగా నిలవాలి. అంతా కలిసి పనిచేస్తేనే బాధితులకు అ అండ దక్కగలదు. ప్రభుత్వ సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు అంతా కలిసి పనిచేయాలి. ఆప్తులను కోల్పోయిన వారికి అండగా నిలుద్దాం. రాష్ట్ర ప్రభుత్వం నష్టం అంచనాలు పంపిన వెంటనే ప్రకృతి విపత్తు సాయం అందిస్తాం అన్నారు. సంఘటన జరిగిన రోజు ఉదయం నేను సిఎం పినరయి విజయన్‌తో మాట్లాడాను. మేము సహాయం అందజేస్తామని, వీలైనంత త్వరగా సంఘటనా స్థలానికి చేరుకోవడానికి ప్రయత్నిస్తామని హామీ ఇచ్చాను. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్. సైన్యం, పోలీసులు, వైద్యులు, ప్రతి ఒక్కరూ బాధితులకు వీలైనంత త్వరగా సహాయం చేయడానికి ప్రయత్నించారు. మృతుల కుటుంబీకులు ఒంటరిగా లేరని నేను హామీ ఇస్తున్నాను. వారికి మేము అండగా ఉన్నాం. కేరళ ప్రభుత్వంతోపాటు కేంద్ర ప్రభుత్వం వారికి సాయం చేస్తోందని తెలిపారు. వయనాడ్ కొండ చరియల ప్రకృతి విపత్తును ప్రధాని మోదీ శనివారం హెలికాప్టర్ ద్వారా వీక్షించారు. ఢిల్లీ నుంచి విమానంలో కేరళకు బయలుదేరిన ప్రధాని.. ఉదయం 11 గంటల కు కన్నూర్ ఎయిర్ పోర్ట్ కు చేరుకున్నారు. ఆయన్ని కేరళ ముఖ్యమంత్రి పినరయ్ విజయన్ రిసీవ్ చేసు కున్నారు. అక్కడ నుంచి ఓ ప్రత్యేక విమానంలో వయ నాడ్ బయ లుదేరారు. కొండచరియలు సంభవించిన చూరల్‌మలా, మండక్కై ప్రాంతాలలో ఏరియల్ సర్వే నిర్వహించారు. రెస్క్యూ ఆపరేషన్, సహాయక చర్యలు, పునరావాస కేంద్రాల గురించి అధికారులను ప్రధాని మోదీ అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాధితులను కలుసుకొని మాట్లాడారు. వయనాడ్ ప్రాంతంలో ప్రకృతి విళయ తాండవం వల్ల జరిగిన నష్టాన్ని పరిశీలించారు. అధికారులతో కేంద్ర సహాయం గురించి చర్చించారు. ఆస్పత్రిలో క్షతగాత్రు లను కలుసుకున్నారు. తర్వాత ప్రాణాలతో బయటపడిన వారిని కలిసి కొండచరియల విధ్వంసం గురించి తెలుసుకోనున్నారు. ఆయనతోపాటు కేరళ ముఖ్యమంత్రి పినరయ్ విజయన్, ప్రభుత్వ అధికారులు ఉన్నారు.

# రేషన్ కార్డుకు మార్గదర్శకాలు జారీ

లో రాజకీయాలకు అతీతంగా ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయనున్నట్లు మంత్రివర్గ ఉపసంఘం తెలిపింది. లోక్‌సభ, రాజ్యసభ, శాసనసభ, శాసనమండలి సభ్యుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని నిర్ణయించింది. వాందరికీ సమాచారం చేరేలా లేఖలు రాయాలని అధికారులను ఆదేశించింది మంత్రి వర్గ ఉపసంఘం. తెల్ల రేషన్ కార్డుల జారీ కోసం సక్సేనా కమిటీ సిఫారసుల పరిశీలించడం, దేశంలోని మిగిలిన రాష్ట్రాల్లో తెల్ల రేషన్ కార్డుల అర్హత ప్రమాణాలను పరిశీలించాలను అధికారులను మంత్రులు ఆదేశించారు. ఇతర రాష్ట్రాల్లో తెల్ల రేషన్ కార్డు ఉండి తెలంగాణలోనూ వైట్ రేషన్ కార్డు ఉంటే తీసివేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో రూ.లక్ష వార్షిక ఆదాయం లేదా మాగాణి 3.50 ఎకరాలు, లేదా చెలక 7.5 ఎకరాల లోపు భూమి ఉన్నవారినే ఎంపిక చేయాలని ప్రతిపాదించారు. పట్టణ ప్రాంతాల్లో రూ.2 లక్షల గరిష్ట వార్షికాదాయం ఉన్న వారినే అర్హులుగా నిర్ణయించాలని సూచించారు. అన్ని పార్టీలు, ప్రజాప్రతినిధుల సలహాలు తీసుకోవాలని ఉపసంఘం నిర్ణయించింది. ఎంపీలు, ఎమ్మెల్యేలకు లేఖలు రాసి సూచనలు తీసుకోవాలని నిర్ణయించింది. రెండు రాష్ట్రాల్లో రేషన్ కార్డులున్న వారికి ఆప్షన్ ఇవ్వాలని ప్రతిపాదించింది. సమావేశం అనంతరం మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. సక్సేనా కమిటీ సిఫారసులను రేషన్ కార్డుల మంజూరుకు పరిగణనలోకి తీసుకుంటామ న్నారు. ప్రస్తుతం 89.96 లక్షల రేషన్ కార్డులుండగా.. పెండింగులో 10లక్షల దరఖాస్తులు ఉన్నాయని తెలిపారు.

## బిహార్ అత్యంత విలువైన కాలిఫోర్నియం స్వాధీనం

**50 గ్రాముల పదార్థం విలువ రూ.850 వెల్లడించిన పోలీసులు**

**పాట్నా(జనంసాక్షి):**అత్యంత విలువైన రేడియో యాక్టివ్ పదార్థం కాలిఫోర్నియంను బిహార్ లోని గోపాల్ గంజ్ పోలీసులు స్వాధీనం చేసుకొన్నారు. ఈ సందర్భంగా ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేశారు. దాదాపు 50 గ్రాముల బరువున్న ఈ పదార్థం విలువ అంతర్జాతీయ మార్కెట్లో రూ.850 కోట్లకు పైమాటే. ఈ విషయాన్ని జిల్లా ఎస్పీ స్వార్న్ ప్రభాత్ ధ్రువీకరించారు. నిందితులు ఈ పదార్థాన్ని అక్రమ రవాణా చేస్తున్నారని పేర్కొన్నారు. మా జిల్లా నుంచి విలువైన రేడియో ధార్మిక పదార్థాన్ని అక్రమ రవాణా చేస్తున్నట్లు ఓ టిప్ వచ్చింది. దీంతో మేం బృందాలు సిద్ధం చేశాం. డిస్ట్రిక్ట్ ఇన్వెస్టిగేషన్ యూనిట్‌ను అప్రమత్తంగా ఉంచాం. స్పెషల్ ఆపరేషన్ గ్రూప్, ఎస్టీఎఫ్ దళాలను రంగంలోకి దించాం. వీరిని ఉత్తరప్రదేశ్-బిహార్ సరిహద్దుల్లో మోహరించాం. ఈ సమయంలో మోటార్ సైకిల్‌పై వస్తున్న ఇద్దరు వ్యక్తులను తనిఖీ చేయగా.. నాలుగు మొబైల్ ఫోన్లతోపాటు 50 గ్రాముల కాలిఫోర్నియం కూడా బయట పడింది. అంతర్జాతీయ మార్కెట్లో దీని ధర గ్రాము రూ.17 కోట్లు అని ఎస్పీ ప్రభాత్ వెల్లడించారు. నిందితులను చోటే లాల్ ప్రసాద్, చందన్ గుప్తాగా గుర్తించారు. వీరు ఈ కాలిఫోర్నియంను విక్రయించేందుకు కొన్ని నెలలుగా యత్నిస్తున్నట్లు చెప్పారు. దర్యాప్తును ముందుకు తీసుకెళ్లేందుకు ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ నుంచి ప్రత్యేక బృందాన్ని రప్పించామన్నారు.



కాలిఫోర్నియంను పోర్టబుల్ మెటల్ డిటెక్టర్లలో వినియోగిస్తారు. వీటితో బంగారం, వెండి ఇతర విలువైన లోహాలను గుర్తించవచ్చు. దీంతోపాటు ఇంధన బావుల్లో నీరు, చమురు పొరలు గుర్తించేందుకు వాడతారు. ఇక విమానాల్లో లోహాల అరుగుదలను అంచనావేసేందుకు కూడా వినియోగించవచ్చు.

# రుణమాఫీతో రైతు ముఖాల్లో ఆనందం

- గౌరవెల్లి ప్రాజెక్ట్ పూర్తికి 431.50 కోట్లు విడుదల
- రైతు అవగాహనా సదస్సులో మంత్రి పొన్నం



**సిద్దిపేట, ఆగస్ట్ 10 (జనంసాక్షి) :** దేశంలో ఎక్కడ లేని విధంగా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతులకు రుణమాఫీ చేశామని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం రామవరంలో వ్యవసాయ అనుబంధ రంగాల పథకాలపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. వ్యవసాయ అనుబంధ రంగాల పథకాలపై అక్కన్నపేట మండలం రామవరం రైతు వేదిక క్లస్టర్లో మంత్రి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్దఎత్తున స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, రైతులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి హాజరైన పొన్నం.. ఇప్పటికే లక్షన్నర లోపు ఉన్నవారికి రుణమాఫీ జరిగిందన్నారు. వచ్చే వారం రోజుల్లో 2 లక్షల వరకు రుణమాఫీ జరుగుతుందన్నారు. వ్యవసాయంలో సంప్రదాయ పంటల్లో వచ్చే ఆదాయం కన్నా అధిక ఆదాయం రావాలంటే భిన్నమైన పంటలు వేయాలని మంత్రి సూచించారు. మీకు కావాల్సిన పథకాలపై దరఖాస్తు చేసుకున్న నుంచి బ్యాంక్ లోన్ల వరకు అన్ని ప్రభుత్వం చూసుకుంటుందని చెప్పారు. గౌరవెల్లి ప్రాజెక్టుకి 431.50 కోట్ల రూపాయలు విడుదల చేశామన్నారు. ప్రాజెక్ట్ పూర్తి చేసి రైతుల ముఖాల్లో ఆనందం చూడాలన్నారు. ఈ క్రమంలో వారం రోజుల్లో రూ. 2లక్షల వరకూ రైతు రుణమాఫీ చేయనున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రుణ మాఫీ చేసి రైతులకు అండగా నిలిచారని మంత్రి కొనియాడారు. ఇప్పటికే రూ.లక్ష లోపు, రూ. 1.50లక్షల లోపు రుణాలు ఉన్న రైతులకు మాఫీ చేసినట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ గుర్తు చేశారు. వచ్చే వారం రోజుల్లోగా రూ. 2లక్షల వరకు మాఫీ చేసి అన్నదాతలకు అండగా నిలుస్తామని చెప్పుకొచ్చారు. సాంకేతిక సమస్యల వల్ల రుణమాఫీ రాని వారు ప్రతిపక్షాల మాటలకు భయపడి ఆందోళనకు గురి కావద్దని సూచించారు. నగదు జమ కాని వారు కంగారు పడొద్దని, మాఫీకి సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే వ్యవసాయ అధికారులను సంప్రదించాలని మంత్రి చెప్పారు. గృహ జ్యోతి పథకం కింద 200యూనిట్ల ఉచిత విద్యుత్, రూ. 500లకే వంట గ్యాస్ అందని లబ్దిదారులు స్థానిక మండల కార్యాలయాల్లో ఫిర్యాదు చేయాలని మంత్రి పొన్నం చెప్పారు. వ్యవసాయంలో మంచి లాభాలు ఆర్జించాలంటే సంప్రదాయ పంటలకు భిన్నంగా వాణిజ్య పంటలు వేయాలని రైతులకు సూచించారు.

# సుంకిశాలపై కాంగ్రెస్ దాగుడుమూతలు

- ప్రమాదాన్ని దాచిపెట్టడంలో ఆంతర్యం
- మాజీమంత్రి జగదీశ్ రెడ్డి విమర్శ



**సూర్యాపేట, ఆగస్ట్10 (జనంసాక్షి) :** సుంకిశాల ప్రాజెక్టు పనులు చేపడుతున్న ఏజెన్సీని బ్లాక్ లిస్టులో పెట్టాలని మాజీమంత్రి జగదీశ్ రెడ్డి డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యం, సీఎం చేతగానితనం వల్లే ప్రాజెక్టు రిటైనింగ్ వాల్ కూలిందని వ్యాఖ్యానించారు. హడావుడిగా, ఆగమాగం పనులు చేయించడం వల్లే రిటైనింగ్ వాల్ కూలినట్టు తెలుస్తోందని అన్నారు. ప్రమాదం జరిగిన దాదాపు వారం రోజుల పాటు ఆ విషయం బయటకు రాకుండా ప్రభుత్వం దాచిందని దుయ్యబట్టారు. ప్రభుత్వ పర్యవేక్షణ లోపం వల్ల హైదరాబాద్ ప్రజలకు తీరని నష్టం జరిగిందని, కోట్లాది రూపాయల ప్రజల సంపద నీట మునిగిందని అన్నారు. హైదరాబాద్ నగరానికి తాగునీటి కష్టాలు ఉండకూడదని తాము సుంకిశాల ప్రాజెక్టు పనులను వేగంగా చేపట్టామని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆ ప్రాజెక్టును పట్టించుకోలేదని అన్నారు. మేడిగడ్డ ప్రాజెక్టుపై కాంగ్రెస్ అడ్డగోలు విమర్శలు చేసింది. అవన్నీ అబద్దాలేనని తేలిపోయింది. ఇప్పుడు అక్కడ పది లక్షల క్యూసెక్కుల వరద పోతున్నా బ్యారేజీ చెక్కు చెదరలేదు. కన్నెపల్లి పంప్‌హౌస్ నుంచి నీళ్లు ఎత్తిపోసే అవకాశం ఉన్నా.. కేసీఆర్‌కు పేరు వస్తదని ఈ ప్రభుత్వం ఆ పనిచేయడం లేదని దుయ్యబట్టారు. సుంకిశాల ఘటనలో రాష్ట్ర ప్రభుత్వం తప్పు లేకుంటే, జరిగిన ప్రమాదాన్ని ఇన్ని రోజులుగా ఎందుకు దాచారని కేటీఆర్ ప్రశ్నించారు.

# మేఘాకు దోచిపెడుతున్న సిఎం రేవంత్

- సుంకిశాల కూలి 10 రోజులైనా పట్టింపేది?
- బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆరోపణలు

**హైదరాబాద్, ఆగస్ట్10 (జనంసాక్షి) :** కాంట్రాక్టుల పేరుతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంట్రాక్టర్ మేఘా కృష్ణారెడ్డికి రాష్ట్ర సంపద దోచి పెడుతున్నారని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆరోపించారు. నాసిరకం పనులు చేస్తుందంటూ మేఘా కంపెనీకి కేంద్ర ప్రభుత్వం షోకాజ్ నోటీసులు ఇచ్చిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. సుంకిశాల ప్రాజెక్టు కూలిపోయి 10రోజులు గడిచినా కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టికి రాలేదా అంటూ ఆయన మండిపడ్డారు. సుంకిశాల పనులు మేఘా కంపెనీయే చేసిందని, అలాంటిది కొడంగల్‌లో చేయబోతే పనులను సైతం ముఖ్యమంత్రి అదే కంపెనీకి ఇవ్వబోతున్నట్లు మహేశ్వర్ రెడ్డి మండిపడ్డారు. తెలంగాణ పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో మేఘా కృష్ణారెడ్డిపై సీఎం రేవంత్ రెడ్డి సీబీఐకి ఫిర్యాదు చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఇప్పుడేమో క్రిమినల్ కాంట్రాక్టర్ మేఘా కృష్ణారెడ్డికే సీఎం దోచిపెడుతున్నారంటూ సంచలన ఆరోపణలు చేశారు. తెలంగాణలో గొర్రెలను తినేటోడు పోయి.. బర్రెలను తినేటోడు వచ్చాడని బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి అన్నారు. మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ దోచుకున్న అవినీతి సొమ్ములో రేవంత్ రెడ్డి వాటా అడుగుతున్నట్లు స్పష్టంగా తెలుస్తోందని చెప్పుకొచ్చారు. వీరిద్దరికి మధ్యవర్తిగా కాంట్రాక్టర్ మేఘా కృష్ణారెడ్డి సెటిల్మెంట్ చేస్తున్నట్లు బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి ఆరోపించారు.

# గురుకుల విద్యార్థుల మరణాలపై బిఆర్ఎస్ ఆందోళన

- ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమన్న ఎమ్మెల్యే సంజయ్
- పేద పిల్లల ప్రాణాలంటే లెక్క లేదన్న ప్రవీణ్ కుమార్



**హైదరాబాద్, ఆగస్ట్10 (జనంసాక్షి) :** గత ఏడు నెలల్లో ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూళ్లలో 36 మంది విద్యార్థులు చనిపోయారని, దాదాపు 500 మంది విద్యార్థులు ఈ ఏడు నెలల్లో ఫుడ్ పాయిజనింగ్ బారిన పడ్డారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి భాషలో చెప్పాలంటే ఈ విద్యార్థుల మరణాలు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన హత్యలే అని చెప్పారు. తెలంగాణ భవన్‌లో ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే సంజయ్ మీడియాతో మాట్లాడారు. ఇంతకు ముందు మంచాన పడ్డ మన్యం అని వార్తలు చూసేవాళ్లం. కేసీఆర్ పదేండ్ల పాలనలో ఆ న్యూస్ కనబడకుండా పోయింది. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో మంచాన పడ్డ గురుకుల విద్యార్థులు అని రోజు వార్తలు వస్తున్నాయి. విద్యార్థుల మరణాలపై మంత్రులు, అధికారుల నుంచి స్పందన లేదు. తన సొంత నియోజకవర్గంలోని పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో ఆరుగురు విద్యార్థులు ఫుడ్ పాయిజనింగ్ బారిన పడ్డారని, వారిలో ఇద్దరు మరణించారని తెలిపారు. ప్రభుత్వం వైపు నుంచి విచారణ కూడా జరగలేదు. రేవంత్ రెడ్డి భాషలో చెప్పాలంటే.. ఇది ప్రభుత్వ హత్య. బాధ్యతగల లీడర్‌గా నేను ఈ మాటలు మాట్లాడను. కానీ రేవంత్ ప్రతిపక్షంలో ఉంటే ఈ విధంగానే మాట్లాడేవారు అని సంజయ్ పేర్కొన్నారు. గురుకుల హాస్టళ్లలో నెలకొన్న పరిస్థితిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. బీఆర్ఎస్ హయాంలో 1,200 గురుకులాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గురుకులాల పనితీరును అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, జాగ్రత్తలు తీసుకున్నారని గుర్తు చేశారు. కానీ నేడు అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. నాసిరకమైన భోజనాన్ని పిల్లలకు అందించడంతో.. వారు తీవ్ర అస్వస్థతకు గురవుతున్నారు. హాస్టళ్లలో పాములు, ఎలుకలు ఉండడంతో విద్యార్థులు నానా అవస్థలు పడుతున్నారు. గురుకుల విద్యావ్యవస్థను రేవంత్ సర్కార్ ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం చేస్తోందని ఎమ్మెల్యే సంజయ్ మండిపడ్డారు. గురుకులాల్లో చదువుతున్న పేద పిల్లల సంక్షేమం, రక్షణపై బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. జగిత్యాల జిల్లా పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో పది రోజుల్లోనే ఇద్దరు విద్యార్థులు పాముకాటుకు బలికావడం, మరో ఇద్దరు వెంటిలేటర్‌పై ఉండడం చూస్తే తెలంగాణలో గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లలో పిల్లల సంక్షేమం ఎవరికీ పట్టనట్టుగా ఉంది. కనీసం అక్కడ డ్యూటీ నర్సులు కూడా లేకపోవడం అంటే మా పేద పిల్లల ప్రాణాలకు రక్షణ లేదా? అని ప్రభుత్వాన్ని నిలదీశారు. కేవలం హైదరాబాద్‌లోని పబ్లిక్, ఇంటర్నేషనల్, కార్పొరేట్ పాఠశాలల్లో చదువుతున్న పిల్లల ప్రాణాలే ముఖ్యమా..? మా పేద పిల్లలవి ప్రాణాలు కావా? అని ఆర్ఎస్పీ ప్రశ్నించారు. పాములు, తేళ్లు, పందికొక్కులు డార్మిటరీలకు రాకుండా రిపేర్లు చేయడానికి ఎన్ని నిధులు మంజూరు చేశారు? ఎన్ని ఖర్చు పెట్టారు..? అని అడిగారు. పిల్లలు ఫ్లోర్ మీద పండుకుంటే పాములు కాటువేస్తాయని డబుల్ మంచాలు కూడా కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చింది. మీరెందుకు ఇవ్వలేక పోతున్నారని ఆర్ఎస్పీ నిలదీశారు. గురుకులాలకు, హాస్టళ్లకు పక్కా భవనాలు ఎప్పుడొస్తయి? ఇప్పుడు ఎంత డబ్బు కేటాయించారు..? అణచివేయబడ్డ, వెనకకు నెట్టివేయబడ్డ వర్గాలకు చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఎందుకు ముఖ్యమంత్రిని నిలదీయడం లేదు? మీకు పదవులే ముఖ్యమా ప్రజల ప్రాణాలు ముఖ్యం కాదా ఎస్సీ, ఎస్టీ, బీసీ మానవ హక్కుల కమిషన్లు ఎందుకు మూగబోయాయని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు.



# నిర్మల్ బస్టాండ్‌లో ఇద్దరు దోపిడీ దొంగల అరెస్ట్

**నిర్మల్ బ్యూరో, ఆగస్ట్10 (జనంసాక్షి) :** నిర్మల్ బస్టాండ్ లో దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు దోపిడీ దొంగలను అరెస్ట్ చేసినట్టు నిర్మల్ పట్టణ సీఐ ఒక ప్రకటనలో తెలిపారు. వివరాలలోకి వెళ్తే, శుక్రవారం చుక్కల విట్టల్ అతని మనుమడి ని హాస్పిటల్‌లో చూయించడానికి టోకెన్ నెంబర్ కోసం నిర్మల్ బస్టాండ్ లో బస్సు దిగి బయటకు వస్తుండగా, అతనిని గమనించి రాపని శ్రీను, వేముల సుజాత, రాజమణి లు అతడిని అడ్డగించి మెడలో ఉన్న 6 గ్రాముల బంగారు గొలుసు అలాగే జేబులో నుండి 950, సెల్ ఫోన్ ను దోచుకొని అక్కడనుండి పారిపోయారు. విట్టల్ పట్టణ పోలిస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు. నిర్మల్ పట్టణ సీఐ స్పందించి నిర్మల్ డీఎస్పీ సహాయంతో దోపిడీకి పాల్పడిన ఇద్దరు దోపిడీ దొంగలను బస్టాండ్ ఏరియాలో అరెస్ట్ చేశారు. వారి వద్ద నుండి రూ. 950, సెల్‌ఫోన్‌ను స్వాధీన పరచుకొని, రిమాండ్‌కు తరలించామని తెలిపారు.

# కాంట్రాక్ట్ కార్మికులకు హై పవర్ కమిటీ వేతనాలివ్వాలి!

- మానిటరింగ్ కమిటీ సభ్యులు పులి రాజారెడ్డి వెల్లడి!

(ప్రత్యేక ప్రతినిధి / జనం సాక్షి)



దేశవ్యాప్తంగా బొగ్గు గనులలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలని సూచించిన, అఖిల భారతీయ కథాన్ మజ్దూర్ సంఘ్ బిఎంఎస్ జాతీయ కార్యవర్గ సభ్యులు పులి రాజారెడ్డి శుక్రవారం రాంచిలో జరిగిన మానిటరింగ్ కమిటీ సమావేశంలో ఎబికెయంఎస్– బిఎంఎస్ తరపున పులి రాజారెడ్డి కమిటీ సభ్యులు పాల్గొని మాట్లాడుతు బొగ్గు గనులలో వివిధ డిపార్ట్ మెంట్ లలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనం చెల్లింపు, విషయములో ఏర్పాటు చేసిన మానిటరింగ్ కమిటీ శుక్రవారం సీసీఎల్ లోని రాంచీలో జరిగింది సిఐఎల్ యాజమాన్యం మరియు బిఎమ్మెస్,హెచ్ఎమ్మెఎస్, ఏఐటీయూసీ ,సీఐటీయూ ప్రతినిధులు హాజరైనారు. రాంచిలోని ఆరుగడ్డ ప్రాంతంలోని వివిధ డిపార్ట్ మెంట్ లలో కార్మికులను ప్రతినిధి బృందం సంప్రదించి ముఖ్యంగా సంప్రదించి, కనీస వేతనాలు అమలు మరియు సామాజిక భద్రత ఇతర విషయాలపై తెలుసుకున్నారు తదానంతరం జరిగిన సమావేశం కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు హై పవర్ కమిటీ వేతనాల ప్రకారం చెల్లించాలని సామాజిక భద్రత సీఎంపిఎస్, ఈఎస్ఐ, పిఎల్ఆర్ఎస్, పిహెచ్ డి ప్లే డే మరియు పర్మినెంట్ కార్మికులకు అమలు చేసిన విధంగా మౌలిక సదుపాయాలు అమలు చేయాలని బిఎంఎస్ ప్రతినిధి పులి రాజారెడ్డి యాజమాన్యాన్ని డిమాండ్ చేసినారు, బొగ్గు గనులకు చెందిన అన్ని ప్రాంతాల కార్మికులకు ఒకే రకమైన వేతనం ఇతర సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేసినారు ఈ సమావేశంలో సిసిఎల్ డైరెక్టర్ (పి), మహానది కోల్ ఫీల్డ్ డైరెక్టర్( పి) యాజమాన్యం తరపున ప్రతినిధులుగా పాల్గొన్నారని ఒక ప్రకటనలో యాదగిరి సత్తయ్య అధ్యక్షులు సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ తెలిపారు.

# పత్తి చేను రాత్రికి రాత్రే పీకేసిన దుండగులు

- భూ వివాదమే కారణమని తెలిపిన భూ యజమాని నాగబోయిన కైలాసం




**చెన్నారావుపేట, ఆగస్టు 10 (జనంసాక్షి) :** మండలం లోని కోనాపురం గ్రామానికి చెందిన నాగబోయిన కైలాసం అనే రైతు గత మూడు సంవత్సరాల నుండి తన పంటను నష్టపోతున్నట్లు తెలిపారు. శుక్రవారం రాత్రి వేళల్లో తన పత్తి పంటను పీకేసినట్లు,గతంలో మొక్కజొన్న చేనుపై గడ్డి మందు కొట్టారని, పెరిగిన వరి నారుని కోసారని, విద్యుత్ మోటార్ను బాయిలో పడేసారని,వారం రోజుల క్రితం ఎకరం పైచిలుకు పత్తిని పీకేయగా చెన్నారావుపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇచ్చినట్లు, మళ్లీ అంతలోనే పూర్తి పంటను పికేసినట్లు తెలిపారు.రైతు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నెక్కొండ సిఐ చంద్రమోహన్, చెన్నారావుపేట ఎస్సై అరుణ్ కుమార్ సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు అడిగారు.వెంటనే ఘటనకు పాల్పడిన వ్యక్తులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలు నుండి ప్రతి పంటను నాశనం చేస్తున్నారని, ఇట్టి విషయాన్ని సి.పి. వరకు కూడా తీసుకెళ్లామని,ఈ వివాదానికి గల కారణం చేస్తున్న వ్యవసాయ భూమి కంటే పట్టాలో ప్రభుత్వ భూమితో సహా ఎక్కువగా ఉండడం, వీరితోపాటు మరొకరు భూమిని కొన్నారని అందులో చేస్తున్న ఉన్న భూమి కంటే ఎక్కువ పట్టాలో ఉందని, తనకు తన పట్టాలో ఉన్నంత భూమిని తనకు ఇవ్వాలని లేదంటే ఏ పంట పండించలేరని,కౌలుకి ఇస్తే కౌలు రైతులను బెదిరిస్తున్నారని రైతు తెలిపారు. వెంటనే పంట నష్టానికి కారకులైన వారిపై,లేని భూమిని, ప్రభుత్వ భూమిని అమ్మిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# కొత్త రైల్వేలైన్ తేలేని దద్దమ్మ కేంద్ర మంత్రి బండి సంజయ్

- వేములవాడ - కొండగట్టు పుణ్యక్షేత్రాలకు కొత్త రైల్వే మార్గం కోసం కొట్లాడు.
- దమ్ముంటే కరీంనగర్ కు పెద్ద ప్రాజెక్టు తీసుకురా
- అభివృద్ధిపై దృష్టి పెట్టు..సంచలనాల కోసం ప్రాకులాడకు
- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు ఫైర్



**కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 10 (జనం సాక్షి) :** కేంద్ర మంత్రివర్గం శుక్రవారం 8 కొత్త రైల్వే లైన్ల నిర్మాణానికి ఆమోదముద్ర వేసిందని, ఇందులో కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో ఒక కొత్త రైల్వే లైన్ మార్గం కూడా సాధించలేకపోవడం కేంద్ర మంత్రి బండి సంజయ్ అసమర్థతే కారణమని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు ఆరోపించారు. కరీంనగర్ కు సంబంధించి కొత్త రైల్వే లైన్ నిర్మాణానికి ఒక ప్రతిపాదనైనా చేశారా.. మంజూరు కోసం కేంద్ర మంత్రులను కలిశారా.. ఏమైనా ప్రయత్నం చేశారా.. బండి సంజయ్ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. శనివారం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ ఒక్క ప్రాజెక్టు మంజూరు చేయించని దద్దమ్మ బండి సంజయ్ అని మండిపడ్డారు. బండి సంజయ్ మీకు దమ్ముంటే కేంద్ర మంత్రివర్గంలో కరీంనగర్ కు ఒక పెద్ద ప్రాజెక్టు మంజూరు చేయించేలా ఆమోదముద్ర వేయించాలని డిమాండ్ చేశారు. మొదటి సారి ఐదేళ్ల పదవీ కాలంలో ఒక పెద్ద ప్రాజెక్టు కూడా సాధించ లేకపోయారని పేర్కొన్నారు. శుక్రవారం ప్రధాని మోడీ ఆధ్వర్యంలో జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో మొత్తం 24,657 కోట్ల అంచనా వ్యయంతో ఎనిమిది కొత్త మార్గాలకు ఆమోదం తెలిపారని పేర్కొన్నారు. కరీంనగర్ పై మీకు ప్రేమ ఉంటే ఒక్క ప్రతిపాదన అయినా చేసి మంజూరు చేయించే వారని ధ్వజమెత్తారు. మనోహరాబాద్ టు హైదరాబాద్, సిద్దిపేట టు సిరిసిల్ల – వేములవాడ కొత్తపల్లి రైల్వే లైన్ కోసం ప్రయత్నం చేస్తే ప్రజలు హర్షించే వారని పేర్కొన్నారు. ప్రజలకు ఎక్కడ ఏమి ఉపయోగమో అక్కడ ఆ పనులపై దృష్టి పెడితే ప్రజలు పది కాలాలపాటు గుర్తుంచుకుంటారని సూచించారు. భద్రాద్రి మీదుగా కొత్త రైలు మార్గం నిర్మిస్తున్నట్లుగా, వేములవాడ– కొండగట్టు పుణ్యక్షేత్రాలకు వెళ్లే భక్తులకు సౌకర్యవంతంగా ఉండేలా కొత్త రైల్వే లైన్ మార్గాన్ని మంజూరు చేయించాలని బండి సంజయ్ కు సూచించారు. వేములవాడ – కొండగట్టు ఆలయాలకు నిత్యం ఇతర రాష్ట్రాలతో పాటు ఇతర జిల్లాల ప్రజలు లక్షలాదిగా తరలివస్తుంటారని పేర్కొన్నారు. వారి సౌకర్యార్థం రైల్వే లైన్ నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వంపై బండి సంజయ్ ఒత్తిడి తీసుకురావాలని సూచించారు. ఈ పుణ్యక్షేత్రాలకు దేశంలోని వివిధ ప్రాంతాలకు రైలు మార్గం అనుసంధానం కానుందని తెలిపారు. రైల్వే లైన్ నిర్మాణం వల్ల వేములవాడ -.కొండగట్టు ప్రాంతాలు పర్యాటకంగా కూడా మరింత అభివృద్ధి చెందుతాయని సలహా ఇచ్చారు. మీడియాలో సంచలనాల కోసం ఏదో ఒకటి మాట్లాడుతూ ప్రజలను మభ్యపెట్టడమే నేర్చుకున్నారని విమర్శించారు. సంచలనాల కోసం ప్రాకులాట మానుకోవాలని హితవు పలికారు. మొదటి ఐదేళ్ల కాలంలో చేసిన తప్పిదాన్ని మళ్లీ బండి సంజయ్ చేస్తున్నారని, కేంద్ర మంత్రి పదవిలో ఉన్న దృష్ట్యా కరీంనగర్ ప్రజలు జీవిత కాలం మర్చిపోలేని అభివృద్ధి పనులను చేసి చూపించాలని డిమాండ్ చేశారు. దమ్ముంటే కరీంనగర్ కు కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి పెద్ద ప్రాజెక్టు మంజూరు చేయించాలని సూచించారు. నిరుద్యోగ యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించేందుకు పరిశ్రమలు తీసుకు రావాలని పేర్కొన్నారు.



# పారమిత వరల్డ్ పాఠశాలలో నమూనా ఎన్నికల కార్యక్రమం

**కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 10 (జనం సాక్షి) :** స్థానిక అల్గునూర్ పారమిత వరల్డ్ పాఠశాలలో విద్యార్థి నాయకులను ఎన్నుకోవడానికి ఎన్నికలను నిర్వహించారు. దానిలో భాగంగా హెడ్ బాయ్, హెడ్ గర్ల్, క్రీడా రంగానికి, క్రమశిక్షణ రంగానికి, అసెంబ్లీ, సాంస్కృతిక రంగానికి లీడర్లను ఈ–బ్యాలెట్ విధానంలో ఓటుహక్కును వినియోగించుకొని ఎన్నుకొన్నారు. ఈ కార్యక్రమలో విద్యార్థులే బూత్ అధికారులుగా, ఎలక్షన్ అధికారులుగా ప్రిసైడింగ్ అధికారిగా విద్యార్థులు విధులను నిర్వహించడం జరిగింది. విద్యార్థులందరూ ఆసక్తిగా వారి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఉపాధ్యాయులను విద్యార్థులను పాఠశాల అధినేత డా. ఇ. ప్రసాద్ రావు ప్రత్యేకంగా అభినందించి, సమాజంలో ఓటుకు ఉన్న పాధాన్యత ను, విలువను తెలుపుతూ నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని భవిష్యత్తు లో ఈ విద్యార్థులే రాష్ట్ర, దేశ రాజకీయాలలో కీలక బాధ్యతలు నిర్వహిస్తారని పేర్కొన్నారు. విద్యార్థుల నాయకత్వ లక్షణాలను ప్రోత్సహించే దిశగా, ప్రజాస్వామ్య విలువలను పెంపొందించే దిశగా ఈ ఎన్నికలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రసూన, రష్మిత, అనూకర్ రావు, రాకేశ్, వి.యు.యం. ప్రసాద్, రమణ, వినోద్ రావు, ప్రిన్సిపాల్ ఎం.శ్రీకర్, సాంఘీక ఉపాధ్యాయులు విజయ లక్ష్మీ , అలోక్ , పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## పెట్టుబడిదారి వర్గాలకు వ్యతిరేక పోరాటదినమే
# అంతర్జాతీయ ఆదివాసీ దినం

*భారతదేశంలోని పర్వత ప్రాంతాలలో అడవులలో లేదా తక్కువగా అభివృద్ధి చెందిన మైదానాలలో ఆదివాసులు లేదా తెగల ప్రజలు నివసిస్తున్నారు వీరు భారత జనాభాలో దాదాపు ఏడు శాతం ఉంటారు. సాపేక్షికంగా వెనుకబడిన ఉత్పత్తి శక్తులకు ప్రాతినిధ్యం వహిస్తుండే ఆదివాసుల ఆర్థిక వ్యవస్థ, సంస్కృతి మిగతా భారతదేశంతో పోలిస్తే గణనీయంగా భిన్నంగా ఉంటాయి.*



ఆదివాసుల సమస్య అంటే పెట్టుబడిదారీ వర్గాల దోపిడీ అణిచివేతనే. భూమి నీరు ఖనిజ సంపద అటవీ సంపద కొల్లగొట్టడం మాత్రమే కాదు చౌకగా లభించే శ్రమ శక్తిని శ్రమ దోపిడి చేస్తూ కార్పొరేట్ సంస్థలు గుత్త సంస్థలు తెగ బలిసి పోతుండగా,ఆదివాసులు ఆకలి పేదరికంతో ఇతర ప్రాంతాలకు నిర్వాసితులు అవుతున్నారు. ఈ పెట్టుబడి దారి కార్పొరేట్ సంస్థలే భారత సమాజాన్ని ఆర్థికంగా రాజకీయంగా సాంస్కృతికంగా నియంత్రిస్తున్నాయి. పెట్టుబడిదారీ వర్గ ప్రయోజనాల రీత్యానే సకల శ్రామిక వర్గాలపై పెట్టుబడుదారి నియంతృత్వాన్ని అణచివేతను అమలు చేస్తున్నాయి.

ఆదివాసులు శతాబ్దాలుగా తమ వనరుల కోసం తమ భూమి కోసం తమ అస్తిత్వం కోసం తమ సంస్కృతి కోసం శాంతియుత పోరాటంతో పాటుగా సాయుధ పోరాటాలు కొనసాగించిన చరిత్ర ప్రపంచమంతా కొనసాగుతూనే ఉన్నది. బ్రిటిష్ వలసవాదులకు వ్యతిరేకంగా ప్రారంభించబడిన సాయుధ పోరాటం భారత స్వతంత్రము తర్వాత సైతం పెట్టుబడిదారీ వర్గాలకు వ్యతిరేకంగా నిరంతరం వివిధ రాష్ట్రాల్లో సాయుధంగా నిరాయుధంగా పోరాటాలు కొనసాగుతూనే ఉన్నాయి.

ఈ ఉద్యమాలలో కొమురం భీము, గుండాదుర్ , అల్లూరి సీతారామరాజు, బిర్సా ముండా, వెంపటాపు సత్యం ,కోరన్న ,మంగన్న, హరి భూషణ్, పంచాది నిర్మల సామ పూలక్క లాంటి వేలాదిమంది పోరాట వీరులు అమరులైనారు. కార్మిక రైతాంగ ఉద్యోగ వ్యాపార వర్గాలలో భాగమైన ఆదివాసులు ఉమ్మడిగా పెట్టుబడిదారీ వర్గాలకు వ్యతిరేక పోరాట దినంగా జ్ఞాపకం చేసుకోవడమే నేటి ఆదివాసి దిన ప్రత్యేకత.



**జంపన్న**
**(మార్క్సిస్ట్ లెనినిస్ట్ నాయకుడు)**

# ప్రజలను తక్కువ అంచనా వేయవద్దు!

*ప్రజలను తక్కువ అంచనా వారి అంచనాలను తారు, మారు చేస్తారు ప్రజలు! ఎవరికి ఎప్పుడు, ఎలా బుద్ధి చెప్పాలో ప్రజలకు తెలుసు!ప్రపంచ చిత్ర పఠం ను ఒకసారి చూస్తే, నియంతలకు ఎలాంటి గతి పెట్టిందో తెలుస్తుంది. దేశం వదిలి ఫరార్ కావాల్సిన పరిస్థితి చూస్తున్నాం!అవును అధికారం అడ్డుపెట్టుకొని చిత్తం వచ్చినట్లు వ్యవహరించడం ఎన్నటికీ చెల్లదు అనేది అటు శ్రీలంక, పాకిస్తాన్, తాజాగా బంగ్లాదేశ్ లలో పరిణామాలు చూస్తే స్పష్టం అయిపోతున్నది.తానాషాహిగిరికి చెంపపెట్టులు మన దేశంలో మొన్నటి పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు చూస్తే స్పష్టం అయిపోతుంది.బీజేపీ, పీఎం మోడీ, హెూమ్ మంత్రి అమిత్ షా తమ 400 పార్ నినాదపు అహంను 240 వరకు ఓటర్లు నిలువరింప జేయడం అంత అవమానం ఇంకేమి ఉంటుంది?*

ఎన్నికల ప్రచారంలో హిందువుల మంగళ సూత్రాలు లాక్కెళ్తారని, బర్రెలు తీసుకెళ్లుతారని, బంగారం తీసుకెళ టారని,రకరకాల దుష్ప్రచారం కాంగ్రెస్, ఇండియా కూటమి మీద పీఎం మోడీ చేశారు. అంతే కాదు తన పుట్టుక బయాలజికల్ కాదని, ఈశ్వరుడు తనని పంపాడనికి, చెప్పుకున్నారు.గెలిచిన వెంటనే వందరోజుల ప్రణాళిక అమలు చేస్తామని అన్నారు. గత పది ఏండ్లు చూసింది ట్రైలర్ మాత్రమే అని, అసలు పిక్చర్ రానున్న రోజుల్లో చూస్తారన్నారు.ఏమైందో తెలియదు కాని, ఆ వంద రోజుల ప్రణాళిక మొన్నటి, బడ్జెట్ లోనూ కనిపించలేదు. ఆ ముచ్చటే లేదు. ఆ ఊసే ఎత్తుతలేరు! నిజానికి మొన్నటి మూడోసారి ఎన్నికల అనంతరం టీడీపీ, జెడియు లను ఇతర పార్టీల సభ్యులను కలుపుకుని ప్రభుత్వం ఏర్పాటు చేసే పరిస్థితి పీఎం మోడీకి వచ్చింది.ఈడీ, సిబిఐ, ఐటి ల దాడులను విపక్షాలకే పరిమితం చేయడం, వారిని జైల్లో పెట్టి వేధించడం, విపక్షాలను చీల్చి ప్రభుత్వాలను కూల్చడం, లాంటి విచ్చలవిడి వ్యవహారాల ఫలితం ఇది అని కూడ అనొచ్చు!నిజానికి నేల మీద నిజం పై ఒక్కోసారి అసలు బీజేపీ కి సోయి ఉందా, లేదా? అనిపిస్తుంది.మన దేశంలో గత పది ఏండ్లలో అసమానతలు పెరిగి పోయాయి. అంబానీ కొడుకు పెండ్లిలో 5 వేల కోట్ల రూపాయల ఖర్చు, వేల కోట్ల విలువగల గిఫ్ట్ లు, మన పీఎం నరేంద్ర మోడీ సహా పెండ్లికి జాతీయ, అంతర్జాతీయ సెలబ్రిటీల హాజరు, తాత్కాలిక విమానాల లాండింగ్ కోసం ఏర్పాట్లు, అసమానతల దేశంలో ఓ పెద్ద పరిహాసం లా కనిపించింది.



**ఎండి.మునీర్**
**సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు**
**9951865223**

**అసమానతల దేశం!**

140 కోట్ల జనాభా ఉన్న దేశంలో ఇంకా 80 కోట్ల మంది పేదలకు ప్రభుత్వం ఇస్తున్న ఐదు కేజీ ల రేషన్ కొంత ఆకలి ని తీర్చే పరిస్థితి ఉంది. 50 శాతం మంది ఆదాయం నెలకు 6 వేలు దాటే పరిస్థితి లేదు. ప్రతి ముగ్గురిలో ఒక నిరుద్యోగి ఉన్న పరిస్థితి, ధరలు పెరిగి ఆకాశాన్ని అంటుతున్నాయి. చివరికి సైన్యం లో రిక్రూట్మెంట్ కూడ క్యాజ్వల్ లేబర్ లా నాలుగేండ్ల కాంట్రాక్ట్ తో చేస్తున్న పరిస్థితి ఉన్నది.రాజ్యసభలో, పార్లమెంట్ లో విపక్షం బలోపేతంగా ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళుతున్న సభ్యుల ను అడ్డుకునే ప్రయత్నం చేయడం, రాజ్యసభ లో ఎంపీ గా ఉన్న జయాబచ్చన్ మాటలలో ఏదో తప్పును తీసి స్పీకర్, ఉపరాష్ట్రపతి హెూదాలో ఉన్న వ్యక్తి అలుగడం, చైర్ నుంచి లేచి నిలబడడం, ఆయన ఆర్ఎస్ఎస్ మంచిగా పని చేస్తుందని మాట్లాడడం, సభ్యులు సమస్యల మీద మాట్లాడే స్వేచ్చను పార్లమెంట్ లోనూ హరించే ప్రయత్నం చేయడం, ఇదంతా దేశంలోని ప్రజలు చూస్తున్నారు. బడ్జెట్ లోని లొసుగులను ఎత్తి చూపుతున్న సభ్యుల ను టార్గెట్ చేసి, లేదా వారి పార్టీ ని టార్గెట్ చేసి మాట్లాడడం, బీజేపీ సభ్యులకు, మంత్రులకు అలవాటు అయిపోయింది. కుల గణన గురించి మాట్లాడితే,విపక్ష నేత పేరు ఎత్తకుండా రాహుల్ గాంధీ ని ఉద్దేశించించి, అతని కులమేందో తెలియని వ్యక్తి, కులగణన గురించి మాట్లాడుతాడు అంటాడు బీజేపీ ఎంపీ అనురాగ్ ఠాకూర్,



దీనికి పీఎం నరేంద్ర మోడీ మంచిగా మాట్లాడినట్లు ట్విట్ చేస్తారు.ఏకపక్షంగా ప్రజా వ్యతిరేక, ఒక వర్గం వ్యతిరేక వక్ఫ్బోర్డ్ లాంటి బిల్లులు పెట్టి ఆమోదం పొందే ప్రయత్నం చేస్తారు.లైఫ్ ఇన్సూరెన్స్, ఆరోగ్య భీమా పై 18 శాతం జిఎస్టీ అన్యాయం అని సభ్యులు ఆందోళన చేసినా పట్టించుకోరు, అదాని, అంబానీ లాంటి కార్పొరేట్ లకు ఐటి లో వెసలు బాటు ఇస్తారు.రైతులు అప్పులతో ఆత్మహత్యలు చేసుకుంటున్నప్పటికి పట్టించుకోరు, కాని 16 లక్షల కోట్ల అప్పులు కార్పొరేట్ లకు మాఫీ చేస్తారు.వారికోసం, వారు ఇచ్చే చందాల కోసం అన్నిరకాల సౌకర్యాలు, వెసలు బాటులు కల్పిస్తారు. ఇవన్నీ వెరసి ఇప్పుడు కేంద్రంలోని ఎన్డిఏ ప్రభుత్వం పై జనంలో అసంతృప్తిని పెంచుతున్నది. దేశంలో ఇంకా అవుట్ డేటెడ్ హిందూ, ముస్లిం రాజకీయాలకు కాలం చెల్లే పరిస్థితి వచ్చింది. ఇక్కడ ఇప్పుడు జీవించే హక్కు కోసం జనం ఆలోచిస్తున్నారు. మస్జీద్, మందిర్, చర్చ్, గురుద్వారా రాజకీయాలకు తావు లేని పరిస్థితి వస్తున్నది. అందరిదీ ఒకే మతం, ఒకే కులం అది మనిషి కులం అని అనుకోవాల్సిన, హిందూ, ముస్లిం, సిక్ ఈసాయి ఏక్ హై అని ఉంటున్న, కులమతాలకు అతీతంగా జీవిస్తున్న వారిని, విడదీసి అధికారం కోసం, తమ తానాషాహీ గిరి కోసం వెంపర్లాడే వారి పై జనం మండి పడుతున్నారు.తిరుగుబాటు చేస్తున్నారు.

**గద్దె దించడానికి ఎన్నికలు అవసరమా!**

గద్దెనుంచి ఒకర్ని దించాలంటే దానికి మళ్ళీ ఎన్నికలు రావాల్సిన అవసరం, ఐదేండ్లు ఆగాల్సిన అవసరం, దానికి రికాల్ సిస్టం అవసరం లేదు, అని ఎన్నో దేశాలు, ఇటీవల బంగ్లాదేశ్ పరిణామాలు రుజువు చేసాయి!తానాషాహీ లకు అనుభవాల నుంచి గుణపాఠాల నేర్చుకునే అలవాటు ఉండదు! వారు తమని తాము దిద్దుబాటు కోసం ప్రయత్నం చేయరు!అందుకే ఇలా జరుగుతూనే ఉంటుంది. బంగ్లాదేశ్ పరిణామాలు ప్రారంభం కాదు, ఆఖరు కూడ కాదు!అందుకే ఎక్కడైనా, ఎప్పుడైనా, పాలకులు బీ అలర్ట్!జాగ్రత్త!

# బంగ్లాదేశ్ పరిణామాలు.. విశ్వగురు వైఫల్యం

*బంగ్లాదేశ్ పరిణామాలు మన దేశాన్ని కూడా నిర్ఘాంత పరిచాయి. నాలుగవసారి ప్రధాని అయిన కొద్ది నెలలకే శ్రీమతి హసీనా వాజెద్ అవమానకరంగా దేశం విడిచి భారత్ పారిపోయి వచ్చింది. ఆమె పాలనలో దేశం ఆర్థికంగా అభివృద్ధి చెందినా, మౌలిక సమస్యలు పరిష్కారం కాలేదు. నిరుద్యోగం అసాధారణంగా పెరిగింది. అవినీతి ఆరోపణలతోపాటు నియంతృత్వపాలన ప్రధాన కారణం కావచ్చు. హత్యలు, లూటీలు, కొన్ని దేవాలయాలపై దాడులు, ముజిబుర్ రహ్మన్ విగ్రహ విధ్వంసం, ఇవన్నీ యాదృచ్ఛికం కావు. ముజీబ్ హత్యపై సినిమా తీసినందుకు ఒక సుప్రసిద్ధ హీరో తండ్రిని దారుణంగా హత్య చేసారు.*



ఈ ఘటనలవెనక ఇస్లామ్ మత సంస్థ జమాయత్ వుండే అవకాశం ఉంది. వారివెనుక సిఐఎ ఉందని ఆరోపణలు వస్తున్నాయి. హసీనా అమెరికా వ్యతిరేక వైఖరి వారికి నచ్చలేదు. ఇంకా అనేక విషయాలు బయటకు రావాలి. మోదీ ప్రభుత్వం, అజిత్ దోవల్, విదేశాంగ మంత్రి జైశంకర్ ఈ పరిణామాలు ఊహించడంలో ఘోరవైఫల్యం చెందారు. హసీనాకు సరైన హెచ్చరిక చేయడంలో విఫలమయ్యారు. ఇరుగుపొరుగులో భారత్ స్నేహం గా ఉన్న ఏకైక దేశం బంగ్లాదేశ్. దిక్కుతోచని స్థితిలో మొదటిసారి అఖిలపక్ష సమావేశం జరిపి చర్చించారు. అదొక సానుకూల పరిణామం. ఇంకా అనేక విషయాలు బయటకు రావలసి ఉంది. ఆందోళనకారుల్లో విద్యార్థులు జమైత్ వేరువేరా? కలసి చేసారా? బహిర్గతం కావాలి. బంగ్లాదేశ్ మతోన్మాదం పెరిగిపోతున్నది. ఇది మన దేశానికి ప్రమాదకరం. దేశం అష్టదిగ్బంధనంలో ఉందనిపిస్తుంది. ఖలిదా జియా, మిలటరి పాలకుడు జియా సతీమణి. ఆయన హత్య చేయబడ్డ తర్వాత ఆమె అధికారంలోకి వచ్చింది. ఇస్లామిక్ మతోన్మాద సంస్థ జమాయతీ ఇస్లామీ ఆమెకు మద్దతు. జమాయతీ సంస్థకు యాభైవేలమంది పూర్తికాలం పనిచేసే పెయిడ్ హెూల్ టైమర్లు వున్నారని వర్కర్స్ పార్టీ నాయకులు మాతో చెప్పారు. హసీనా ఆ సంస్థను నిషేధించింది. బంగ్లాదేశ్ మతం ప్రాధాన్యత, అసాధారణంగా పెరిగిపోతున్నది. బంగ్లాదేశ్ ఇప్పటికీ కోటి ముప్పయి లక్షలమంది హిందువులున్నారు. కొన్ని లూటీలు జరిగినా విద్యార్థి నాయకులు రెండు రోజులుగా హిందువుల ఇళ్లపై దాడి జరగకుండా కాపలా కాస్తున్నారని వార్తలు కొంత సానుకూల వాతావరణం కలగజేస్తున్నది. ఈ సందర్భంలో మన విదేశాంగ విధానం గురించి పునరాలోచించాల్సిన అవసరం ఉంది. హసీనా దేశం విడిచి పారిపోయివస్తే, ఆమెకు ఆశ్రయం తాత్కాలికంగా కలిగించడం సరైందే ఐనా, భారత సెక్యూరిటీ అత్యున్నత అధికారి అజిత్ దోవల్ ఆమెకు స్వాగతం చెప్పటం, అది మీడియాలో ప్రచారం కావటం అర్థం లేనిది. ఇది బంగ్లాదేశ్ భారత్ మరింత వ్యతిరేకతకు దారితీస్తుంది. దేశాలమధ్య సంబంధాలు సున్నితమైనవి. మన ఇరుగుపొరుగులో ఎవరు అధికారంలో ఉన్నా ఆ దేశాలతో సంబంధాలు కొనసాగాలి. ఏ పార్టీ, లేక ఏ నాయకుడిపట్ల సానుకూలత ఆ దేశాలతో సంబంధాలకు అడ్డుకాకూడదు. గతంలో భారత విదేశాంగ విధానం అన్ని పార్టీలు అంగీకరించిన జాతీయ విధానంగా ఉండేది. మోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత అది మారింది. గతంలో పాకిస్తాన్ తప్ప అన్ని పొరుగు దేశాలతో సత్సంబంధాలు వుండేవి. ఇప్పుడు అవన్నీ దూరమయ్యాయి. అలీన దేశాలకు నాయకురాలిగా భారత్ గర్వకారణమైన పాత్ర నిర్వహించింది. మోదీ వ్యక్తిగత ధోరణులు, విశ్వగురువుగా ప్రకటించుకోవటం, మన దేశాన్ని ఒంటరిచేసింది. మోదీ విదేశీ పర్యటనల్లో దేశాల మధ్య సంబంధాల కన్నా, తన ఆశ్రిత కార్పొరేట్లకు సహాయం చేసే ప్రయత్నంలో ఫ్రెంచి అధ్యక్షుడితో అనిల్ అంబానీకి సహాయం చేయమని మోదీ కోరినట్లు వెల్లడి కావటం, ఆస్ట్రేలియాలో అదానీకి బొగ్గుగనులు ఇప్పిస్తే ప్రజాందోళన జరగటంతో భారత ప్రతిష్ట దిగజారింది.

నరేంద్రమోదీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి విదేశాంగ విధానం వ్యక్తిగత స్థాయికి దిగజారింది. గత పర్యాయం అమెరికా అధ్యక్ష ఎన్నికలలో అనవసరంగా వేలుబెట్టి, "అబ్ కీ బార్ ట్రంప్ అని నినాదం ఇచ్చి అభాసుపాలయ్యారు. బైడన్ అధ్యక్షుడయ్యాడు. భారతీయులలో ఎక్కువ మంది డెమాక్రటిక్ పార్టీకి ఓట్లు వేశారు. మోదీ శ్రీలంకలో మహేంద్ర రాజపక్షను తన స్నేహితుడని ప్రకటించుకున్నాడు. అతనిని ప్రజలు దేశం నుండి వెళ్లగొట్టారు. ప్రస్తుత అధ్యక్షుడు బహిరంగంగా చైనా అనుకూల వైఖరి తీసుకుంటున్నారు. మన ఇరుగుపొరుగు దేశాలలో ఏ ఒక్కరితో సంబంధాలు బాగా లేవు. చైనాతో సరిహద్దు తగాదాయేగాక ఇతర సమస్యలున్నాయి. పాకిస్తాన్ తీవ్రమైన ఆర్థిక సంక్షోభంతో, ద్రవ్యోల్బణం, ధరల పెరుగుదలతో సతమతమౌతున్నది. మోదీ ప్రభుత్వం కాశ్మీర్ 370 అధికరణాన్ని రద్దుచేయడాన్ని ఒక ఆయుధంగా ప్రజల దృష్టిని మళ్లించడానికి పాక్ సైన్యం ప్రయత్నిస్తున్నది. ప్రజల్లో మద్దతు వున్న ఇమ్రాన్ ఖాన్ జైల్లో పెట్టింది.

బర్మాలో మిలటరీ నియంతృత్వం పట్ల ప్రజల్లో ఆగ్రహం పెరుగుతున్నది. సాయుధ తిరుగుబాటుదళాలు సైన్యంతో ఘర్షణలు పడుతూ, అనేక ప్రాంతాల్లో ఆధిపత్యం సంపాదిస్తున్నవి. వేలాది మంది బర్మా సైనికులు పారిపోయి భారతదేశంలో తలదాచుకున్నా రు. ఆఫ్ఘనిస్తాన్ మతోన్మాద తాలిబాన్లు నిరంకుశ పాలన సాగిస్తూ, భారత వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. నేపాలీలోని ఓలీ ప్రభుత్వానికి భారత్ సత్సంబంధాల్లేవు. ఆ ప్రభుత్వాన్ని బలపరుస్తున్న నేపాలీ కాంగ్రెసు భారత్ సానుకూలంగా వుంటే, ప్రధాని శర్మ ఓలి చైనా అనుకూలుడని ప్రచారం జరుగుతున్నది. భారతదేశం భుజాలమీద తుపాకి పెట్టి అమెరికా చైనాకు వ్యతిరేకంగా మనలను ఉపయోగించుకునే ప్రయత్నం చేస్తున్నది. మారిషస్ ఎన్నికల తర్వాత అధికారంలోకి వచ్చిన నూతన ప్రభు త్వం, అక్కడి నుండి భారత సెక్యూరిటీ దళాలను, వెళ్లిపొమ్మని అల్టిమేటం ఇచ్చాయి. చైనాతో సానుకూల సంబంధాలు పెట్టుకున్నారు. మనచుట్టూ ఉన్న దేశాలు మనకంటే, భౌగోళికంగా, సైనిక రీత్యా చిన్నవే. కాని చైనా చాలా బలవత్తరమైన దేశం. ఇరుగుపొరుగుతో మంచి సంబంధాలు మన విదేశాంగ విధాన ప్రధాన సూత్రంగా వుండాలి. చుట్టూ వున్న దేశాలు రాజకీయ ఆర్థిక సంక్షోభాలలో వున్నాయి. వారికి తగిన సహాయం చేయటం, వారి ఆంతరంగిక వ్యవహారాల నుండి దూరంగా వుండటం, ప్రస్తుతానికి విదేశాంగ నీతిగా వుండాలి. ప్రతిపక్షాలను, మేధావులను విశ్వాసంలోకి తీసుకోవాలి. ఎన్నికలలో ఏదోరకంగా గెలిచినంత మాత్రాన, ప్రజలను అణచివేసే నియంతృత్వ చట్టాలు, ధోరణులు కొనసాగితే ప్రజలు తిరుగుబాటు బాట పడతారని బంగ్లాదేశ్ ఆందోళన నుండి గుణపాఠం మన పాలకులు నేర్చుకోవాలి.



**సురవరం సుధాకర్ రెడ్డి**
**సిపిఐ మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపి**

# న్యాయం కోసం పేదలు అంత ఖర్చు పెట్టగలరా!?

ఒకరు ఆటో డ్రైవర్.. అతడి నెల సంపాదన రూ. 10 వేలు దాటదు.. మరొకరు పోలీస్ డిపార్ట్ మెంట్ లో కీలక పోస్టులో ఉన్న వ్యక్తి.. లక్షన్నరకు పైగా జీతం.. పక్కపక్కనే ఉండే వీరి మధ్య ఇంటి స్థలానికి సంబంధించిన వివాదం నెలకొన్నది. సీఎంఓ, కలెక్టర్, మున్సిపాలిటీలకు ఫిర్యాదు చేస్తే ఆటో డ్రైవర్ కు చెందిన కొంత స్థలాన్ని పోలీస్ డిపార్ట్ మెంట్ కు చెందిన వ్యక్తి కబ్జా చేశాడని పురపాలక అధికారులు నిర్ధారించారు. అంతేకాకుండా సదరు డిపార్ట్ మెంట్ వ్యక్తి చేపడుతున్న నిర్మాణం నిబంధనలకు విరుద్ధమని తేల్చారు. పోలీస్ స్టేషన్ లో ఆ ఖాకీపై ఎఫ్ఐఆర్ కూడా నమోదు చేశారు. అయితే సదరు 'పోలీస్' ముందుగా జిల్లాలోని సివిల్ కోర్టు, ఆ తర్వాత హై కోర్టుల్లో కేసు వేశాడు. దీంతో ఆటో నడపనిదే రోజు గడవని సదరు డ్రైవర్ న్యాయం చేయాలని కోర్టులు, న్యాయవాదుల చుట్టూ తిరుగుతున్నాడు. లాయర్ల ఫీజు అతడికి తీవ్ర భారంగా మారింది. న్యాయం చేయాల్సిన పురపాలక అధికారులు కేవలం పేపర్ వర్క్ పూర్తి చేసి.. ఇప్పుడు కోర్టు కేసుల పేరుతో తప్పించుకుంటున్నారు. డబ్బులు ఖర్చు పెట్టనిదే న్యాయం పొందే పరిస్థితులు లేవని సదరు ఆటో డ్రైవర్ కు అర్థమైంది. ఆటో డ్రైవర్ ఆర్థిక పరిస్థితి గురించి పూర్తిస్థాయి అవగాహన ఉన్న సదరు 'పోలీస్' అతడి స్థలాన్ని ఆక్రమించి నిర్మాణం చేపడుతూనే ఉన్నాడు. కేసుల పేరుతో కోర్టులు, న్యాయవాదుల చుట్టూ తిరిగేలా.. లేకుంటే సదరు స్థలాన్ని విడిచిపెట్టేలా పరిస్థితి ఉత్పన్నం చేస్తున్నాడు. న్యాయస్థానాలు, న్యాయవాదులు, కేసుల గురించి సరైన అవగాహన లేని ఆటో డ్రైవర్.. న్యాయం కోసం ఇంకెంత ఖర్చు పెట్టాలోననే ఆవేదనలో ఉన్నాడు. ఇది ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ఓ ఘటన మాత్రమే. ఇలాంటి బాధితులు రాష్ట్రవ్యాప్తంగా లక్షల్లోనే ఉంటారు. భూములను కబ్జా చేసే భూ బకాసురులను ఎదుర్కోలేక.. డబ్బు, అధికార మదంతో విర్రవీగే వారిని తట్టుకోలేక న్యాయాన్ని మరిచిపోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. రోజు వారి కూలి పోతుందని సమయం తీయలేక, పేదరికంతో డబ్బులు ఖర్చుపెట్టలేక న్యాయస్థానాల్లో పోరాడ లేని స్థితి వచ్చింది. దీంతో నిరుపేదలు, నిస్సహా యులు, అభాగ్యులకు కోర్టుల్లో పోరాటం అంటే ఖరీదైన వ్యవహారంగా మారింది. సంవత్సరాల తరబడి సాగే విచారణలు, కోర్టు ఫీజు లు ఇలా అనేక అంశాలు మోయలేని భారంగా మారు తున్నాయి. ఇంత ఖర్చును భరించి న్యాయం పొందాలంటే నిరుపేదలు, సామాన్యులతో సాధ్యం కావడం లేదు.

**ఫిరోజ్‌ఖాన్**
**సీనియర్ ఫ్రీలాన్స్ జర్నలిస్ట్,**
**9640466464**

**ప్రధాన నగరాల్లో ఫీజులు లక్షల్లోనే..**

అందరూ సమానమని, అందరికీ న్యాయం పొందే ప్రాథమిక హక్కు ఉందని భారత రాజ్యాంగంలో స్పష్టంగా ఉన్నది. అయితే ఆర్థిక అసమానతలు, కులవివక్ష, పేదరికం, నిరక్షరాస్యత, అధిక జనాభా, నిరుద్యోగ సమస్యల కారణంగా పేదలకు న్యాయం సత్వరం అందడం లేదని చరిత్ర చెబుతున్న వాస్తవం. కోర్టుల్లో విచారణకు దేశంలోని ప్రధాన నగరాల్లో న్యాయవాదులకు లక్షల రూపాయల ఫీజులు చెల్లించాల్సి వస్తున్నది. ప్రముఖ లాయర్లు రూ. 10 లక్షల నుంచి రూ. 20 లక్షల వరకు ఫీజు వసూలు చేస్తున్నారని గతంలో కేంద్ర న్యాయశాఖ మంత్రిగా పని చేసిన కిరణ్ రిజిజు అభిప్రాయపడ్డారు. ఈ ఫీజును సామాన్య ప్రజలు, పేదలు ఎలా చెల్లించగలుగుతారని ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై రిటైర్డ్ జస్టిస్ ఎన్వీ రమణ ఓ ప్రోగ్రామ్ లో స్పందించారు. లాయర్లకు కొత్త కంపెనీలు అవకాశాలు కల్పిస్తున్నాయని, లా కంపెనీలు రావడం వల్ల యువకులు ఈ ప్రొఫెషన్‌లోకి వస్తున్నారని అన్నారు. కానీ దీని వల్ల సామాన్యులకు న్యాయం దూరం అవుతోందని, వాళ్లు ఆ కార్పొరేట్ ఫీజులు భరించలేరని పేర్కొన్నారు.

**'ఉచితం'పై మరింత ప్రచారం అవసరం..**

లాయర్‌ను పెట్టుకునే ఆర్థిక స్తోమత లేని వారికి ప్రభుత్వమే ఉచితంగా న్యాయ సహాయం అందిస్తుంది. దీని కోసం జాతీయ న్యాయ సేవాధికార సంస్థ పని చేస్తుంది. అయితే దీనిపై సామాన్య ప్రజలకు పూర్తిస్థాయి అవగాహన ఉండడం లేదు. పరిమితి లోపు వార్షికాదాయం ఉన్న వారు ఈ సంస్థ ద్వారా కిందిస్థాయి కోర్టు నుంచీ సుప్రీం కోర్టు వరకు తమ కేసులు వాదించుకోవడానికి ఉచితంగా న్యాయ సహాయం పొందే వీలుంది. మహిళలు తమ వార్షికాదాయంతో సంబంధం లేకుండా ఎవరైనా సరే ఉచితంగా న్యాయ సేవలు పొందవచ్చు. ఇక్కడ దరఖాస్తు చేసుకుంటే.. అన్ని పరిశీలించాక.. సంస్థ కేసును వాదించడానికి ఒక లాయర్ ను నియమిస్తుంది కోర్టు ఫీజులు, సాక్ష్యులకు సంబంధించిన వ్యయాలు, ఆ కేసుకు సంబంధించి మరే ఇతరత్రా సమంజసమైన ఖర్చులు భరిస్తుంది. అప్పీలు మెమో, అభ్యర్థనలు, కేసుకు సంబంధించిన డాక్యుమెంట్ల అనువాదం, అచ్చువేయడం తదితర పనులకు సాయం చేస్తుంది.



# నైపుణ్య యువతే యువభారత భవిత



నేటి బాలలే రేపటి పౌరులు. నేటి నైపుణ్య యువతే రేపటి భవిత. ప్రపంచంలో సుస్థిరాభివృద్ధి వెలుగులు విరజిమ్మాల్సిన బాధ్యత యువతదే. సృజన, విలక్షణ ఆలోచనలతో కూడిన విజ్ఞాన యువశక్తితో డిజిటల్ యుగపు మానవాళి కృత్రిమ మేధ ఇంధనంగా మరో ప్రపంచాన్ని చూడనున్నది. ప్రస్తుతం నెలకొన్న పేదరికం, ఆర్థిక సామాజిక అసమానతలు, నిరక్షరాస్యత, జనాభా విస్ఫోటనం, ప్రజారోగ్య సంక్షోభం, ప్రపంచ అశాంతి లాంటి తీవ్ర సమస్యలతో సతమతమవుతున్న ఆధునిక ప్రపంచాన్ని నేటి యువతీయువకులు శాస్త్రసాంకేతిక నైపుణ్యాలను రెక్కలుగా చేసుకొని, సన్మార్గంలో వాయువేగంతో దూసుకుపోతూ సమాజానికి నవ్య ఊపిరులు ఊదడానికి సన్నద్ధం కావాలని ఐరాస భావిస్తున్నది. యువతలో కర్తవ్యాన్ని జాగృత పరిచి, భాధ్యతలను అవగాహన పరిచి, రేపటి సుఖమయ జీవితాలకు గొడుగులు పట్టి, ప్రపంచ మానవాళికి కొత్త దారులు చూపుతూ సారథ్యం వహించేలా తయారు చేయడానికి ఐరాస సర్వసభ్య సమావేశం 1999లో తీసుకున్న తీర్మానం ప్రకారం ప్రతి ఏట 12 ఆగష్టు రోజున "అంతర్జాతీయ యువజన దినోత్సవం(ఇంటర్నేషనల్ యూత్ డే)" ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా మారింది.

**అంతర్జాతీయ యువజన దినం-2024 నినాదం:** ప్రపంచం నేడు పర్యావరణ సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నది. ప్రతికూల వాతావరణ మార్పులు, అకారణ ఆధిపత్య అవాంఛనీయ కాంక్షలతో భీకర యుద్ధాలు, విపత్తులు, కాలుష్య భూతాలు లాంటి భయానక భవిష్యత్తు హెచ్చరికల నడుమ రేపటి ఆరోగ్య ధరణికి గొడుగులు పట్టడం నేడు తక్షణావసరంగా మారిందని యువత గమనించాలి. పర్యావరణహిత సుస్థిరాభివృద్ధి మార్గంలో నడవవలసిన సమయం ఆసన్నమైందని గమనించిన ఐరాస నేడు "గ్రీన్ డెవలప్‌మెంట్" నినాదం జపిస్తున్నది. ఈ నేపథ్యంలో అంతర్జాత యువజన దినం - 2024 నినాదంగా "సుస్థిరాభివృద్ధి సాధనలో యువత డిజిటల్ మార్గాలు (యూత్ డిజిటల్ పాత్‌వేస్ ఫర్ సస్టేనబుల్ డెవలప్‌మెంట్)" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం చేస్తున్నారు. ప్రపంచ శాంతి స్థాపనలో యువత శాంతి కిషోరాలుగా మారి ఉగ్రవాదం, తీవ్రవాదం, యుద్ధ వాతావరణాలను అర్థం చేసుకుంటూ భూమాత చుట్టు శాంతి కపోతాలు స్వేచ్ఛగా ఎగిరే విధంగా వాతావరణం కల్పించడానికి యువత కార్యోన్ముఖులు కావాలని ఐరాస భావిస్తున్నది.

**140 కోట్ల ప్రపంచ యువశక్తి:** ప్రపంచవ్యాప్తంగా 15 నుంచి 24 ఏండ్ల వయసున్న వ్యక్తులను యువతీయువకులుగా యునెస్కో నిర్వచించింది. ప్రపంచ జనాభాలో 16 - 17 శాతం, అనగా దాదాపు 1.4 బిలియన్లు, 86 శాతం యువత అభివృద్ధి చెందుతున్న దేశాల్లోనే ఉన్నది. 15 - 24 ఏండ్ల యువత భారత్‌లో 37.14 కోట్లకు పైగా, అనగా 27.3 శాతం జనాభా ఉన్నది. అధిక యువ జనాభా మన యువభారతం మనకు అమూల్య ఆస్తి అవుతున్నది. అంతర్జాల విప్లవంతో దేశ, ఖండ, ప్రాంత సరిహద్దులు సమసిపోయి, ప్రపంచమే కుగ్రామమై పోయిన నేటి ఆధునిక ఏఐ కాలంలో యువత ప్రపంచాన్ని చుట్టేస్తూ సుస్థిరాభివృద్ధిలో సింహభాగం తీసుకుంటున్నది. నేటి యువతలో అవసర నైపుణ్యాలను పెంచుతూ, విలువలు కలిగిన అంతర్జాతీయ స్థాయి విద్యను బోధిస్తూ, సమన్వయ భావనను జాగృత పరుస్తూ, మానవాళి సమస్యల పరిష్కారాల దిశగా ఆలోచనలు చేస్తూ, పర్యావరణ పరిరక్షణ యజ్ఞంలో పాలుపంచుకుంటూ, విజేతను ప్రోత్సహిస్తూ, సృజనకు పునాదులు వేస్తూ, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా తయారు చేస్తూ, ఉన్నత వ్యక్తిత్వం కలిగిన పరిపూర్ణ పౌరులుగా తయారు చేయడానికి ప్రపంచ దేశాలు ప్రాధాన్యం ఇవ్వాలి. హరిత అభివృద్ధికి సంబంధించిన పరిజ్ఞానం, అంతర్జాతీయ స్థాయిలో మానవీయ విలువల వికాసం, భాద్యతల పట్ల అంకితభావం, సమాజం పట్ల సదాలోచనలు ప్రస్తుత యువతలో జనించే విధంగా విద్యా బోధనలు కొనసాగాలి. 'స్కిల్స్ ఫర్ ఫ్యూచర్', 'స్కిల్స్ ఫర్ గ్రీన్ జాబ్స్', 'స్కిల్స్ ఫర్ సస్టేనబుల్ డెవలప్‌మెంట్' లాంటి నూతన భావనల పట్ల సంపూర్ణ అవగాహన కలిగించాలి, కలిగి ఉండాలి. పరిపూర్ణ వ్యక్తిత్వ వికాసం, శాస్త్ర సాంకేతిక నైపుణ్యాలను అందించడం, ఉన్నత విద్యలో నిష్ణాతులుగా మార్చడం నేటి విద్యాసంస్థల కనీస బాధ్యత అని తెలుసుకోవాలి. పర్యావరణ పరిరక్షణకు తరగని పునరుత్పాదక ప్రత్యామ్నాయ ఇంధనాల వినియోగం, శిలాజ ఇంధనాల వాడకాన్ని తగ్గిస్తూ, జీరో కార్బన్ ఉద్గార స్థాయికి చేరడానికి ముమ్మర ప్రయత్నాలను చేయడం నేటి యువత కర్తవ్యంగా తీసుకోవాలి.

**యువతలో గ్రీన్ స్కిల్స్ సాధన:** పునరుత్పాదక శక్తి వనరులను అభివృద్ధి చేయడానికి కావలసిన విజ్ఞానం, సామర్థ్యం, దృక్పథం, గ్రీన్ విలువలు కలిగిన యువతను సన్నద్ధం చేయడం తక్షణమే జరగాలి. కార్చిచ్చులు, కరువులు, వడగాలులు, తీవ్ర అకాల వర్ష వరదలు, వ్యవసాయ ఉత్పత్తుల దిగుబడి తగ్గడం లాంటి సమస్యలను అధిగమించడానికి ప్రతి 10 మంది ప్రపంచ యువతలో 7గురు హరిత అభివృద్ధి దిశగా ప్రయాణించడం జరగాలి. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక సంబంధ అవకాశాలను అర్థం చేసుకుంటూ యువత జాగ్రత్తగా అడుగులు వేయాలి. 2030 నాటికి వాతావరణ మార్పుల కారణంగా 40 శాతం ఉద్యోగ ఉపాధులు కోల్పోయే ప్రమాదం ఉందని, గ్రీన్ స్కిల్స్ విభాగంలో 8.4 మిలియన్ల ఉద్యోగాలు ఎదురు చూస్తున్నాయని తెలుసుకోవాలి. గ్రీన్ జాబ్స్ పెరిగితే ఇతర అనుబంధ రంగాల్లో కూడా ఉద్యోగాలు పెరగడం జరుగుతుందని నమ్మాలి. నేడు గ్రీన్ స్కిల్స్ డిమాండ్ కన్న సప్లై తక్కువగా ఉన్నది. దాదాపు 60 శాతం యువత గ్రీన్ ఎకానమీకి కావలసిన నైపుణ్యాలకు దూరంగా ఉన్నారు. గత ఏడాది యువతలో గ్రీన్ టాలెంట్ 12 శాతం పెరగడం గమనించారు. దాదాపు 67 శాతం యువతలో డిజిటల్ నైపుణ్యాల స్థాయి తక్కువ ఉందని, 2015-21 మధ్య 66 శాతం గ్రీన్ జాబ్స్ పెరిగాయని, 19 మిలియన్ల గ్రీన్ ఉద్యోగుల్లో 6 మిలియన్లు మాత్రమే మహిళలు ఉన్నట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. నేడు గ్రీన్ ఎనర్జీని సమర్థవంతంగా బోధించే విశ్వవిద్యాలయాలు లేకపోవడం విచారకరమని, హరిత విజ్ఞానంతో సాధించే అభివృద్ధి మాత్రమే ఆమోదయోగ్యమైనదిగా గుర్తించబడే రోజులు సమీప భవిష్యత్తులో రానున్నాయని తెలుసుకోవాలి. డిజిటల్ యుగంలో మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాల దుర్వినియోగం మరో కృత్రిమ విపత్తుగా మారక ముందే యువత మత్తును చిత్తు చేస్తూ ఉజ్వల భవితకు గట్టి పునాదులు వేసుకోవాలి. నేటి యువభారతం రేపటి సంపన్న నైపుణ్య భారతంగా ప్రపంచానికి దారిదీపం కావాలి.

**(రేపు అంతర్జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా)**



**డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి**
**9949700037**

# సీఎం సహాయనిధి పేదలకు వరం

## ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**శంషాబాద్, ఆగష్టు 10 (జనంసాక్షి)**
శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డులకు సంబంధించి లబ్ధిదారులకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ నివాసంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను శనివారం శంషాబాద్ మున్సిపల్ చైర్మెన్ సుస్మారెడ్డితో కలిసి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ లబ్ధిదారులకు అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదలకు అనారోగ్య సమస్యలు ఉన్న ప్రతి ఒక్కరికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేయడం పేదలకు సంజీవని లాంటిది అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెంకటేష్ గౌడ్, కౌన్సిలర్లు జాంగిర్ ఖాన్, చెన్నం అశోక్, కో ఆప్షన్ సభ్యులు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలి

- పార్కుల అభివృద్ధికి చర్యలు తీసుకోండి
- వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయండి
- వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**వికారాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 10 (జనం సాక్షి):**
నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. శనివారం వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ పరిధిలోని 14వ వార్డు, 23 వ వార్డు లలో గల పార్కులలో మున్సిపల్ చైర్మన్ మంజుల రమేష్ లతో కలిసి మొక్కలు నాటి నీళ్లు పోశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మానవ మనుగడకు మొక్కలే ఆధారమని, సకాలంలో వర్షాలు కురిసేందుకు చెట్లు దోహద పడతాయని,పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని అన్నారు.పార్కుల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మున్సిపల్ పార్కుల అభివృద్ధితో పాటు ప్రజలకు ఉపయోగ పడే వాకింగ్ ట్రాక్‌లను ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా కమిషనర్ ను కలెక్టర్ ఆదేశించారు. పార్కుల్లో యోగ బెడ్స్ ను, పిల్లలు ఆడుకునేందుకు వీలుగా వివిధ పరికరాలను ఏర్పాటు చేయాలనీ కలెక్టర్ తెలిపారు. వార్డులవారీగా పారిశుద్ధ కార్యక్రమాలను చేపట్టి పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. 23వ వార్డు చిన్నారులతో పార్క్‌లో మీకు ఎలాంటి ఆట వస్తువులు కావాలని పిల్లలతో ముచ్చటించారు. మున్సిపల్ సిబ్బంది మరియు డిఆర్‌డిఎ, ఆర్ పి లతో మాట్లాడి వారికి ఉన్న సమస్య లను వివరాలు అడిగి తెలుసు కున్నారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్, కమిషనర్ జాకీర్ అహ్మద్, మున్సిపల్ కౌన్సిలర్లు, రామస్వామి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బెనిఫిట్‌ను కాజేసిన బేనిషాన్ కంపెనీ

- 8.30 లక్షలు చెల్లింపులో కాలయాపన
- సర్ఫ్ రాష్ట్ర సీఈఓ కు ఫిర్యాదు చేసిన అనంతగిరి రైతు ఉత్పత్తి దారుల సంస్థ
- లాబాల్లో ఉన్నాం..పెట్టుబడికి డబ్బులు లేవు
- సంస్థ చైర్ పర్సన్ పులి అశ్విని

**వికారాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 10 (జనం సాక్షి):**
అనంతగిరి రైతు ఉత్పత్తిదారుల సంస్థ లాభాల బాటలో సాగుతుందని. తమ సంస్థతో ఉత్పత్తులు కొనుగోలు కోసం ఒప్పందం చేసుకున్న బేనిషాన్ కంపెనీ తమ బెనిఫిట్స్‌కు కన్నం వేసిందని అనంతగిరి రైతు ఉత్పత్తిదారుల సంస్థ మోమిన్ పెట్ చైర్ పర్సన్ పులి అశ్విని సీఈవో నాగయ్య మేనేజర్ జనం సాక్షికి తెలియజేశారు. దివాలా తీసిన అనంతగిరి రైతు ఉత్పత్తిదారుల సంస్థ అనే శీర్షిక పత్రికలో వెలువడిన విషయం పాఠకులకు విధితమే. ఈ విషయమై వారు వివరణ ఇచ్చారు 2019 సంవత్సరం సెప్టెంబర్ నెలలో తమ సంస్థను ప్రారంభించామని అప్పట్లో బెనిషాన్ కంపెనీతో ఒప్పందం కుదిరించుకొని రైతు ఉత్పత్తులను కొనుగోలు చేసి లావాదేవీలు నిర్వహించినట్లు చెప్పారు ఈ కంపెనీతో1.32 కోట్ల లావాదేవీలు జరిగాయని తమ సంస్థకు కమిషన్ మరియు రైతుల పేమెంట్ కింద8.30 లక్షల రూపాయలు బకాయి పడిందని అన్నారు. కంపెనీ ఒప్పందం ప్రకారం మార్చి 2 మార్చ్ లావాదేవీల చెల్లింపులు జరగవలసి ఉందని. ఒకవేళ అనివర్యా కారణం ఏదైనా ఉంటే రెండేళ్లలోపు లావాదేవీల కమిషన్ చెల్లింపులు పూర్తి చేయవలసి ఉంటుందని అన్నారు. కానీ లావాదేవీలు జరిపి దాదాపు ఐదు సంవత్సరాలు కావస్తున్న తమ సంస్థకు రావలసిన కమిషన్ సొమ్ము చెల్లించలేదని తెలియజేశారు. అప్పట్లో సెల్ఫ్ సంస్థ తమ సంస్థకు 77 లక్షలు మంజూరు చేసిందని దానితో వాహనాలు కొనుగోలు చేసి మిగతా సొమ్ముతో రైతు ఉత్పత్తులను కొనుగోలు చేసే కంపెనీతో లావాదేవులు నిర్వహించినట్లు తెలియజేశారు. ఈ కంపెనీ కాకుండా నాపే ర్డ్ సంస్థ తో ఒప్పందం కుదిరించుకొని 46 లక్షల కందుల కొనుగోలు లావాదేవీలు నిర్వహించామని లేబర్ చార్జీలు కమిషన్ రవాణా ఖర్చు కింద ఆ సంస్థ తమ సంస్థకు 1.22 లక్షలు చెల్లించవలసి ఉందని తెలియజేస్తారు దాదాపు పది లక్షల రూపాయలు రెండు కంపెనీల దగ్గర ఉండిపోయాయని అన్నారు. ఈ డబ్బులు తమ సంస్థకు చెల్లించాలని అనేకసార్లు



రాతపూర్వకంగా ఫిర్యాదు చేసిన వారు పట్టించుకోవడంలేదని అన్నారు. బే నిషాన్ కంపెనీ తీరుపై రాష్ట్ర సర్ఫ్ సీఈఓ కు రాతపూర్వకంగా ఫిర్యాదు చేసామని చర్యలు తీసుకొని తమ సంస్థకు డబ్బులు అందే విధంగా చూడాలని కమిటీ కోరినట్లు తెలియజేశారు మర్పల్లి నవాబుపేట్ వికారాబాద్ మోమిన్ పేట మండలాలలో రైతుల నుంచి పంటలను కొనుగోలు చేసి సంస్థను లాభాల బాటలో నడిపించాలని తమ కమిటీ ప్రయత్నిస్తుందని అన్నారు. తమ సంస్థలో ఇప్పటివరకు 1300 మంది రైతులు సభ్యత్వం కలిగి ఉన్నారని దీనిని 3 వేలకు పెంచి రైతులకు గిట్టుబాటు ధర కల్పించి వారిని ఆర్థికంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంగా పనిచేస్తున్నామని వివరించారు దళారుల జోక్యం లేకుండా రైతుల దగ్గర తామే ధాన్యం కొనుగోలు చేసి వారి ఖాతాల్లో సకాలంలో డబ్బులు చెల్లించే విధంగా చర్యలు తీసుకున్నామని అన్నారు. తమ సంస్థకు కంపెనీ బాకీపడిన సంస్థ నుంచి కొంత మేరకు రైతులకు పేమెంట్ చెల్లించినట్లు తెలియజేశారు. కంపెనీల నుంచి రావలసిన బకాయాలను తమ సంస్థకు చెల్లించే విధంగా ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

# మల్లారెడ్డి అగ్రికల్చర్ యూనివర్సిటీలో ఉద్రిక్తత



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 10 (జనం సాక్షి)**
మేడ్చల్ అసెంబ్లీ శాసనసభ్యుడు, మల్లారెడ్డి విద్యాసంస్థల అధినేత ఎమ్మెల్యే మల్లారెడ్డి అగ్రికల్చర్ యూనివర్సిటీలో శనివారం తీవ్ర ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. ఈనెల 8వ తేదీన అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన విద్యార్థి అరుణ్ సంఘటనపై విచారణ జరిపించాలని విద్యార్థి సంఘాలు కాలేజీ ఆవరణలో పెద్ద ఎత్తున ధర్నాకు దిగారు. ఎన్ఎస్‌యుఐ, ఏబీవీపీ, ఎస్ఎఫ్ఐ తదితర విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నాయకులు ,విద్యార్థులు పెద్ద ఎత్తున కాలేజీ లోకి ప్రవేశించి తరగతి గదులను మూయించారు. మృతుడి బంధువులు కాలేజీలోని ఫర్నిచర్ ను ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ ఈనెల 8న జరిగిన సంఘటనపై వెంటనే యూనివర్సిటీ యాజమాన్యం స్పందించాలని వారు డిమాండ్ చేశారు. విద్యార్థి తల్లిదండ్రుల మనోవేదనను కాలేజీ యాజమాన్యం పట్టించుకోవడంలేదని వారు ఆరోపించారు. మృతుడి కుటుంబానికి న్యాయం జరగాలని వారు డిమాండ్ చేశారు. సంఘటన స్థలానికి చేరుకున్న పేట్ బషీరాబాద్ పోలీసులు. మల్లారెడ్డి అగ్రికల్చర్ యూనివర్సిటీలో విద్యార్థుల ఆందోళన తెలుసుకుని సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని చక్కదిద్దారు. ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు.

# మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు 10 వేల వేతనం ఇవ్వాలి



- ఆగస్టు 13, 21న మహాధర్నాను జయప్రదం చేయండి
- సీఐటీయూ నాయకులు కె.ఉన్నికృష్ణ

**కాప్రా, ఆగస్టు 10 (జనంసాక్షి)**
తెలంగాణ మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఆగస్టు 13, 21న చేపట్టిన మహాధర్నాలను జయప్రదం చేయాలని తెలంగాణ మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర కోశాధికారి కె.ఉన్నికృష్ణ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మధ్యాహ్న భోజన పథకం నిర్వహణను హరే రామ హరే కృష్ణ సంస్థ కు అప్పగించాలనే రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, కాంగ్రెస్ పార్టీ తమ అసెంబ్లీ ఎన్నికల సమయంలోని మ్యానిఫెస్టోలో పొందుపరిచిన మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు 10వేల వేతనం చెల్లిస్తామన్న హామీని వెంటనే అమలులోకి తీసుకురావాలనీ, పెండింగ్ వేతనాలు బిల్లులు, చెల్లించి ఇతర సమస్యలు.సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటి పిలుపు మేరకు ఆగస్టు 13న మండల కేంద్రాలలో ధర్నాలు, ఆగస్టు 21న హైదారాబాద్ రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ కార్యాలయం ఎదుట జరిగే ధర్నాలను మధ్యాహ్న భోజన పథకం కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.



# నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు

## వాహనదారులను హెచ్చరించిన ఎస్పీ

**వనపర్తి ఆగష్టు 10 (జనంసాక్షి)**
వనపర్తి జిల్లా పరిధిలో బైక్ లు తదితల వాహనాదారులు నిబంధనలన అతిక్రమిస్తున్నారని అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ ఫొటో వనపర్తి ఎస్పీ రావుల గిరిధర్ శనివారం హెచ్చరించారు. ఈ మేరకు ఆయన ప్రకటన విడుదల చేశారు. గత కొంత కాలంగా వివిధ రూపాలలో చెప్పినా కూడా ఎవ్వరూ కూడా ట్రాఫిక్ నిబంధనలు పాటించడం లేదని, ద్విచక్ర వాహనాలకు నెంబర్ ప్లేట్ లేకుండా తిరుగుతున్నారని, మైనర్ బాలలకు వాహనాలను ఇస్తున్నారని, ట్రిపుల్ రైడింగ్, అతివేగంగా అజాగ్రత్తగా వెళ్ళడం, రోడ్లపైనే ఎక్కడ పడితే అక్కడ వాహనాలను నిలిపి సామాన్య ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు గురి చేస్తున్నారని పేర్కొన్నారు. కనీస అవగాహన లేకుండా వాహనాలను నడిపి రొడ్డు ప్రమాదాలకు గురవుతున్నారని పేర్కొన్నారు. లైసెన్స్ లేకుండా, నెంబర్ ప్లేట్ లేకుండా, ట్రిపుల్ రైడింగ్, మొబైల్ రైడింగ్, అతివేగంగా అజాగ్రత్తగా నడపడం వంటి నేరాలు ఎవరు చేసినా అటువంటి వారు చట్టాన్ని అతిక్రమించి నట్లుగా భావించి కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, నెంబర్ ప్లేట్ లేని బండ్లను సీజ్ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. కావున విజ్ఞప్తి చట్టాలను గౌరవించి అందరూ చట్టం పరిధిలో గౌరవంగా జీవించాలని కోరుకుంటున్నామని హితవు పలికారు.

# పిచ్చికుక్క దాడిలో ఐదుగురికి గాయాలు



**ఇబ్రహీంపట్నం,ఆగష్టు10(జనం సాక్షి)**
పిచ్చి కుక్క దాడి చేసి ఐదుగురిని గాయపరిచిన సంఘటన శనివారం యాచారం మండల కేంద్రంలో చోటుచేసు కుంది. ఎల్లమ్మ గుడి కాలనీలో నివసించే లోకేష్, ఎంజి లీనా, లడ్డు, ముగ్గురు చిన్నారులను చేతులకు కాళ్లకు పిచ్చికుక్క తీవ్ర గాయాలు చేసింది. మేడిపల్లి గ్రామానికి చెందిన వికలాంగుడైన నరసింహచారిని వెంబడించి పిచ్చికుక్క దాడి చేయడంతో తీవ్రంగా గాయపడ్డాడు. ఇంటి ముందు కల్లాపి చల్లుతున్న స్వాతి అనే మహిళలను స్వల్పంగా గాయం చేసింది. వీరందరినీ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వైద్యులు లేరని కిందిస్థాయి సిబ్బంది నామమాత్రపు సేవలు అందించారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 24 వైద్యులు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని కోరుతున్నారు.

# రైతు రుణమాఫీపై ఎమ్మెల్సీకి ఎమ్మెల్యేకు వినతి

**మానవపాడు, ఆగస్టు 10 (జనం సాక్షి)**
జోగులాంబ గద్వాల జిల్లా,మానవ-పాడు మండలంలోని శనివారం కొరివిపాడు, మెన్నిపాడు, బొంకూర్, మానవపాడు మరియు ఇదే మండలంలోని వివిధ గ్రామాల్లోని రైతులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, కర్నూలు జిల్లాలో గల ఐసిఐసి బ్యాంకు పంచలింగాల శాఖ,యాక్సిస్ బ్యాంక్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు నందు రైతులు వ్యవసాయ ఋణాలు తీసుకోవడం జరిగినది. మాకు భూమి నివాసం,రేషన్ కార్డు,ఆధార్ కార్డు అన్నియూ గ్రామంలో ఉన్నాయి. గత ప్రభుత్వం నందు ఈ బ్యాంకు నందు ఉన్న వ్యవసాయ ఋణాలు మాఫీ చేయడం జరిగినది.మా పై దయ ఉంచి ఈ ప్రభుత్వం యందు ఋణాలు మాఫీ చేయాలని కోరారు. దీనికి ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి, అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు సానుకూలంగా స్పందించారు. ముఖ్యమంత్రి దృష్టికి సమస్యను తీసుకుని వెళ్లి రైతులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

# అభివృద్ధి పేరుతో భూములు లాక్కుంటే సహించం

- ఈనెల 13న కొడంగల్‌లో భూ సదస్సు
- భారీగా సీలింగ్ భూములు ఉండగా రైతుల భూములు ఎందుకు..?
- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బుగ్గప్ప



**వికారాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 10 (జనంసాక్షి)**
వికారాబాద్ జిల్లా పరిధిలోని వివిధ మండలంలో అభివృద్ధి పేరుతో రైతులు,పేదల భూములు లాక్కోవడాన్ని వెంటనే ఆపాలని,ధరణి పోర్టల్‌తో బాధపడుతున్న రైతులు పేదల భూ సమస్యలు పరిష్కరించాలని వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కొడంగల్ పట్టణంలో రెడ్డి బసిరెడ్డి ఫంక్షన్ హాల్ లో 2024 ఆగష్టు13 న నిర్వహించబోయే జిల్లా భూ సదస్సులు జయప్రదం చెయ్యాలని నేడు వికారాబాద్ పట్టణంలోని అమరవీరుల స్థూపం దగ్గర జిల్లా భూ సదస్సు కరపత్రం విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు యు. బుగ్గప్ప, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్. మహిపాల్ మాట్లాడుతూ...వికారాబాద్ జిల్లా పరిధిలోని వివిధ మండలాల్లో అభివృద్ధి పేరుతో మరియు ఫార్మ కంపెనీ పేరుతో హకింపేట్-505, పోలేపల్లి-130ఎకరాలు, లగచర్ల, పులిచర్ల లలో తాండ, రోటిబండా తాండలో 643ఎకరాలు మొత్తం 1274 ఎకరాలు సేకరించడానికి ఇప్పటికే నోటిఫికేషన్ ప్రభుత్వం జారీ చేయడం జరిగింది. రైతులు,పేదల సమ్మతి లేకుండా బలవంతంగా భూ సేకరణ చేస్తే ఊరుకునేది లేదు అని సంఘం నాయకులు ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరిగింది. గత ప్రభుత్వాలు ఈలాంటి రైతు,ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబించడం వలనే ఈరోజు ప్రజలు గత ప్రభుత్వాన్ని పాతాళానికి తొక్కినారు అని గుర్తు చేశారు. అలాంటి ప్రజ,రైతు,వ్యతిరేక విధానాలు ఇప్పటి ప్రభుత్వము కూడా అవలంభిస్తుంది. ప్రజలు మరోసారి ఈ ప్రభుత్వం గురించి ఆలోచించాలని అన్నారు. కొడంగల్ నియోజకవర్గంలో 1154 ఎకరాల ప్రభుత్వ సీలింగ్ భూమి అన్యక్రాంతమైంది. కానీ అధికార యంత్రాంగం అట్టి భూముల జోలికి పోకుండా పేదల,సన్నకారు,చిన్న కారు రైతులకు అన్యాయం చేస్తున్నారు.దాంతో పాటు అనేక సంవత్సరాలుగా ప్రభుత్వ అసైన్డ్ భూములలో సాగులో ఉన్న పల్మద్ది, మదనపల్లి ,కొట్టం గుట్ట, జైదు పల్లి, ఏన్క తల, కేసారం గురుడొట్ల ఇతర గ్రామాల్లో సాగుదారులకు పట్టా పాస్ బుక్ లో ఇవ్వాలి. ధరణి పోర్టల్ వల్ల ఏర్పడిన భూ సమస్యలు వెంటనే పరిష్కరించాలని సదస్సు నిర్వహించడం జరుగుతుంది. భవిష్యత్తులో పేదల భూ సమస్యల పరిష్కారం కొరకు ప్రణాళిక రూపొందించి పోరాటాలకు సన్నదం కావడానికి ప్రణాళిక రూపొందిస్తామని అన్నారు. పోస్టర్ విడుదల ఈ కార్యక్రమంలో భూ బాధితులు నాయకులు, గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీను నాయక్, ఎస్ఎఫ్ఐ ముత్యం, రాజు, బందాయ్య రాములు, గౌస్ పాషా, ముస్తప్ప తదితరులు పాల్గొన్నారు.



# 6వ వార్డులో రూ.12 లక్షలతో సిసి రోడ్డు పనులు

## కౌన్సిలర్ పత్తి శ్రీకాంత్ రావు

**రాజేంద్రనగర్,ఆగస్టు10(జనంసాక్షి)**
ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నానని 6వ వార్డు కౌన్సిలర్ పత్తి శ్రీకాంత్ రావు పేర్కొన్నారు. శనివారం 6వ వార్డులోని ఎస్సీ కాలనీలో రూ. 12 లక్షలతో సీసీ రోడ్డు పనులను ఆయన జరిపించారు ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ దశాబ్దాల నుండి అభివృద్ధికి నోచుకోని సిసి రోడ్డు పనులు నేను పూర్తి చేస్తున్నామన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తిన నేరుగా తన దృష్టికి తీసుకువస్తే అట్టి సమస్యకు పరిష్కారం చూపుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, బస్తీ వాసులు పాల్గొన్నారు.

# పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి



## కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్

**కూకట్ పల్లి ఆగష్టు10(జనంసాక్షి):**
అభివృద్ధి పనుల్లో నాణ్యత లోపాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని నాణ్యత ప్రమాణాలను విధిగా పాటించాలని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ అధికారులను హెచ్చరించారు. నియోజకవర్గ పరిధిలోని ఫతేనగర్ డివిజన్ ఇందిరా గాంధీ పురం దగ్గర్లో రూ 60 లక్షలతో నూతనంగా నిర్మితమవుతున్న సిమెంట్ రోడ్డు పనులను అయన శనివారం పరిశీలించారు. డివిజన్ అధ్యక్షుడు స్థానిక నాయకులు ఈ రహదారి నిర్మాణంలో నాణ్యత లోపంతో జరుగుతుందని రమేష్ కు ఫిర్యాదు చేయడంతో ఆయన కాంగ్రెస్ నాయకులతో కలిసి పరిశీలించారు. అక్కడి నుండే ఈ ఈ శ్రీనివాస్, డి ఈ ఆనంద్, ఏఈ పవన్ లతో ఫోన్లో మాట్లాడి రహదారి నిర్మాణ నాణ్యత పై ప్రశ్నించారు. దీనిపై క్వాలిటీ కంట్రోల్ సర్టిఫికెట్ తమకు అందజేయాల్సిందిగా సూచించారు. బస్తిలోని మంచినీటి సమస్యపై స్థానికులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాలానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మధు గౌడ్ గృహప్రవేశానికి వెళ్లి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అంతకంటే ముందు కాంగ్రెస్ నాయకుడు సాధు ప్రతాపరెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. నాయకులు మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య నాగిరెడ్డి రమేష్ బాకీ వరహాలస్వామి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో కియా షోరూంలకు ఆదరణ

- సౌత్ హెడ్ డీలర్ డెవలప్మెంట్ అమిత్ మిశ్రా
- 9వ కియా షోరూమ్ కుషాయిగూడలో
- ఆటోమోటివ్ కియా గ్రూప్ సీఈవో చెన్నకేశవ



**కాప్రా, ఆగస్టు 10 (జనంసాక్షి)**
ఆటోమొబైల్ రంగంలో తమ సేవలను మరింత వేగంగా విస్తరిస్తామని, తెలం గాణలో తమ కార్లకు విపరీ తంగా డిమాండ్ పెరుగుతుందని కియా సౌత్ హెడ్ డీలర్ డెవలప్మెంట్ అమిత్ మిశ్రా, ఆటోమోటివ్ కియా గ్రూప్ సీఈవో చెన్నకేశవ అన్నారు. తెలంగాణలో 9వ కియా షోరూమ్‌ను కుషాయిగూడలో శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కియా బ్రాండ్ ను మరింత విస్తరించాలనే లక్ష్యంతో ఉన్నామన్నారు. ఆధునిక సౌకర్యాలు, ప్రదర్శన స్థలంతో కస్టమర్లకు, మెరుగైన సేవలను అందిస్తామన్నారు. కాగా, షోరూం ప్రారంభ వేడుకల్లో టెస్ట్ డ్రైవ్లు, ఫైనాన్సింగ్, సర్వీస్ సౌకర్యాలు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు.

# వనపర్తి రాజా ప్రాసాదాన్ని కాపాడుకుంటాం

- అవగాహన లేని రోడ్ల నిర్మాణంతోనే బంగ్లాకు ముప్పు
- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**వనపర్తి, ఆగష్టు10 (జనంసాక్షి):**

ఎన్ని ఇబ్బందులు ఉన్న రాజప్రసాదన్ని కాపడుకుంటామని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. జిల్లాకే తల మాణికంగా రాజా గారి బంగ్లా, పాలిటెక్నిక్ కళాశాలలో ముందస్తు ఆలోచన, అవగాహన లేకుండా ఏర్పాటు చేసిన సిసి రోడ్లు ఇబ్బందిగా మారాయని, వాటి నిర్మాణంతో వర్షపు నీరు పూర్తిగా రాజమహల్ లోకి చేరి అందులోని నిర్మాణాలకు ముప్పు వాటిల్లేల ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం ఆయన రోడ్లు, భవనాల శాఖ అధికారులతో కలిసి రాజభవనాన్ని సందర్శించి పరిశీలించారు. రాజ భవనంలోకి నీరు రాకుండా ఉండేందుకు తగిన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే నీటిపారుదల శాఖ డ్యామ్ సేఫ్టీ అధికారి వనపర్తి వాస్తవ్యుడైన శ్రీనివాస్ రెడ్డి సహకారం తీసుకోవాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. ఇష్టానుసారంగా పనులు చేయకూడదని, హిస్టారికల్ ప్లేస్ లైన్ ఇలాంటి వాటిని కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరూ సహకారం అందించాలని ఎంఎల్ఏ సూచించారు. త్వరలోనే రాజ ప్రసాదానికి పూర్వపు కళ వచ్చేలా తీర్చిదిద్దుతామని అయన అన్నారు. పట్టణ,జిల్లా వాస్తవ్యులు, మేధావులు విజ్ఞులు, పెద్దలు సైతం హిస్టారికల్ ప్లేస్‌లను కాపాడుకునేందుకు తమ వంతుగా సహకరించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చీర్ల చందర్, మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రహదారులు ఛిద్రం

- అస్తవ్యస్తంగా మారిన ఇంద్రేశం ఐనోల్ శివనగర్ రోడ్లు
- ప్రమాదాలు జరుగుతున్న పట్టించుకోరా
- హెవీ లోడ్ వాహనాలను నియంత్రించాలి



**పటాన్ చేరు రూరల్ ఆగస్టు 10 (జనంసాక్షి)**

సంగారెడ్డి జిల్లా పటాన్ చేరు మండలం లోని ఇంద్రేశం నుండి దౌలతాబాద్ వెళ్లే రోడ్డు మధ్యలో రోడ్లు గుంతలు మాయంగా దర్శనమిస్తూ ప్రమాదాలకు నిలయంగా మారింది. వర్ష కాలములో వరుసగా వర్షాలు కురవడంతో రోడ్ల పరిస్థితి మరింత దారుణంగా తయారై వాహనదారులకు అడుగడుగునా ఓ గుంత దర్శనమిస్తోంది. ప్రజలు ఇంత ఇబ్బంది పడుతున్నా అధికారులు, పాలకుల్లో కొంచెం కూడా చలనం లేదని స్థానికులు మండిపడుతున్నారు. చుట్టూ ప్రక్కనున్న గ్రామాలల్లో క్రషర్ల నుండి ఓవర్ లోడ్ వాహనాలు నిరంతరం పటాన్ చేరు దౌలతాబాద్ మీదగా ప్రయాణం చేయడం వల్ల రోడ్లు గుంతల మయం అవుతున్నాయి. ఓవర్ లోడ్ అయిన భారీ వాహనాల రాకపోకలపట్ల రవాణా శాఖ అధికారులు కూడా చర్యలు తీసుకోక పోవడం గమనార్హం. ఓవర్ లోడ్లతో రోడ్లు దెబ్బతిన్నాయని సదరు గ్రామాల్లో ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా మండల ఉన్నతాధికారులు, పాలకులు స్పందించి క్షేత్రస్థాయిలో పరిశీలించి రహదారులను బాగు చేసి వాహనదారుల సమస్యలను తీర్చాలని ప్రజలు కోరుతున్నారు.



# చట్టాలను గౌరవిద్దాం-దేశభక్తిని చాటుదాం

## ప్రతి ఇంటిపై తిరంగా జండా రెపరెపలాడలి

### బిజెపి రాష్ట్ర నాయకులు బి.కొండయ్య, బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి

**కృష్ణ. ఆగస్టు 10 (జనం సాక్షి)**

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ ఇచ్చిన పిలుపు మేరకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా కృష్ణ మండలం హిందూపూర్ గ్రామంలో శనివారం జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి బీజేపీ రాష్ట్ర నాయకులు బి. కొండయ్య, బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి పూల మాల, వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలో జాతీయ భావాన్ని, దేశ భక్తిని పెంపిందించాలనే ఉద్దేశంతో ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపు మేరకు స్వాతంత్ర దినోత్సవ ఆగష్టు 15 నాడు ప్రతి ఇంటీ పై జాతీయ జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు. ప్రతి ఇంటిపై తిరంగా జండా రెపరెపలాడలి,చట్టాలను గౌరవిద్దాం- దేశభక్తిని చాటుదాం, అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఉట్కుర్ భాస్కర్, జిల్లా ఉపాధ్యక్షులు సోంశేఖర్ గౌడ్, జిల్లా కార్యదర్శి కల్లూరి నాగప్ప, బీజేవైఎ జిల్లా నాయకులు వావిల్లా రవికుమార్,మండల ప్రధాన కార్యదర్శులు నల్లే నర్సప్ప, దండు రాఘవేంద్ర, సీనియర్ నాయకులు పిట్టల చంద్రశేఖర్, స్థానిక నాయకులు మల్లారెడ్డి గౌడ, ప్యాట్ల సిద్దప్ప, గౌరీశంకర్, గురుపు మల్లేష్, హనమేష్ , కార్యకర్తలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు రిజర్వేషన్ ఫలాలు అందించిన మహనీయుడు పి. శివశంకర్

### బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎం. శ్రీనివాస్ సాగర్

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

బీసీలకు రిజర్వేషన్లు అందించడంలో ఆయన చేసిన కృషి అమోఘమని, నేడు అనుభవిస్తున్న ఫలాలు అందించిన గొప్ప మహనీయుడు పి.శివశంకర్ అని బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎం. శ్రీనివాస్ సాగర్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బీసీ సమాధి కార్యాలయంలో పి. శివశంకర్ జయంతి సందర్భంగా జిల్లాలోని కులసంఘాల ప్రతినిధులతో కలిసి శివశకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. స్వాతంత్రం వచ్చిన 20 సంవత్సరాలు గడిచిన రిజర్వేషన్ ఫలాలు అందకుండా నీలం సంజీవరెడ్డి లాంటి కరుడుగట్టిన రెడ్డి వర్గాలు అందరూ కలిసి బీసీల రిజర్వేషన్ ప్రక్రియను బీసీలకు చేరకుండా కుట్రలు పన్నడం వల్ల బీసీలు ఎన్నో అవకాశాలు కోల్పోయి అధోగతి పాలయ్యారని అన్నారు. చివరికి 1972 సంవత్సరం నుంచి రిజర్వేషన్లు అమలులోకి వచ్చి అనుభవిస్తున్న ఈ ఫలాలు శివశంకర్ కృషి అని ఈ సందర్భంగా శ్రీనివాస్ సాగర్ గుర్తు చేశారు . కేంద్ర స్థాయిలో కూడా మండల కమిషన్ ప్రక్రియను అమలు చేయడంలో శివశంకర్ పాత్ర అమోఘమని, మండల కమిషన్ చైర్మన్ గా వ్యవహరించిన బిపి. మండల్ ఉన్న కూడా జాతీయ స్థాయిలో బీసీ ముసాయిదా తీర్మానాలను తయారు చేయడంలో, అగ్రవర్ణాల కుట్రలతో వీగిపోకుండా శివశంకర్ చూపిన న్యాయ పరిపక్వతను ఉపయోగించి చేసిన కృషి మరువలేనిది అన్నారు .1993 నుంచి కేంద్ర ప్రభుత్వ సర్వీస్‌లో కూడా దేశవ్యాప్తంగా బీసీ రిజర్వేషన్లు అనుభవించడం లో కూడా శివశంకర్ పాత్రే కీలకమన్నారు. గతంలో ప్రధానమంత్రి ఇందిరా గాంధీ తర్వాత భారతదేశానికి ఎవరు ఆ హెూదాలో సరితూగగలరన్న మీమాంస దేశవ్యాప్తంగా ఏర్పడినప్పుడు జాతీయ, అంతర్జాతీయ పత్రికలన్నీ కూడా భారతదేశంలో ఇందిరాగాంధీ తర్వాత పి. శివశంకర్ ఒక్కడే దేశానికి ప్రధానమంత్రి అర్హత కలిగిన వ్యక్తిని ముక్తకంఠంతో ఘోషించాయన్నారు . ఇప్పుడున్న రేడ్లందరూ నీలం సంజీవరెడ్డి వారసులేనని, వారి పట్ల అప్రమత్తత గా ఉండి ఇప్పటికైనా బీసీలందరూ మేల్కొని అధికారాన్ని చేజిక్కించుకోవాలని, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీ స్థానాలు తప్ప మిగతా అన్నింటిలో బీసీలు పోటీలో నిలబడి గెలిచినప్పుడే శివశంకర్‌కి ఘనమైన నివాళి అర్పించిన వారమౌతమని బీసీ సమాజ్ భావిస్తుందని శ్రీనివాస్ సాగర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జాంగ్ర సంఘం జిల్లా అధ్యక్షుడు మహేందర్, సగర సంఘం మాజీ జిల్లా అధ్యక్షుడు ప్రేమ్ సాగర్, కుమ్మరి సంఘం అధ్యక్షుడు బుగ్గన, పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సారంగి లక్ష్మీకాంత్, రజక సంఘం మహబూబ్ నగర్ టౌన్ అధ్యక్షులు దుర్గేష్, బీసీ జర్నలిస్టు సంఘం అధ్యక్షులు ఆశన్న ముదిరాజ్, బీసీ సమాజ్ ఉద్యోగ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేష్, బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా కో కన్వీనర్ సవారి సత్యం, బీసీ సమాజ్ జిల్లా కో కన్వీనర్ పి.కేశవులు. సీనియర్ న్యాయవాది మద్దూరి కృష్ణ, జాంగ్ర సంఘం నాయకులు జగదీష్, ముదిరాజ్ సంఘం నాయకులు గంజి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.





# పారిశుధ్య పనులకు నోచుకోని బింగిదొడ్డి గ్రామం

### సీజనల్ వ్యాధులతో బాధపడుతున్నా గ్రామ ప్రజలు

**గద్వాల నడిగడ్డ, ఆగస్టు 10 (జనం సాక్షి)**

జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మండల పరిధిలో గల బింగి దొడ్డి గ్రామంలో రోజూ కురుస్తున్నా వర్షాల కారణంగా గ్రామంలో ప్రధాన రోడ్లతో పాటు సందులులలో మొత్తం బురదమయం అయ్యాయని గ్రామ ప్రజలు తెలిపారు. దీనితో దోమల విపరీతంగా సంచారిస్తున్నాయని, వాటి కారణంగా ప్రజలు, చిన్న పిల్లలు, వృద్ధులు సీజనల్ వ్యాధుల బారిన పడి రోజు హాస్పిటల్స్ చుట్టూ తిరుగుతున్నారని, రాత్రి వేళల్లో మరీ దారుణంగా ఇండ్ల లోకి దోమలు చేరి నిద్ర హారాలు లేకుండా చేస్తున్నాయన్నారు. గ్రామంలో ప్రజలు అష్ట కష్టాలు పడుతున్న, ఏ నాయకులు పట్టించుకోవడం లేదని, సర్పంచుల పదవీ కాలం ముగిసి పోవడంతో ప్రభుత్వం వారు స్పెషల్ ఆఫీసర్‌ను నియమించడం జరిగిందన్నారు. వారు స్పెషల్ ఆఫీసర్ కొత్తగా బాధ్యతలు తీసుకొన్నా తర్వాత ఒక్కసారి మాత్రమేలి గ్రామాన్ని సందర్శించారని, గ్రామంలో పారిశుధ్య పనులు స్తంభించి పోయాయని, చివరకి సీజనల్ విష జ్వరాలతో ప్రజల ప్రాణాలకు ప్రమాదంగా మారిందని జిల్లా కలెక్టర్ మా గ్రామ ప్రజలపై దయ చూపి తక్షణమే గ్రామంలో పారిశుధ్య పనులు చేపట్టి ప్రజలను సీజనల్ వ్యాధుల నుండి కాపాడలని బింగి దొడ్డి గ్రామ ప్రజలు ఈ సందర్భంగా కలెక్టర్‌ను కోరారు.



# ఫార్మాసిటీకీ రైతుల భూములను అప్పగిస్తే అసెంబ్లీనీ ముట్టడిస్తాం

### భాజపా రాష్ట్ర నేత గొల్ల భాస్కర్

**న్యాల్ కల్, 10 ఆగస్టు, (జనం సాక్షి) :**

వ్యవసాయమే జీవన ఆధారంగా జీవించే రైతుల భూములను ఫార్మాసిటీ ఏర్పాటు కోసం ప్రభుత్వం, అధికార యంత్రాంగం భూములను లాక్కుంటే అసెంబ్లీని ముట్టడించి ఆందోళన తీవ్రతరం చేస్తామని రాష్ట్ర భాజపా నేత గొల్ల భాస్కర్ హెచ్చరించారు. శనివారం సంగారెడ్డి జిల్లా, న్యాల్ కల్ మండలం, రత్నాపూర్ గ్రామంలో భాజపా జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి ఆదేశాల మేరకు రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు. రచ్చబండ కార్యక్రమానికి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ జితేందర్ రెడ్డి, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు శివాజీరావు పాటిల్, పార్టీ అధ్యక్షుడు ఓంకార్ యాదవ్ లు పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గొల్ల భాస్కర్ మాట్లాడుతూ.. మండలంలోని డప్పుర్,వడ్డీ,మల్గి గ్రామాల రైతులకు ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా ఫార్మసిటీ కంపెనీ ఏర్పాటు కోసం ప్రభుత్వ, అసైన్డ్, పట్టా భూములను సర్వే చేసి రైతులను భయాందోళనకు గురి చేయడం ఎంత మాత్రం సరికాదన్నారు. రైతుల భూములను బలవంతంగా స్వాధీనం చేసుకుంటే కలెక్టరేట్ ముట్టడితో పాటు అసెంబ్లీని ముట్టడించి రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు మద్దతుగా ఆందోళన చేపడతామని ప్రభుత్వానికి హెచ్చరించారు. పార్టీ బలోపేతం మేరకు ప్రతి గ్రామంలో రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించి, రైతుల ద్వారా సంతకాలను సేకరించి ప్రభుత్వంపై మరింత ఒత్తిడి తీసుకువచ్చి రైతులకు మద్దతుగా నిలుస్తామన్నారు. కార్యక్రమంలో పార్టీ శ్రేణులు అడివి రెడ్డి, శ్రీధర్ మహారాజ్, మల్లేష్ గంగ్వార్, శ్రీనివాస్ గుప్తా, పురుషోత్తం రెడ్డి, విజయ్ పాటిల్, వీర్ శెట్టి, రాజు, వీరారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పాలమూరు రంగారెడ్డిని విస్మరిస్తే ప్రజాగ్రహం తప్పదు

- వరదనీటిని వాడుకోలేని దుస్థితిలో ప్రభుత్వం
- వ్యవసాయ శాఖ మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి



**వనపర్తి ఆగస్టు 10(జనంసాక్షి)**

బీఆర్ఎస్ పాలనలో ప్రారంభించాలన్న అక్కసుతో పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని నిర్వీర్యం చేయడానికి యత్నిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని మాజీ వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హెచ్చరించారు. శనివారం ఆయన వనపర్తి జిల్లా గోపాల్ పేట మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. పీఎల్ఆర్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం కింద నిర్మించిన నార్లాపూర్, ఏదుల, వట్టెం రిజర్వాయర్ల వద్ద మూడేసి చొప్పున పంపులు సిద్దంగా ఉన్నాయని, దాదాపు 30 టీఎంసీల నీరు స్టోర్ చేసుకునే అవకాశం ఉందని వివరించారు. గత ఏడాదే కేసీఆర్ పాలమూరు రంగారెడ్డి-ఎత్తిపోతల పథకంలో ఒక పంపును ప్రారంభించారని,కాని కాంగ్రెస్ ప్రభుత్వం చేతగాని తనం వల్ల బంగారంలాంటి నీళ్లను బంగాళాఖాతంలోకి వదిలేస్తున్నారని దుయ్యబట్టారు. మొన్నటిదాకా కాళేశ్వరం విఫలప్రయత్నం అన్నారు ,దాని నుండే ఇప్పుడు నీళ్లు తీసుకువస్తున్నారని ఎద్దేవా చేశారు. కేవలం కేసీఆర్ పాలన మీద విషం చిమ్మడానికే ప్రయత్నిస్తున్నారని అన్నారు. పాలమూరు -రంగారెడ్డి పథకంపై కాంగ్రెస్ నాయకులు కేసులు వేసినప్పటికీ ముందుగా పంప్ హౌస్‌లు, రిజర్వాయర్లు, సొరంగాలు పూర్తి చేశామని,కాలువల నిర్మాణం కోసం పిలిచిన టెండర్లను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రద్దు చేసిందన్నారు. నాలుగు పంప్ హౌస్‌లు, ఐదు రిజర్వాయర్లు బీఆర్ఎస్ హయాంలో పూర్తి చేసినా వాటిని వినియోగించుకునే తెలివి కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదని అన్నారు. పాలమూరు రంగారెడ్డి పథకంలో ఉన్నప్పటికీ ఉన్న దానిని వినియోగించుకోకుండా కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని రేవంత్ రెడ్డి ముందు పెట్టాడడం ప్రజలను మభ్యపెట్టడానికే అన్నారు. కేసీఆర్ హయాంలో దాదాపు 60 టీఎంసీల నీటి నిల్వకు పాలమూరులో రిజర్వాయర్లు సిద్ధం చేశామని, వట్టెం రిజర్వాయర్ వరకు నీళ్లు నింపుకోవడానికి అవకాశం ఉందని, నార్లాపూర్, ఏదుల, వట్టెం వరకు నీళ్లు తీసుకు రావడానికి చిన్న చిన్న లొసుగులు సరిచేసి నార్లాపూర్‌లో నీళ్లు నింపుకుంటే కనీసం మంచినీటి కోసం వాడుకోవచ్చని, దీనికి ఎండాకాలంలో కర్ణాటక మీద ఆధారపడే బాధ ఉండదని అన్నారు.ఎనిమిది నెలల నుండి కాంగ్రెస్ ప్రభుత్వం పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలలో కనీసం తట్టెడు మట్టి ఎత్తలేదని, పాలమూరు బిడ్డను అని చెప్పుకుంటున్న రేవంత్ రెడ్డి అమెరికా అందాలను చూసి ఆనందిస్తున్నాడని విమర్శించారు.



# స్పీకర్ ఓంబిర్లాను కలిసిన ఎంపీ సురేష్ షెట్కార్

**నాగల్గిద్ద ఆగస్ట్ 10 (జనం సాక్షి)**

ఢిల్లీలో పార్లమెంట్ స్పీకర్ ఓంబిర్లాను జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రతిపక్షం తరుపున పార్లమెంట్‌లో తనకు మాట్లాడేందుకు అధిక సమయాన్ని కేటాయించాలని షెట్కార్ స్పీకర్ను కోరారు. ఈ సందర్భంగా స్పీకర్ సానుకూలంగా స్పందించినట్లు ఎంపీ పేర్కొన్నారు. జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం అభివృద్ధికి అవసరమైన నిధులను కేటాయించాలని కోరినట్లు చెప్పారు.



# నత్తి మల్లేష్ మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలి

### మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్

**తూప్రాన్ ఆగస్టు 10(జనంసాక్షి):**

రాష్ట్ర సర్పంచుల ఫోరం మాజీ ఉపాధ్యక్షులు బిజెపి జిల్లా నాయకులు సర్పంచ్ నత్తి మల్లేష్ ముదిరాజ్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించి ప్రజాసేవలో పాల్గొనాలని మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ తెలిపారు. ఆయన జన్మదిన సందర్భంగా ఎంపీ ఈటెల రాజేందర్ నత్తి మల్లేష్ ను జన్మదిన సందర్భంగా కాలువత సన్మానించి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నత్తి మల్లేష్ ప్రజలను ఆదుకోవడంలో ముందు ఉంటారని ఆపదలో ఉన్న వారిని ఆదుకొని గొప్ప వ్యక్తిత్వం ఉన్న మనిషి అని కొనియాడారు. భవిష్యత్తులో అనేక ఉన్నత పదవులు అలంకరించాలని దేవుని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి నాయకులు చంద్రశేఖర్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన

### జిల్లా ఎస్పీ డి.ఉదయ్ కుమార్ రెడ్డి



**మెదక్ ప్రతినిధి, ఆగస్టు 10 (జనం సాక్షి)**

సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలకు నిత్యం అవగాహన కల్పించాలని..డయల్ 100 ఫోను రాగానే స్పందించి ఘటనా స్థలానికి చేరుకొని బాధితులకు న్యాయం చేకూర్చాలని జిల్లా ఎస్పీ డి ఉదయ్ కుమార్ రెడ్డి పోలీస్ అధికారులకు సూచించారు. జిల్లాలోని మనోహరాబాద్, తూప్రాన్ పోలీస్ స్టేషన్లో జిల్లా ఎస్పీ డి.ఉదయ్ కుమార్ రెడ్డి శనివారం సందర్శించారు. ముందుగా పోలీసు సిబ్బంది నుండి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలించి, పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లోని అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. డయల్ 100 ఫోన్ రాగానే స్పందించి ఘటనా స్థలానికి చేరుకొని బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రజలకు అవగాహన కల్పిస్తూ నివారణా చర్యలు చేపట్టాలని తెలిపారు. సైబర్ నేరాల బారిన పడకుండా ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేయాలని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అమలులో భాగంగా పోలీస్ స్టేషన్ రికార్డులను ఒక క్రమ పద్ధతిలో అమర్చుకోవాలని తెలియజేసారు. వర్టికల్స్ వారీగా అధికారులు మరియు సిబ్బంది తమ విధులను బాధ్యతగా నిర్వర్తించాలని తెలిపారు.అనంతరం అధికారులు మరియు సిబ్బంది సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ డిఎస్పి వెంకట్ రెడ్డి ,తూప్రాన్ సీఐ రంగ కృష్ణ ,మనోహరబాద్ ఎస్సై.సుభాష్ గౌడ్, తూప్రాన్ ఎస్ఐ శివానంద్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# హర్ ఘర్ తీరంగా కార్యక్రమంలో ప్రతి ఒక్కరు దేశభక్తిని చాటాలి

### బిజెపి రాష్ట్ర కోశాధికారి శాంతికుమార్



**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

దేశంపట్ల ప్రతి ఒక్క భారతీయుడికి అవగాహనను కల్పించడమే లక్ష్యంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ 'హర్ ఘర్ తిరంగా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని బిజెపి రాష్ట్ర కోశాధికారి బండారి శాంతికుమార్ అన్నారు. హర్ హర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా శనివారం మహబూబ్ నగర్‌లోని ఆయన నివాసంలో జాతీయ పతాకాన్ని ఉంచి జనగణమన ఆలాపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హర్ హర తరంగా కార్యక్రమంలో భాగంగా దేశం పట్ల ప్రతి భారతీయుడికి అవగాహనను కల్పించడం కోసం ర్యాలీలను, మహనీయుల విగ్రహాలను శుభ్రం చెయ్యడం వంటి అనేక కార్యక్రమాలు జరుగుతున్నాయని ఆయన అన్నారు. దేశం పట్ల ప్రతి ఒక్క పౌరుడు బాధ్యత కల్గి ఉంటూనే దేశభక్తిని చాటాలని ఆయన పిలుపునిచ్చారు. స్వాతంత్రం దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరు వారి ఇళ్ళపై జాతీయ జెండాను ఎగరవేయాలని అన్నారు. ఎందరో మహనీయుల పోరాట ఫలితంగా దేశానికి స్వాతంత్రం వచ్చిందని శాంతికుమార్ గుర్తు చేశారు. దేశం కోసం, దేశ సురక్షితం కోసం ప్రతి ఒక్కరు పార్టీలకు అతీతంగా కలిసి మెలిసి ముందుకు సాగాలని ఆయన కోరారు. ప్రతి వ్యక్తి దేశం కోసం పనిచేస్తూనే దేశం సురక్షితంగా ఉండేలా కృషి చేయాలని, దేశం సురక్షితంగా ఉన్నప్పుడే మనం సురక్షితంగా ఉంటామని శాంతికుమార్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి కందుర్ రమేష్, గౌడుగు ఆంజనేయులు, కొడంగల్ అసెంబ్లీ కో కన్వీనర్ రాము, మహేష్, నారాయణ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యాయామంతో ప్రయోజనాలెన్నో?

## సంతులిత పోషకాహారమూ ప్రధానమే..





– వి.శాంతి ప్రబోధ

"గిట్టయితే మా బతుకులేంగాను, మేమెట్ల బతకాలమ్మ" బాధ వెళ్లగక్కుకుంటూ వచ్చింది యాదమ్మ.ఏమైందన్న మా అత్తగారి ప్రశ్నకు జవాబుగా "ఆ ఉమా మేడం ఒకటో తారీకెల్లి పని బంద్ పెట్టమన్నది. కొలువు దిగిపో యింది కద. పనంతా ఆమెనే చేసుకుం టదట" దీనంగా చెప్పింది యాదమ్మ."ఎవరి పని వాళ్ళు చేసుకుంటే ఆరోగ్యమే కదా" మా అత్తగారి సమర్ధన.యాదమ్మ లేకపోతే అరగంట సైక్లింగ్ చేసి ఉదయం టీ తాగుతూ పేపర్ చదవ గలనా? అప్పుడది ఓ లక్సరీగా ఉండేదేమో! అనుకుంటున్న నా ఆలోచనలకు అంత రాయం కలిగిస్తూ "ఏంటో ఈ జనాలు. డబ్బిచ్చి పని చేయించుకొని ఒళ్ళు పెంచుకు ంటారు. జబ్బులు పెంచుకుంటారు. మళ్ళీ డబ్బు వదిలించుకుని ఒళ్ళు కరిగించు కుంటారు. సోమరితనం వదిలి ఎవరింటి పని వాళ్ళు చేసుకుంటే ఎంత సొమ్ము ఆదా?" గొణిగింది మా అత్తగారు.ఆవిడ అన్నట్లు ఇంటి పని చేసుకుంటే సరిపోతుందా. ఆడవారికి వ్యాయామం అవసరం లేదా? పురుషులకు ఆరోగ్యం, ఫిట్నెస్ ఎంత అవసరమో స్త్రీలకు కూడా అంతే అవసరం. సంతోషకరమైన, ఆరోగ్యకరమైన జీవితం పురుషులకు ఎంత అవసరమో మహిళలకు అంతే అవసరం. మరి ఫిట్‌గా, పర్ఫెక్ట్‌గా ఉండాలంటే వ్యాయామం చేయాల్సిందేగా. నిజానికి, వ్యాయామం చేసిన పురుషుల కంటే మహిళలే ఎక్కువ ఆరోగ్య ప్రయోజ నాలు పొందుతారని అధ్యయనాలు చెబు తున్నా పట్టించుకోము.హార్మోన్లలో హెచ్చుతగ్గులు, మారిన ఆహారపు అలవాట్లు, జీవన శైలులు, రకరకాల వత్తిడులు మహిళల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నాయని గ్రహించం. చాలా మంది స్త్రీలు ఇంటి పని, పిల్లల పని, ఆఫీసు పని అంటూ సాకులు చూపి వ్యాయామం చేయడానికి వెనకడుగేస్తారు. ఇంటి పనులు చేసుకున్నా, చేసుకోకున్నా ఒక క్రమపద్ధతిలో వ్యాయామం మాత్రం చాలా అవసరం.

ఇప్పుడు దంచడం, రుబ్బడం, విసరడం వంటి పనులు లేవు. ఉరుకుల పరుగుల జీవితంలో బట్టలు ఉతకడానికి, ఇల్లు ఊడ్చి తుడవడానికి, గిన్నెలు తోమడానికి ఇలా అనేక రకాల యంత్ర పరికరాలు వచ్చి ఇళ్లలో చేరాయి. పనిని సులభం చేశాయి. లేదా మనిషితో చేయించుకోవడం అలవా టైంది మధ్యతరగతి ఆపై స్థాయి మహిళలకు. నడిచే పని కూడా ఉండటం లేదు. ఇంట్లోం చి కదిలితే బైక్ లేదా కారు తీస్తున్నాం. శరీర కదలికలు బాగా తగ్గిపోయి మహిళల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతున్నది.యోగా, స్కిప్పింగ్, సైకిల్ తొక్కడం, ఏరోబిక్ ఎక్సర్సైజ్ చేయడం, నృత్యం చేయడం, ఈత కొట్టడం, వేగంగా నడవడం, టెన్నిస్ ఆడటం వంటి హృదయ స్పందన పెంచే వ్యాయామం రోజుకి కనీసం 25 నిమిషాలు అవసరం అంటారు వైద్యులు. కానీ మన దేశంలో కేవలం 3 శాతం మహి ళలు మాత్రమే వ్యాయామం చేస్తున్నారు. కుటుంబ పని వత్తిడిలోనో, ఆసక్తి లేకనో వ్యాయామం చేయని వాళ్లే కాకుండా ఆసక్తి ఉండి కూడా కొందరు చేయలేకపోతున్నారు. అందుక్కారణలనేకం.సమయం లేకపోవడం, కుటుంబ బాధ్య తలతో పాటు భర్త, అత్తమామల అనుమతి లేకపోవడం, వస్త్రధారణ వ్యాయామానికి అనువుగా లేకపోవడం, పరిగెత్తితే నలుగురూ ఏమనుకుంటారో అని వెనుకంజ, ఇంట్లో వ్యాయామం చేయడానికి సరైన స్థలం లేక పోవడం, తెల్లవారుజామున లేచి నడకకు వెళ్తే వీధుల్లో భద్రత కొరవడటంతో పాటు మహిళలు అధిక బరువులు ఎత్త కూడదు, ఇంటెన్సిటీ వర్కవుట్ చేయకూడదు, కండరాల నిర్మాణంపై మహిళలు దృష్టి పెట్టాల్సిన అవసరం లేదనే అపోహలు.ఇటువంటి స్థితిలో ఒక మహిళ స్వేచ్ఛగా ఉదయపు నడకకు వెళ్లి, లేదా వ్యాయామం చేసి స్వచ్ఛమైన గాలి పీల్చలేకపోతున్నది. నగరాలు, పట్టణాలతో పోలిస్తే గ్రామీణ భారతంలో మహిళల పరిస్థితి మరింత అధ్వాన్నం.మధుమేహం సాధారణం అయిన ఈ రోజుల్లో టైపు 2 మధుమేహానికి వ్యాయా మంతో 50% చెక్ పెట్టొచ్చు. అట్లాగే గుండె జబ్బులు వచ్చే అవకాశాన్ని 35 శాతం, రొమ్ము క్యాన్సర్ వచ్చే అవకాశం 20 శాతం, కోలన్ కాన్సర్ 50 శాతం తగ్గించుకోవచ్చు. డిప్రెషన్ తగ్గుతుంది. కాల్షియం పెరిగి ఎముకల వ్యాధులు తగ్గుతాయి.మహిళల ఆరోగ్యం విస్మరించలేని కీలక అంశం. ఇంటి పనిలో, పిల్లల పనుల్లో, అత్తమామల పనుల్లో, ఉద్యోగ, ఉపాధి బాధ్యతల్లో ఎంత బిజీగా ఉన్నప్పటికీ సంప్రదాయాలు కాదన్నప్పటికీ వెనుకడుగు వేయొద్దు. స్త్రీలు తమ కోసం తాము కొంత సమయం కేటాయించుకుని వ్యాయామం చేయాల్సిన అవసరం ఉంది. తమ ఆరో గ్యాన్ని కాపాడుకోవాలంటే ఆ విధంగా ఏర్పాటు చేసుకోవాలి.మహిళకు మంచి పోషకాహారంతో పాటు వ్యాయామం కీలకమే.



# జనగణన,బీసీకుల గణన రెండూ చేయాలి

**రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యుడు శుభప్రద్ పటేల్ నూలి**

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి (జనంసాక్షి):** రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యుడు శుభప్రద్ పటేల్ నూలి శనివారం కుటుంబ సమేతంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు.అనంతరం అయన చైర్మన్ ఛాంబర్లో విలేకర్లతో మాట్లాడుతూ దేశంలో కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న జనగణనతో పాటు బీసీ కులగణన చేయాలన్నారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు గడుస్తున్నా నేటి వరకు బిసి కులగణన చేయడం లేదన్నారు. 2011 సంవత్సరంలో బీసీ కులగనన చేసేందుకు అప్పుడు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నించిన అవి అమలుకు నోచుకోలేదన్నారు. దేశంలో బీసీ కుల గణన లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామన్నారు. దేశవ్యాప్తంగా ఎస్సీ,ఎస్టీల దామాషా ప్రకారం రిజర్వేషన్లు ఎలా ఉన్నాయో బీసీ కులగణన జరిగితే అదే విధంగా రిజర్వేషన్లు వస్తాయన్నారు. ఇప్పటికే కొన్ని రాష్ట్రాల్లో బీసీ కులగణనలు జరిగిన కొన్ని అవాంతరాలు రావడంతో అవి అమలుకోవడం లేదన్నారు. రాష్ట్రంలో కుల గణలను సర్వేల పేరుతో చేయడం వల్ల ఇబ్బందులు వస్తున్నాయని, వెంటనే కేంద్ర ప్రభుత్వం బీసీ కులగణన చేపట్టాలన్నారు. దేశంలో వన్యప్రాణుల లెక్కలు తీసున్నారు కానీ,బిసి కుల గణన లెక్కలు ఎందుకు చేయడం లేదని ఆయన ప్రశ్నించారు. బిఆర్ ఎస్ కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, గోలి మహేష్, నాయకులు శ్రీకాంత్ గౌడ్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

# చట్టసభల్లో కార్మికవర్గ వాణి వినిపించే ప్రతినిధులు లేరు



- అందుకే సమస్యలు పరిష్కారం కావడం లేదు
- చట్టసభల్లో వామపక్ష నాయకులను ప్రతినిధులుగా ఎన్నుకోవాలి
- ఎర్ర జెండాలు పట్టుకుని ఎన్ని పోరాటాలు చేసినా ఉపయోగం లేదు
- రాజకీయ జోక్యంతో గుర్తింపు పత్రం ఇవ్వడం లేదు
- జీడీకే.11వ ఇంక్లయిన్‌లో కార్మికుల షెడ్లను ఆధునీకరించాలి
- జీడీకే.5వ ఇంక్లయిన్ నుంచి 11వ ఇంక్లయిన్‌కు రోడ్డు బాగుచేయాలి
- ఏఐటీయూసీ అడిషనల్ జనరల్ సెక్రటరీ మిరియాల రంగయ్య..

**గోదావరిఖని, జనంసాక్షి :**దేశంలో, రాష్ట్రంలో ప్రజలు, కార్మికుల కోసం ఎర్ర జెండాలు పట్టుకుని ఎన్ని పోరాటాలు చేసినా ఉపయోగం లేదని, వారి శ్రేయస్సు కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను నిలదీసే ప్రతినిధులను ఎన్నుకుంటే చట్టసభల్లో మన వాణిని వినిపిస్తారని, నేడు కేంద్రం లో రాష్ట్రంలో తగినంత వామపక్ష పార్టీల ప్రతినిధులు లేక సమస్యలు పరిష్కారం కావడం లేదని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి అడిషనల్ జనరల్ సెక్రటరీ మిర్యాల రంగయ్య పేర్కొన్నారు.శనివారం సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని జిడికే 11వ ఇంక్లయిన్‌లో జరిగిన గేట్ మీటింగ్‌లో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. సింగరేణిలో జెండాలు వేరైనా, కండువాలు కప్పుకున్నా కార్మిక వర్గ సమస్యల పై అంతా కలిసి పోరాటాలు చేస్తారని ఆయన అన్నారు.సింగరేణిలో గుర్తింపు ఎన్నికలు జరిగి ఏడు నెలల గడిచినా రాజకీయ జోక్యంతో గుర్తింపు పత్రం ఇవ్వడం లేదని ఆయన ఆరోపించారు. గుర్తింపు కాలపరిమితి రెండు సంవత్సరాలు ఉండాలని కొన్ని యూనియన్‌లు అంటున్నాయని, దీనికి తోడు రాష్ట్ర ప్రభుత్వం సింగరేణిలో రాజకీయ జోక్యంతో యాజమాన్యం గుర్తింపు పత్రం ఇవ్వకుండా కార్మికుల సమస్యలను పరిష్కరించకుండ నిర్లక్ష్యం చేస్తుందని ఆయన ఆరోపించారు.గుర్తింపు సంఘం కాలపరిమితి నాలుగు సంవత్సరాలు ఉండే విధంగా గుర్తింపు పత్రం ఇవ్వాలని లేకుంటే ఏఐటియుసి ఆందోళనలు చేపడు తుందని ఆయన హెచ్చరించారు.స్ట్రక్చర్ సమావేశాలు యాజమాన్యం ఏర్పాటు చేయడం లేదని ఆయన ఆరోపించారు. జిడికె 11వ ఇంక్లయిన్‌లో కార్మికుల పని స్థలాల్లో సరైన వెంటిలేషన్ లేదని, మ్యాన్ రైడింగ్ ట్రాలీలను పెంచకపోవడం, పని స్థలాల వరకు మ్యాన్ రైడింగ్ ట్రాలీలను పంపక పోవడంతో కార్మికులు అనేక అవస్తలు పడుతున్నారన్నారు. జిడికె 11వ ఇంక్లయిన్‌లో రక్షణ చర్యలు యాజమాన్యం సరిగా చేపట్టక పోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని ఆయన అన్నారు. జిడికె 11వ ఇంక్లయిన్‌లో కార్మికుల షెడ్లు అధ్వాన్నంగా ఉన్నాయని, క్యాంటీన్ కూడా సౌకర్యంగా లేదని, కొత్త షెడ్లు విశాలంగా ఉండే విధంగా యాజమాన్యం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.యూనియన్ ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్ ఏఐటీయుసి పిట్ సెక్రటరీ ఎం.సంపత్, నాయకులు ఆరెల్లి పోషం, రంగు శ్రీనివాస్, ఎం.ఎ.గౌస్, నాయిని శంకర్, ఎం.చక్రపాణి, ఆరెల్లి రాజేశ్వరరావు, ఏ.వి.ఎస్. ప్రకాశ్, పొన్నం రంజిత్, తాళ్ళపెల్లి శ్రీనివాస్, పాల్గొన్నారు.



# రిజర్వ్ కానిస్టేబుల్స్ ఔదార్యం

**డెంగ్యూ బాధితునికి సకాలంలో ప్లేట్ లెట్స్ అందజేత**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 10 (జనంసాక్షి):** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ వైద్యశాలలో డెంగ్యూ వ్యాధితో బాధపడుతున్న పాల్వంచ గ్రామానికి చెందిన కిరణ్ కు అత్యవసరంగా ఓపెన్ ఓ పాజిటివ్ బ్లడ్ అవసరం కావడంతో రిజర్వుడ్ పోలీస్ కానిస్టేబుల్ కామారెడ్డికి చెందిన హరీష్,నవీన్ కుమార్ లు మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి సకాలంలో ప్లేట్ లెట్స్ ను అందజేయడం జరిగిందని రక్త దానానికి ముందుకు వచ్చిన రక్తదాతలు హరీష్, నవీన్ కుమార్, ఐవిఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా,రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ రాజన్నల తరఫున అభినందనలు తెలియజేశారు.ప్లేట్ లెట్స్ దానం పట్ల ఉన్న అపోహలను విడనాడి ముందుకు రావాలన్నారు. ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా డెంగ్యూ కేసులు పెరగడం జరుగుతుందని దీని పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.

# బాధితుడికి పరామర్శ

**ముత్తారం(జనంసాక్షి)**

ముత్తారం మండలం పోతారం గ్రామంలోనినిరుపేద కుటుంబానికి చెందిన ఊట్ల రవి అనారోగ్యంతో బాధ పడుతూ హైదరా బాద్ గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడని విషయం ను తెలుసుకున్న మాజీ జడ్పిటిసి చెలుకల స్వర్ణలత అశోక్ శనివారం రోజున ఆసుపత్రి వెళ్ళి పరామర్శించారు. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యు లను కోరారు. రవి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి బియ వ్యాని శ్యామల సదానందం, మాజీ సర్పంచ్ నెత్తెట్ల మహేందర్ తదితరులున్నారు



# దివ్యాంగులు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవాలి

**మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ**

**సిరిసిల్ల టౌన్ ఆగస్టు 10 (జనంసాక్షి):** దివ్యాంగులందరూ ఎట్టి పరిస్థితుల్లోనూ వైకల్యం పట్ల కలత చెందకుండా ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని మున్సిపల్ చైర్ పర్సన్ జిందంకళ అన్నారు. సిరిసిల్లలోని సినారె కళామందిర్ లో మున్సిపల్ సహకారంతో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన దివ్యాంగులకు ఉపకరణాల సహాయ పరికరాల ఉచిత పంపిణీ కోసం లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ హాజరై మాట్లాడుతూ దివ్యాంగులకు ఉచితంగా ఉపకరణాలను వారి అవసరాలకు తగిన విధంగా సహాయ పరికరాలను ప్రభుత్వపరంగా అందించడం సంతోషించదగ్గ విషయం అన్నారు. ప్రభుత్వం ఎన్నికల్లో చెప్పిన విధంగా అర్హులైన దివ్యాంగులందరికీ పెన్షన్ మంజూరు చేయాలన్నారు. అదేవిధంగా ప్రపంచంలో ఎంతోమంది దివ్యాంగులు వారి అంగవైకల్యాన్ని జయించి వారు ఎంచుకున్న రంగాల్లో అత్యున్నత స్థాయికి చేరుకున్నారని తెలిపారు. దివ్యాంగులందరూ ఎట్టి పరిస్థితుల్లోనూ కలత చెందవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, మున్సిపల్ కమిషనర్ మీర్జా పసహల్ అలీబేగ్, సిడిపిఓ, సఖి సెంటర్ నిర్వాహకులు, దివ్యాంగులు, దివ్యాంగుల సంక్షేమ సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.




# మెరిసిన విద్యా కుసుమాలు

**రాయికల్,ఆగస్టు10(జనంసాక్షి):**రాయికల్ పట్టణానికి చెందిన డాక్టర్ పడాల తిరుపతి వృక్ష విభాగం అధ్యాపకులు ఉచిత ఆన్లైన్ కోచింగ్( కామన్ పీజీ ఎంట్రన్స్ 2024 )ఉచిత ఆన్లైన్ కోచింగ్ కన్వీనర్ గా వ్యవహరించారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల వృక్ష శాస్త్ర విభాగం కరీంనగర్ లోని శ్రీ రాజరాజేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల(ఎస్ ఆర్ ఆర్), అటానమస్, హైదరాబాదులోని రాజాబహదూర్ వెంకటరామిరెడ్డి మహిళా కళాశాల అటానమస్, ప్రభుత్వ మహిళా డిగ్రీ మరియు పీజీ కళాశాల కరీంనగర్, ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాల లక్షెట్టిపేట మరియు ప్రభుత్వ డిగ్రీ కళాశాలల అధ్యాపక సంఘం (టి జి సి జి టి ఏ) సంయుక్తంగా నిర్వహించిన ఉచిత ఆన్లైన్ కోచింగ్ ద్వారా పీజీ ఎంట్రెన్స్ కోసం నిర్వహించిన సి పి గెట్ 2024 ఉస్మానియా విశ్వవిద్యాలయం విడుదల చేసిన ఫలితాలలో రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ర్యాంకులను కైవసం చేసుకున్నారు. ఈ ఉచిత ఆన్లైన్ కోచింగ్ కు కన్వీనర్ గా డాక్టర్ పడాల తిరుపతి వృక్షశాస్త్ర విభాగం వ్యవహరించగా, సహ అధ్యక్షులుగా డాక్టర్ జి చంద్రయ్య,డాక్టర్ ఏ.రజిని, డాక్టర్ మసురు సుల్తానా, డాక్టర్ టి.శంకర్, , డాక్టర్ పి సవిత. ముఖ్య అతిథిగా డాక్టర్ కడారు సురేందర్ రెడ్డి జనరల్ సెక్రెటరీ టి జి సి జి టి ఏ హాజరయ్యారు. అధ్యక్షులుగా డాక్టర్ యాంసాని సత్యనారాయణ, ప్రొఫెసర్. కె .రామకృష్ణ, డాక్టర్ జై కిషన్ ఓజా, డాక్టర్ టి. శ్రీలక్ష్మి, డాక్టర్ జె.అచ్యుతాదేవి మొదలైన వారు వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి ప్రొఫెసర్. మహమ్మద్ ముస్తఫా, బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్ పర్సన్, వృక్ష శాస్త్ర విభాగం, కాకతీయ విశ్వవిద్యాలయం వరంగల్ వారు కీలక ఉపన్యాసం చేసి ప్రారంభించారు. మూడు నెలల కాలం సుదీర్ఘంగా సాగిన ఈ ఉచిత ఆన్లైన్ కోచింగ్ లో మారుమూల ప్రాంతాల నుంచి మొదలుకొని పట్టణ ప్రాంతాల వరకు రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి దాదాపు 30 మంది విద్యార్థులు ర్యాంకులు సాధించారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ యాంసాని సత్యనారాయణ పేర్కొన్నారు. రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించిన వారి వివరాలు... తాక మానస మూడవ ర్యాంకు, నిషాత్ జైన్ 11వ ర్యాంకు, బాస గంగోత్రి 14వ ర్యాంకు, ఫౌజియా బుతుల్ 42వ ర్యాంకు, మేరియా మహావీన్ 43వ ర్యాంకు, వైరు సోనియా 71 వ ర్యాంకు, నఫీజ్ సుల్తానా 124వ ర్యాంకు, కంది కీర్తన 1076 ర్యాంకు ఫాకేహా ఈరం 177 వ ర్యాంకు, కాలువ చర్ల భవాని 550, గాండ్ల దీప్తి 661, ఎండి రిజ్వాన్ 662వ ర్యాంకు,సూర నాగరాజు 712, సొరపాక లావణ్య 727, పెందుటి పావని 805, సారా సుమన్ 1090, బొప్ప సాయి సృజన్ 1098, సాధుపావని 1033, పంద్రం విష్ణువర్ధన్ 1598, నారే శ్రీనాథ్ 1648, పాముల సంగీత 2013. ఈ ఉచిత ఆన్లైన్ కోచింగ్ సుదీర్ఘంగా మూడు నెలల కాలం ఏప్రిల్ 24 2024 ప్రారంభమై జూలై 15వ తారీకు వరకు శ్రీ నిరంతరాయంగా విషయ నిపుణులతో రిసోర్స్ పర్సన్స్ సాగిందని కన్వీనర్ డాక్టర్ పడాల తిరుపతి తెలిపారు. గత నాలుగు సంవత్సరాలుగా ఉచిత ఆన్లైన్ కోచింగ్ రాష్ట్ర స్థాయిలో, జాతీయ స్థాయిలో నిర్వహిస్తూ పేద మరియు మారుమూల ప్రాంతాల్లోని విద్యార్థులకు సైతం మంచిర్యాంకులు సాధించడంలో డాక్టర్ ఏ రజిని, డాక్టర్ ఏ కవిత, డాక్టర్ పి మంజుల, డాక్టర్ ఏ శైలజ, డాక్టర్ గోగికార్ భగీరథు, డాక్టర్ డి నాగరాజు, డాక్టర్ టి రజిత వంటి నిష్ణాతులు రిసోర్స్ పర్సన్స్ గా వ్యవహరించడం వల్ల సాధ్యమైందని తెలియజేశారు. రాష్ట్రస్థాయిలో మూడవ ర్యాంకు నుంచి మొదలుకొని అనేక ర్యాంకులు సాధించడం అత్యంత గొప్ప విషయమని, ప్రభుత్వ డిగ్రీ కళాశాలల అధ్యాపక సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ కడారు సురేందర్ రెడ్డి ఈ ఆన్లైన్ కోచింగ్ లో భాగస్వామ్యులైన అందర్నీ అభినందించారు.



# ఆపిల్ కిడ్స్‌లో అలరించిన 'బాల్ మేళా'..

**గోదావరిఖని, జనంసాక్షి :** స్థానిక కళ్యాణ్‌నగర్‌లోని ఆపిల్ కిడ్స్ స్కూల్‌లో శనివారం 'బాల్ మేళా' నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఈఓ అరెపల్లి రాజయ్య జ్యోతి ప్రజ్వలన చేసి ప్రాంభించారు. అపిల్ కిడ్స్‌లో నూతనంగా నేర్పిస్తున్న విద్యాభ్యాసానికి సంబంధించి పిల్లలు ప్రదర్శించిన వివిధ రకాల వస్తువులను చూసిన అతిధులు అభినందించారు.ముఖ్యఅతిది మాట్లాడుతూ పిల్లలకు నూతన విద్యా విధానంతో టీచింగ్ ఎయిడ్స్, ప్లేవే మెథడ్‌లలో బోధించడం వలన వారికి ఎలాంటి స్ట్రెస్‌కు గురికాకుండ ఆడుతూ.. పాడుతూ చదువుకునేలా చేస్తూ తమ గమ్యాలను అధిరోహించేలా చేస్తున్న యాజమాన్యాన్ని ప్రశంసించారు.ఈ కార్యాక్రమంలో ప్రిన్సిపాల్ గాలి సునీత, చందు, టీచర్స్, పేరెంట్స్ ,స్టూడెంట్స్ పాల్గొన్నారు.



# బ్రెజిల్‌లో ఘోర విమాన ప్రమాదం

మంటలు చెలరేగాయి. ఆ ప్రాంతమంతా దట్టమైన పొగ అలుముకుంది. ఘటనా స్థలానికి పక్కనే ఇళ్లున్నాయి. వాటి వెనకాల చెట్ల పొదల్లో కూలిపోయింది. విమానంలో ఉన్న వాళ్లలో ఒక్కరు కూడా ప్రాణాలతో లేరని అధికారులు వెల్లడించారు. ఈ ప్రమాదంలో ఓ ఇల్లు ధ్వంసమైనట్టు తెలిపారు. స్థానికులకు ఎలాంటి గాయాలు కాలేదని స్పష్టం చేశారు. ఈ ఘటనపై బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాకియో లూలా డా సిల్వా దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతులకు సంతాపం తెలుపుతూ ఓ నిముషం మౌనం పాటించాలని పిలుపునిచ్చారు. ఈ ఘటనపై స్పందించింది. కాస్కావెల్ నుంచి టేకాఫ్ అయిన విమానం..విన్హెడో టౌన్‌లో ప్రమాదానికి గురైనట్టు వెల్లడించింది. అయితే...ఈ ప్రమాదానికి కారణమేంటన్నది మాత్రం ఇంకా తెలియలేదని వివరించింది. విచారణ జరుగుతోందని, త్వరలోనే వివరాలు వెల్లడిస్తామని తెలిపింది. ప్రస్తుతానికి అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలు ఆర్పుతోంది. ప్రమాదానికి ముందు చేసిన ట్రాకింగ్ ప్రకారం విమానం 4,100 అడుగుల ఎత్తులో ఉంది. సావోపాలోకి వచ్చే సమయంలోనే ఇలా కుప్పకూలిపోయింది. ప్రత్యక్ష సాక్ష్యులు ఈ ప్రమాదాన్ని తలుచుకుని వణికిపోతున్నారు. కొంచెంలో పెను ప్రమాదం తప్పిందని, లేకపోతే విమానం నేరుగా తమ ఇళ్లపై పడిపోయేదని వివరిస్తున్నారు. ఈ శబ్దం వినగానే ఒక్కసారిగా గుండె ఆగిపోయినట్టుగా అనిపించిందని అంటున్నారు. ఈ శబ్దం విన్న వెంటనే చాలా మంది బయటకు పరిగెత్తుకుంటూ వచ్చారు. ఇళ్ల వెనకాలే పొదల్లో విమానం పడిపోవడాన్ని చూసి షాక్ అయ్యారు.

# బంగ్లాలో ఆగని అల్లర్లు

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి.. ఇతర న్యాయమూర్తులతో సమావేశానికి పిలుపునిచ్చారు. అయితే దీనికి తాత్కాలిక ప్రభుత్వం అనుమతి లేదని, అలాగే ఆయన దేశం విడిచి పారిపోవచ్చనే వార్తలతో ఈ నిరసనలు ఒక్కసారిగా చెలరేగాయి. విద్యార్థులతో పాటు పలువురు నిరసనకారులు సుప్రీంకోర్టు వద్దకు చేరుకొని ఆందోళన చేపట్టారు. దీంతో న్యాయమూర్తుల సమావేశం అర్ధంతరంగా ఆగిపోయింది. అక్కడితో శాంతించని ఆందోళన కారులు కోర్టును చుట్టుముట్టారు. చీఫ్ జస్టిస్ గంటలో దిగిపోవాలంటూ డిమాండ్లు చేయగా.. ఆయన అందుకు అంగీకరించాల్సి వచ్చింది. రిజర్వేషన్లపై విద్యార్థుల నిరసనలు హింసాత్మకంగా మారడంతో.. ప్రధానిగా ఉన్న షేక్ హసీనా ఇటీవల వైదొలిగిన విషయం తెలిసిందే. ఆమె ప్రస్తుతం భారత్‌లో ఆశ్రయం పొందుతున్నారు. మరోవైపు దేశాధ్యక్షుడు పార్లమెంటును రద్దు చేశారు. తాత్కాలిక పరిపాలన యంత్రాంగానికి యూనస్‌ను సారథిగా నియమితుల య్యారు. జులై నుంచి దశలవారీగా జరుగుతోన్న ఆందోళనల్లో 400 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. వీటిన వెనక విదేశీ హస్తం ఉందంటూ కథనాలు వెలువడ్డాయి. మరో రెండు నెలల్లో మహిళల టీ20 ప్రపంచకప్ జరగనుంది. అందుకు వేదిక బంగ్లాదేశ్. ఇప్పుడు అక్కడ అల్లర్లు కొనసాగుతూనే ఉండటంపై క్రికెట్ వర్గాల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ క్రమంలో ప్లేయర్ల భద్రతపై తమకు హామీ ఇవ్వాలని ఆ దేశ ఆర్మీ చీఫ్‌కు బంగ్లా క్రికెట్ బోర్డు విజ్ఞప్తి చేసింది. ఆర్మీ చీఫ్ వాకెర్ ఉజ్ జమాన్‌కు బీసీబీ లేఖ రాసినట్లు కథనాలు వచ్చాయి. అక్టోబరు 3వ తేదీ నుంచి 20 వరకు పొట్టి కప్ జరగనుంది. సెప్టెంబర్ చివరివారంలో వార్మప్ మ్యాచ్‌ల సందడి మొదలుకానుంది. బంగ్లాదేశ్‌లో పరిస్థితులపై ఐసీసీ కూడా నిరంతరం పర్యవేక్షిస్తోంది. ఒకవేళ అక్కడ వీలుకాకపోతే.. భారత్‌తోపాటు యూఏఈ, శ్రీలంకను ఇతర ఛాయిస్‌గా ఐసీసీ భావిస్తున్నట్లు క్రికెట్ వర్గాలు పేర్కొన్నాయి.

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
11 ఆగస్టు 2024
తెలంగాణ



## పులిచింతల ప్రాజెక్టు కొనసాగుతున్న వరద

### 15 గేట్లు ఎత్తివేత



చింతలపాలెం (జనంసాక్షి)

సూర్యాపేట జిల్లా,చింతలపాలెం మండలం, వజినేపల్లి గ్రామ పరిధిలో గల పులిచింతల ప్రాజెక్టుకు వరద కొనసాగుతుంది.శనివారం మధ్యాహ్నం జలాశయానికి 3,12,289 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతున్నట్లు అధికారులు తెలిపారు.ప్రాజెక్టు 15 గేట్లు ఎత్తి 3,12,289 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు.ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 125 అడుగులు కాగా ప్రస్తుతం నీటిమట్టం 168 అడుగులుగా ఉంది.

## ప్రాంతీయ కార్యాలయంలో యుటిఎఫ్ స్వర్ణోత్సవాలు



**భద్రాచలం, ఆగస్టు 10 (జనంసాక్షి)**

యుటిఎఫ్ స్వర్ణోత్సవాల్లో భాగంగా స్థానిక యుటిఎఫ్ భద్రాచలం ప్రాంతీయ కార్యాలయలో, యుటిఎఫ్ సీనియర్ నాయకులు పి. లక్ష్మీనారాయణ గారిచే టీఎస్ యుటిఎఫ్ ఉద్యమ పతాకవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో యుటిఎఫ్ ఏర్పడి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా స్వర్ణోత్సవ కార్యక్రమాలు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నామని, 1974 లో ఏర్పడ్డ యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్ నిరంతరం ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యల పట్ల పోరాటాలు కొనసాగిస్తూ, విద్యారంగ అభివృద్ధికి దోహదపడుతుంది అని అన్నారు. అకస్మాత్తుగా జరిగే ఆనుకొని ప్రమాదాల వలన చనిపోయిన సభ్యులకు కుటుంబాలను తమ సామాజిక బాధ్యతగా ఆదుకునే కార్యక్రమంలో భాగంగా ఫ్యామిలీ వెల్ఫేర్ ఫండ్ (ఎఫ్ డబ్ల్యు ఎఫ్) ఏర్పాటుచేసి, చనిపోయిన ప్రతి సభ్యుని కుటుంబానికి 600000/-ఆరు లక్షల రూపాయలు ఆర్థిక సహాయం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు జి స్వర్ణ జ్యోతి, ఎస్ శైలజ, ఎస్ విజయ్ కుమార్, ప్రాంతీయ కన్వీనర్ టీవీఎస్ ప్రసాద్, బూర్గంపాడు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం సత్యనారాయణ, రమేష్, మహిళా నాయకురాలు జి సునీత,ఎంఎల్ ప్రసన్న, అనసూయ, భద్రాచలం ఉపాధ్యక్షులు ఎస్.అషాలత, రూపా వినయ్ పి విజయబాబు కొమరం శ్రీనివాస్ , భద్రాచలం ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కన్వీనర్ సిహెచ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## హైకోర్టు న్యాయమూర్తిని కలిసిన కలెక్టర్ జితేష్ వి పాటిల్..

**బూర్గంపహాడ్ ఆగస్టు 10 (జనంసాక్షి):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం సారపాక ఐటీసీ విశ్రాంత గృహానికి వచ్చిన భద్రాచలానికి చెందిన హైకోర్టు న్యాయమూర్తి భీమపాక నగేష్ ను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా హైకోర్టు జడ్జికి ఆయన పూలకుండీని అందించి పలు అంశాలపై చర్చించారు.

## పీఎస్ హెచ్ఎం పోస్టులు మంజూరు చేసి ఎస్జీటీలకు న్యాయం చేయాలి



**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):**

ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన పదోన్నతుల ప్రక్రియ ఉపాధ్యాయులను సంతోష పరిచిందని, కానీ ఎస్జీటీలు తమకు అన్యాయం జరిగిందని భావిస్తున్నారని,వారికి కూడా పది వేల ప్రైమరీ స్కూల్ హెచ్ఎం పోస్టులు మంజూరు చేసి ఉమ్మడి ప్రాతిపదికన బీఈడి వారికి కూడా ప్రమోషన్ అవకాశం కల్పించాలని డిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎం.సోమయ్య అన్నారు. జిల్లా కేంద్రంలోని ఆ సంఘ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.పెండింగ్ డిఏ లు మంజూరు చేయాలని,బదిలీ సమస్యలు వెంటనే పరిష్కరించాలన్నారు. బదిలీ అయిన ఉపాధ్యాయులందరిని రిలీవ్ చేయాలన్నారు.317జివో బాధిత ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సంఘ జిల్లా అధ్యక్షులు ఆర్.లింగయ్య, ప్రధానకార్యదర్శి బివి.రావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎం.దశరథ రామారావు, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు వెంకటేశ్వర్లు, పి.వెంకటేశ్వర్లు, కె.యోగానంద్, సిహెచ్.కవిత, జిల్లా ఉపాధ్యక్షులు కె.వేణు, జి.ఆనంద్ భాస్కర్, జె.రమణ జిల్లా కార్యదర్శి టి.ప్రభాకర్, బి.క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సుంకిశాల సైడ్ వాల్ కూలిపోవడంపై సమగ్ర దర్యాప్తు జరపాలి

- సిపిఐఎం పరిశీలన బృందం సందర్శన



**నల్గొండటౌన్, ఆగష్టు 10(జనంసాక్షి):**

సుంకిశాల ప్రాజెక్టు సైడ్ వాల్ కూలిపోవడంపై సమగ్ర దర్యాప్తు జరపాలని, అందుకు బాధ్యులైన వారిపై చట్ట రిత్యా చర్య తీసుకోవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. శనివారం నాడు సుంకిశాల ప్రాజెక్టు రిటైనింగ్ వాల్ పడిపోయిన ప్రాంతాన్ని సందర్శించి పరిశీలించారు. నిర్మాణం చేస్తున్న మెగా ఇంజనీరింగ్ కన్స్ట్రక్షన్ కంపెనీ కాల పరిమితిలో నిర్మాణం పూర్తి చేయకపోవడం వల్ల ఈ ప్రమాదం జరిగిందని తెలిపారు. దీనికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం ఈ ప్రాజెక్టుపై జరుగుతున్న పనులను పర్యవేక్షించడం లేదన్నారు. కూలిపోయిన సమయంలో పనిచేసే వాళ్ళు లేకపోవడం వల్ల ప్రాణ నష్టం జరగలేదన్నారు. పర్వేదుల నుండి సుంకిశాల ప్రాజెక్టు వరకు రోడ్డు అధ్వానంగా ఉన్నదని, రాష్ట్ర ప్రభుత్వం ప్రాజెక్టుకు అవసరమైన భూసేకరణ పనులు కూడా చేయలేదని చెప్పారు.నిర్మాణం చేస్తున్న సంస్థ కొన్ని జాగ్రత్తలు తీసుకొని ఉంటే ఈ ప్రమాదం జరిగి ఉండేది కాదని, వరదలు పైనుండి వస్తున్నప్పుడు సిమెంటు పనులు చేయడం, సరిగా క్యూరింగ్ కాలేదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం జరుగుతున్న పనులపై నిరంతరం పర్యవేక్షణ పెట్టి త్వరగా పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని సిపిఐఎం ప్రతినిధి బృందం ప్రభుత్వాన్ని కోరింది. ఈ ప్రతినిధి బృందంలో సిపిఐఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, నాయకులు బండా శ్రీశైలం, కూన్ రెడ్డి నాగిరెడ్డి, చిన్నపాక లక్ష్మీనారాయణ, మహమ్మద్ సలీం, పి నర్సిరెడ్డి, దండంపల్లి సత్తయ్య, షేక్ బషీర్, పోలే సత్యనారాయణ, దుబ్బ రామచంద్రం, బాపు రెడ్డి తదితరులు ఉన్నారు.

## గంజాయి సేవించి జీవితాలను నాశనం చేసుకోవద్దు

### గంజాయి సేవించి పట్టుబడిన 80 మంది యువకులకు వారి తల్లితండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్



**నల్గొండటౌన్, ఆగష్టు 10(జనంసాక్షి)**

నల్లగొండ జిల్లాను మాదక ద్రవ్యాల రహిత జిల్లాయే లక్ష్యంగా మిషన్ పరివర్తన్ లో బాగంగా జిల్లా యస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ రాములు నాయక్ ఆధ్వర్యంలో నల్లగొండ సబ్ డివిజన్ పరిదిలో గల నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి పర్యవేక్షణలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి దాదాపు 80 మంది గంజాయి సేవించి పట్టుబడిన యువకులకు వారి తల్లితండ్రుల సమక్షంలో గంజాయి సేవిస్తే ఆరోగ్యం పై పడే ప్రభావం, దాని వల్లనే కలిగే దుష్పరిణామాల, నష్టాల గురించి డాక్టర్ సైకియాట్రిస్ట్ అనిల్ గారిచే జిల్లా పోలీసు కార్యాలయంలో కౌన్సెలింగ్ ఇవ్వడం జరిగింది.ఈ సమావేశంలో అడిషనల్ యస్పీ మాట్లాడుతూ జిల్లా యస్పీ ఆదేశాల మేరకు మిషన్ పరివర్తన్ లో బాగంగా డ్రగ్ రహిత సమాజమే లక్ష్యంగా జిల్లా ను ఏర్పాటు చేయుటకు ప్రతి రోజూ స్పెషల్ డ్రైవ్ లు నిర్వహిస్తూన్నమని, గంజాయి విక్రయించిన, సేవించిన, అక్రమ రవాణా చేసిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ గంజాయి యుక్త వయస్సులో సేవించి దానికి అలవాటు పడి మీ యొక్క భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని అన్నారు. యువత మాదక ద్రవ్యాల అలవాటు పడకుండా తల్లితండ్రుల పై బాధ్యత ఉందని అన్నారు.ఒక్క సారి గంజాయి,డ్రగ్స్ కి అలవాటు పడితే ఆర్థికంగా,ఆరోగ్యం పై అనేక రకాలుగా ప్రభావం పడుతుందని అన్నారు.ఎవరైనా డ్రగ్స్, గంజాయి విక్రయించిన, రవాణా చేసిన, సేవించినట్లు తెలిస్తే వెంటనే డ్రగ్ కంట్రోల్ నంబర్ 8712670266 సమాచారం అందించాలని వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుంది అన్నారు.ఈ కార్యక్రమంలో నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి నార్కట్ పల్లి సిఐ నాగరాజు, ఆర్ ఐ సంతోష్,యస్.ఐ లు నాగరాజు, ధర్మా,క్రాంతి కుమార్, విష్ణు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మీ ఫోన్ పోయిందా.. ఈ కొత్త అప్లికేషన్‌తో కనుక్కోవడం ఇక ఈజీ

10 లక్షల విలువ గల యాభై ఫోన్లను (సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్) ద్వారా వెతికి బాధితులకు అందజేత

మొబైల్ ఫోన్ పోయిన,చోరికి గురైనా www.ceir.gov.in పోర్టల్ నందు పిర్యాదు చేసుకోండి

కె. శివరాం రెడ్డి డియస్పి నల్లగొండ





**నల్గొండటౌన్, ఆగష్టు 10(జనంసాక్షి)**

సిఈఐఆర్ పోర్టల్ ద్వారా నల్లగొండ 2 టౌన్ పరిధిలో గత రెండు నెలలుగా పోగొట్టుకున్న, చోరికి గురైన మొబైల్ ఫోన్లను డీఎస్పీ కార్యాలయంలో 50 మంది బాధితులకు జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో నల్లగొండ డిఎస్పీ అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ పోయిన లేదా దొంగలించబడిన మొబైల్ ఫోన్లను త్వరితగతిన పట్టుకోవడానికి సిఈఐఆర్ (సెంట్రల్ ఈక్వయిప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్) అనే వెబ్ సైట్ లో సంబంధిత వివరాలను నమోదు చేసుకున్నట్లైతే అలాంటి మొబైల్స్ ను ఈ పోర్టల్ ద్వారా సులభంగా స్వాధీనం చేసుకునే ఆస్కారం ఉంటుంది అని తెలిపారు. ఈ పోర్టల్ యొక్క ఆవశ్యకతను తెలుపుతూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నమని, ఎవరైతే వినియోగదారులు వారి పోయిన మొబైల్స్ వివరాలను ఈ రిపోర్టర్ లో నమోదు చేసుకోవడం వల్ల సులువుగా గుర్తించడం జరుగుతుంది అని తెలిపారు.సిఈఐఆర్ (సెంట్రల్ ఈక్వయిప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్)ఎలా పనిచేస్తుంది కేంద్ర టెలికాం మంత్రిత్వ శాఖా ఆధ్వర్యంలో సిఈఐఆర్ (సెంట్రల్ ఈక్వయిప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్)సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ ప్రవేశపెట్టింది. ఇందుకోసం www.ceir.gov.in వెబ్ సైట్ లో లాగిన్ కావాలి. అందులో రెక్వెస్ట్ ఫర్ బ్లాకింగ్ లాస్ట్/స్టోలెన్ మొబైల్ లింక్ కనబడుతుంది. దానిపై క్లిక్ చేయాలి పోయిన చరవాణి లోని నంబర్లు,ఐఎంఇఐ నంబర్లు, కంపెనీ పేరు, మోడల్, కొన్న బిల్లు అప్లోడ్ చేయాలి. మొబైల్ ఏ రోజు ఎక్కడ పోయింది, రాష్ట్రం, జిల్లా, పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేసిన వివరాలు నమోదు చేయాలి. చివరగా వినియోగదారుడి పేరు, చిరునామా, గుర్తింపు కార్డు, ఈ-మెయిల్ ఐడి, ఓటిపి (ఓటీపీ) కోసం మరో చరవాణి నెంబర్ ఇవ్వాలి. ఇదంతా పూర్తయిన తర్వాత ఒక ఐడి నెంబర్ వస్తుంది సంబంధిత ఐడి ఫోన్ స్టేటస్ తెలుసుకోవచ్చు. మొబైల్ ఏ కంపెనీ అయినా సీఈఐఆర్ విధానం ద్వారా ఫోన్ పని చేయకుండా చేస్తుంది. చరవాణి దొరికిన తర్వాత వినియోగదారుడు అదే వెబ్సైట్లోకి వెళ్లి అన్ బ్లాక్/ఫౌండ్ మొబైల్ అనే లింక్ పై క్లిక్ చేయాలి. ఐడి నమోదు చేయగానే ఫోన్ అన్ బ్లాక్ అవుతుంది. చరవాణి పోయిన వెంటనే తమ పరిధిలోని పోలీసులకు సమాచారం అందించాలని సిఈఐ ఆర్ (సెంట్రల్ ఈక్వయిప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్) సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ అప్లికేషన్ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ సందర్భంగా సాంకేతికను ఉపయోగించి మొబైల్ ఫోన్లను వెతికి పట్టుకొని ఉత్తమ ప్రతిభ కనబరిచి 2 టౌన్ యస్.ఐ నాగరాజు,కానిస్టేబుల్ బాలకోటి,నాగరాజులను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో నల్గొండ 2 టౌన్ సిఐ డానియల్,యస్.ఐ నాగరాజు, కానిస్టేబుల్ బాలకోటి,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ హబ్ గా మారుతున్న సూర్యాపేట



**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):**

సూర్యాపేట పట్టణం మెడికల్ హబ్ గా మారుతుందని ప్రముఖ వైద్యులు డాక్టర్ వూర రామ్మూర్తి యాదవ్ అన్నారు.శనివారం జిల్లా కేంద్రం లోని విద్యానగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన వినూత్న డెంటల్ హాస్పిటల్ ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. జిల్లా ప్రజలు వైద్య సేవల కోసం హైదరాబాదుకు వెళ్లాల్సిన అవసరం లేకుండా కార్డియాలజీ, న్యూరాలజీ, గ్యాస్ట్రో ఎంట్రాలజీ, నెఫ్రాలజీ వంటి ఆధునిక వైద్య సేవలు సూర్యాపేటలో అందుబాటులోకి వచ్చాయని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనంతరం వినూత్న డెంటల్ హాస్పిటల్ డాక్టర్ ప్రవల్లిక మాట్లాడుతూ మూడు రోజుల పాటు తమ ఆసుపత్రి నందు 50శాతం డిస్కౌంట్ తో వైద్యం అందించబడుతుందని అన్నారు.ఈ సౌకర్యాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో వినూత్న హాస్పిటల్ యాజమాన్యం నగేష్, మధుకర్, డాక్టర్ ఉదయ్, డాక్టర్ రిజ్వాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ రైతులకు సబ్సిడీ వెంటనే విడుదల చేయాలి



**బోనకల్, ఆగస్టు 10 (జనంసాక్షి):**

ఆయిల్ పామ్ సాగు దారుల కు రాష్ట్ర ప్రభుత్వం అందించే సబ్సిడీ వెంటనే అందించాలని, పామాయిల్ కి ప్రభుత్వం కనీస మద్దతు ధర నిర్ణయం చేయాలని పామాయిల్ రైతు సంఘం నాయకులు తుంబూరు మహేశ్వర రెడ్డి, కొక్కెరపాటి పుల్లయ్య తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. రైతు సంఘం బృందం బోనకల్ మండలంలో శనివారం పామాయిల్ తోటలను పరిశీలించారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు అధ్యయనం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, పామాయిల్ రైతు సంఘం నాయకులు తుంబూరు మహేశ్వర రెడ్డి కొక్కిరపాటి పుల్లయ్య మాట్లాడుతూ ఆయిల్ పామ్ కు కనీస మద్దతు ధర లేకపోవడంతో రైతులు హెచ్చుతగ్గు ధరలతో పామాయిల్ సాగు చేసి రైతులు నష్టపోతున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమిష్టి బాధ్యత తో పామాయిల్ టన్ను ధర ఇరవై వేల రూపాయలు నిర్ణయం చేయాలని డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లా పామాయిల్ తోటల్లో అంతర పంట సాగు సబ్సిడీ రైతులకు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పామాయిల్ రైతు సంఘం నాయకులు శ్రీనివాసరెడ్డి, రైతులు పారుపల్లి పూర్ణ చంద్రరావు, సత్యనారాయణ, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బోనాలు

**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):**

తెలంగాణ సంస్కృతి,సాంప్రదాయాలకు ప్రతీక బోనాల పండుగ అని ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి అన్నారు.సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఆదివారం జరిగే ఊర ముత్యాలమ్మ అమ్మవారి బోనాల మహోత్సవం సందర్భంగా 25వ వార్డులో కోడి లక్ష్మయ్య నరసమ్మ ఇంటి నుంచి కోడి శివకు తొలి బోనం ఎత్తి అమ్మవారికి పట్టు చీర, పసుపు కుంకుమ, గాజులు, జల బిందెలను ఊరేగింపుగా తీసుకెళ్లి అమ్మవారికి సమర్పించి మాట్లాడారు.వర్షాకాలంలో ప్రజలు ఎలాంటి వ్యాధుల బారిన పడకుండా వెయ్యి కండ్లతో కాపాడమని అమ్మవారిని మొక్కే పండుగ బోనాల ఉత్సవం అన్నారు.నేడు నిర్వహించే బోనాల మహోత్సవాన్ని ప్రజలు ప్రశాంత వాతావరణంలో ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## రోటరీక్లబ్ ఆఫ్ రివర్సైడ్ నూతన కార్యవర్గం ఎన్నిక

### రోటరీ సేవలు అభినందనీయం - ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు



**భద్రాచలం, ఆగస్టు 10 (జనంసాక్షి):**

రోటరీక్లబ్ ఆఫ్ రివర్సైడ్ భద్రాచలం తాజా, మాజీ అధ్యక్షులు రోటేరియన్ బూసిరెడ్డి నాగార్జున రెడ్డి ఆధ్వర్యంలో మంచి కార్యక్రమాలు జరిగాయని ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు అభినందించారు. శనివారం పట్టణంలోని కూనవరం రోడ్లో గల అన్నపూర్ణ ఫంక్షన్ హాల్ నందు రోటరీక్లబ్ ఆఫ్ రివర్సైడ్ భద్రాచలం 4వ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. రోటరీ క్లబ్బులు చేస్తున్న ప్రస్తుత సేవలతో పాటుగా గిరిజన ప్రాంతంలో చిన్నచిన్న చెక్ డామ్స్, చెరువుల మరమ్మత్తులు, విద్యా వైద్యంపై కూడా ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని అన్నారు. గతంలో చేసిన కార్యక్రమాల కంటే డా.రమేష్ బాబు ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు జరుగాలని ఎమ్మెల్యే వేంకటరావు పేర్కొన్నారు.తెలుగు రాష్ట్రాల తాజా, మాజీ గవర్నర్ డా.బూసిరెడ్డి శంకర్ రెడ్డి మాట్లాడుతూ రోటరీక్లబ్‌లు నిరుపేద ప్రజలకు సేవలందిం చాలని, విద్యార్థుల చదువుకు సహాయ సహ కారాలందించాలని, హెల్త్ క్యాంపుల ద్వారా వైద్య సేవలు అందించాలని సూచించారు. ఈనెల 31న మరియూ సెప్టెంబర్ ఒకటో తేదీన, రెండు రోజులూ రోటరీ రివర్సైడ్భద్రాచలం మరియూ ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్స్ వారి ఉన్నత శ్రేణి కార్పొరేట్ హాస్పిటల్ వారి సహకారంతో వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో రోటరీక్లబ్ ఆఫ్ రివర్సైడ్-భద్రాచలం అధ్యక్షులుగా ఎన్నికైన రోటేరియన్ డా.మడిపెద్ది రమేష్ బాబు, కార్యదర్శిగా రోటేరియన్ గంజి సంపత్, ట్రెజరర్గా రోటేరియన్ ధనకొండ రాఘవయ్యల చేత తాజా మాజీ గవర్నరు డా.బురిసిరెడ్డి శంకర్ రెడ్డి ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ గవర్నర్ డి.సాంబ శివరావు, అసిస్టెంట్ గవర్నర్ పి.భూషణ్ రావు, వైద్యులు డా.దేవరాజ్, డా.విజయరావు, డా. రామకృష్ణ, డా.రమేష్, పుర ప్రముఖులు నూతన కార్యవర్గ సభ్యుల కుటుంబ సభ్యులు, మిత్రులు శ్రేయోభిలాషులు, రివర్ సైడ్ క్లబ్ సభ్యులు మంగళగిరి హనుమంతరావు, ఐతం రాజు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# డిపాజిట్, రుణాలపై దృష్టి పెట్టాలి

- ప్రభుత్వ బ్యాంకులకు ఆర్థిక మంత్రి సూచన

**న్యూఢిల్లీ ఆగస్టు 10 (జనంసాక్షి) :** బ్యాంకులు తమ ప్రధాన వ్యాపారం-డిపాజిట్ సేకరణ, రుణాలపై దృష్టి సారించడం ముఖ్యమని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. ఆగస్టు 10న కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి, ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్‌తో కలిసి ఆమె సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ ఆఫ్ రిజర్వ్‌ని ఉద్దేశించి ప్రసంగించారు. డిపాజిట్ సేకరణ నెమ్మదిగా ఉండటంపై సీతారామన్ ఆందోళన వ్యక్తం చేశారు. "బ్యాంకులు డిపాజిట్లను ఆకర్షణీయంగా చేయాల్సిన అవసరం ఉంది" అని ఆమె నొక్కి చెప్పారు. ఇప్పుడు చిన్న పొదుపుదారులు కూడా స్టాక్ మార్కెట్ వంటి ప్రత్యామ్నాయ పెట్టుబడి ఎంపికలను కలిగి ఉన్నారు. డిపాజిట్లను సమీకరించడానికి, డిపాజిట్లు, రుణాల మధ్య పెరుగుతున్న అసమతుల్యతను పరిష్కరించడానికి బ్యాంకులు వినూత్న, ఆకర్షణీయమైన పథకాలను అభివృద్ధి చేయాలని ఆమె కోరారు. ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ కూడా ఇదే మాట్లాడారు. వడ్డీ రేట్లు క్రమబద్ధీకరించబడినప్పటికీ, నిధులను ఆకర్షించడానికి బ్యాంకులు తరచుగా డిపాజిట్ రేట్లను పెంచుతాయి. పెరుగుతున్న క్రెడిట్ డిమాండ్‌కు అనుగుణంగా బ్యాంకులు స్వల్పకాలిక నాన్-రిటైల్ డిపాజిట్లు, ఇతర సాధనాల వైపు ఎక్కువగా మొగ్గు చూపుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ఆర్బీఐ ద్రవ్య విధాన సమావేశం వివరాలను వెల్లడిస్తూ దాస్.. బ్యాంకింగ్ రంగంలో డిపాజిట్లు, రుణాల మధ్య పెరుగుతున్న అసమతుల్యత గురించి కూడా ఆందోళన వ్యక్తం చేశారు. పెరుగుతున్న క్రెడిట్ డిమాండ్‌ను నెరవేర్చడానికి బ్యాంకులు స్వల్పకాలిక నాన్-రిటైల్ డిపాజిట్లు, ఇతర బాధ్యత సాధనాలపై ఎక్కువగా ఆధారపడుతున్నాయని ఆయన పేర్కొన్నారు.



ఆర్థిక మంత్రి బ్యాంకులతో మరింత సన్నిహితంగా ఉండాలని యోచిస్తున్నారు. ప్రత్యేకించి ప్రాధాన్యతా రంగ రుణాలు, డిపాజిట్ సేకరణను పెంచే వ్యూహాలపై బ్యాంకులతో చర్చిస్తున్నట్లు తెలుస్తోంది. "బ్యాంకులతో నా దృష్టి అదే విధంగా ఉంటుంది. ప్రాధాన్యతా రంగ రుణాల కోసం నేను బ్యాంకులను కలుస్తాను " అని ఆమె చెప్పారు.




## ఐస్ మేక్ రిఫ్రిజిరేషన్ లిమిటెడ్ కంపెనీ ఆదాయంలో 7.58 శాతం వృద్ధి



**హైదరాబాద్, ఆగస్టు 10 (జనంసాక్షి) :** భారతదేశంలో 50 రకాల రిఫ్రిజిరేషన్ పరికరాల ప్రముఖ తయారీదారు, ఐస్ మేక్ రిఫ్రిజిరేషన్ లిమిటెడ్ జూన్ 30, 2024న ముగిసిన ఆర్థిక సంవత్సరం 2025 మొదటి త్రైమాసికానికి తమ ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. గత ఆర్థిక సంవత్సరం ఇదే త్రైమాసికంలో రూ.79.31 కోట్లతో పోలిస్తే, కంపెనీ ఏకీకృత ఆదాయ వృద్ధి 7.58% తో రూ.85.33 కోట్లకు చేరుకుంది. అయితే, వ్యూహాత్మక రిక్రూట్‌మెంట్‌లు మరియు ఇతర నిర్వహణ ఖర్చులు పెరిగిన కారణంగా, 2025కి ఏకీకృత నికర లాభం 32% క్షీణించి రూ. 3.64 కోట్లకు చేరింది. ఇది అంతకుముందు ఆర్థిక సంవత్సరం ఇదే త్రైమాసికంలో రూ. 5.36 కోట్లుగా వుంది. ఈ త్రైమాసికంలో, ఐస్ మేక్ గత సంవత్సరం ఇదే కాలంలో ఎబిట్డా రూ. 8.34 కోట్లతో పోలిస్తే రూ. 6.13 కోట్ల ఎబిట్డా ను నమోదు చేసింది, ఎబిట్డా మార్జిన్ 7.19% కాగా ప్రతి షేరుకు వార్షికేతర ఆదాయాలు రూ. 2.35గా ఉంది.

ఐస్ మేక్ రిఫ్రిజిరేషన్ లిమిటెడ్ సిఎండి చంద్రకాంత్ పటేల్ మాట్లాడుతూ ఈ త్రైమాసికంలో సవాళ్లు ఉన్నప్పటికీ స్థిరమైన ఆదాయ వృద్ధిని సాధించామన్నారు. కొత్త ప్రాజెక్ట్‌ల కోసం వ్యూహాత్మక నియామకాలు, విదేశాల్లోని ప్రాజెక్ట్ మెషినరీకి అధిక ప్రయాణ ఖర్చుల కారణంగా ఖర్చులు పెరిగాయని, ఈ ఆర్థిక సంవత్సరంలో భారతదేశ వృద్ధి 7% కంటే ఎక్కువగా ఉంటుందని, ఐఎంఎఫ్ అంచనా వేయడంతో, మా వ్యాపార పరంగా దీర్ఘకాల అవకాశాలు ఆశాజనకంగా ఉన్నాయని తెలిపారు. తమ వద్ద బలమైన ఆర్డర్ బుక్ ఉందని, దాదాపు 25-30% వార్షిక వృద్ధి రేటును కొనసాగించేందుకు అది తోడ్పడనుందని తెలిపారు.

| నెక్ గుడ్ల ధరలు | ఫామ్‌గేట్ | డజన్ |
| --- | --- | --- |
| హైదరాబాద్ | ₹ 407 | ₹ 49 |
| వరంగల్ | ₹ 407 | ₹49 |

**బంగారం ధరలు** (10 గ్రాములు)

హైదరాబాద్

₹70,310 (24 క్యారెట్లు)

₹64,450 (22 క్యారెట్లు)

చెన్నై

₹64,450 (22 క్యారెట్లు)

₹70,310 (24 క్యారెట్లు)

**వెండి ధరలు (కేజీ)**

హైదరాబాద్

₹ 88,100

# సిస్కోలో లేఆఫ్స్




- 4వేల మంది ఉద్యోగుల తొలగింపు!

**హైదరాబాద్, ఆగస్టు 10 (జనంసాక్షి) :** ఇటీవల ఇంటెల్ భారీ సంఖ్యలో ఉద్యోగులను తొలగిస్తామని ప్రకటించిన సంగతి తెలిసిందే. తాజాగా మరో కంపెనీ కూడా ఉద్యోగుల కోత ఉంటుందని ప్రకటించింది. ప్రముఖ నెట్ వర్కింగ్ కంపెనీ సిస్కో ఈ సంవత్సరం రెండవ రౌండ్ తొలగింపులను అమలు చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. కంపెనీ సైబర్ సెక్యూరిటీ, ఏఐ వంటి అధిక-వృద్ధి రంగాల వైపు దృష్టి సారించినందున వేలాది మంది ఉద్యోగులను లక్ష్యంగా చేసుకుంది. తగ్గిన డిమాండ్, సరఫరాల్లో అంతరాయం వల్ల కంపెనీ తన ప్రధాన వ్యాపారంలో సవాళ్లను ఎదుర్కొంటోంది. దీంతో ఉద్యోగులను తొలగించాలని నిర్ణయించినట్లు సమాచారం. కంపెనీ రెండో రౌండ్ లో 4,000 మంది ఉద్యోగులను తొలగించే అవకాశం ఉందని వార్తలు వస్తున్నాయి. 2025 నాటికి ఏఐ ఉత్పత్తుల ఆర్డర్‌లో బిలియన్‌కు చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకున సిస్కో. ఖర్చులు తగ్గించుకునే ప్రయత్నంలో లే ఆఫ్స్ ప్రకటించే అవకాశం ఉంది."ఫిబ్రవరిలో సిస్కో తొలగించిన 4,000 మంది ఉద్యోగుల కంటే ప్రభావితమైన వ్యక్తుల సంఖ్య సమానంగా లేదా కొంచెం ఎక్కువగా ఉండవచ్చు, కంపెనీ నాల్గో త్రైమాసిక ఫలితాలతో బుధవారం ప్రకటించనున్నారు" అని నివేదిక పేర్కొంది.

జులై 2023 నాటికి సిస్కో సుమారు 84,900 మంది ఉద్యోగులను కలిగి ఉంది. ఫిబ్రవరిలో 4 వేల మంది ఉద్యోగులను తొలగించింది. ఇంటర్నెట్ ట్రాఫిక్‌ను డైరెక్ట్ చేసే రూటర్లు, స్విచ్‌ల తయారీలో అగ్రగామిగా ఉన్న కంపెనీ, దాని ప్రధాన వ్యాపారంలో మందగించిన డిమాండ్, సరఫరా గొలుసు సవాళ్లను ఎదుర్కొంటోంది. మార్చిలో సైబర్ సెక్యూరిటీ సంస్థ స్ప్లంక్‌ని 28 బిలియన్ల డాలర్ల కొనుగోలుతో సహా, దాని సబ్‌స్క్రిప్షన్ సేవలను పెంచడం ద్వారా వన్-టైమ్ పరికరాల అమ్మకాలపై ఆధారపడటాన్ని తగ్గించే లక్ష్యంతో ఉంది.

2025 నాటికి ఏఐ ఉత్పత్తి ఆర్డర్‌లలో 1 బిలియన్ డాలర్ల లక్ష్యంతో సిస్కో తన సమర్పణలలో ఏఐని ఏకీకృతం చేస్తోంది. జూన్‌లో కంపెనీ కోహెరే,మిస్ట్రాల్ ఏఐ, స్కేల్ ఏఐ వంటి ఏఐ స్టార్టప్‌లలో పెట్టుబడి పెట్టడానికి 1 బిలియన్ డాలర్ల ఫండ్‌ను ప్రారంభించింది. ఇది మరింత పటిష్టంగా మారింది. ఏఐ స్పేస్ పట్ల దాని నిబద్ధత. ఏఐ సైబర్ సెక్యూరిటీపై ఈ ఫోకస్ మారుతున్న సాంకేతిక ల్యాండ్‌స్కేప్‌ను నావిగేట్ చేయడానికి విస్తృత వ్యూహంలో భాగంగా ఫండ్ ను ప్రారంభించింది. ఏఐలో గణనీయమైన పెట్టుబడులను ఆఫ్‌సెట్ చేయడానికి కంపెనీలు ఖర్చులను తగ్గించుకునే సాంకేతిక పరిశ్రమలో విస్తృత ధోరణి మధ్య తొలగింపుల ప్రకటన వచ్చింది.

## 8 రైల్వే ప్రాజెక్టులకు కేంద్రం ఆమోదం

**న్యూఢిల్లీ, ఆగస్టు 10 (జనంసాక్షి) :** 24,657 కోట్ల రూపాయల విలువైన 8 రైల్వే ప్రాజెక్టులకు ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ ఆగస్టు 9న ఆమోదం తెలిపింది. గిరిజనుల ప్రాబల్యం ఉన్న జిల్లాల్లో అభివృద్ధి ప్రక్రియను ప్రోత్సహిస్తున్నట్లు కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ 8 ప్రాజెక్టుల్లో మూడింటిని ఒడిశాలోని దక్షిణ, పశ్చిమ ప్రాంతాల్లో అభివృద్ధి చేయనున్నట్లు మంత్రి తెలిపారు. అంతేకాకుండా ఈ ప్రాజెక్టులు ఒడిశా, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, జార్ఖండ్, బీహార్, తెలంగాణ. పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లోని 14 జిల్లాలను కవర్ చేస్తాయన్నారు. ప్రస్తుత రైల్వే నెట్‌వర్క్‌ను ఈ ప్రాజెక్టులు సుమారు 900 కి.మీ పెంచుతుందని మంత్రి తెలిపారు. ఈ ప్రాజెక్టుల కింద, తూర్పు సింగ్‌బం, భద్రాద్రి కొత్తగూడెం, మల్కన్‌గిరి, కలహండి, నబరంగ్‌పూర్, రాయగడ), దాదాపు 510 గ్రామాలు, సుమారు 40 లక్షల మంది ప్రజలతో సహా 6 "కాంక్షాత్మక జిల్లాలకు" కనెక్టివిటీని పెంచడానికి 64 కొత్త స్టేషన్‌లు నిర్మించనున్నట్లు తెలిపారు.






# 17 నెలల తరవాత టీ తాగుతున్నా

- భార్యతో కలిసి టీ తాగుతున్న ఫోటో విడుదల
- రాజ్‌ఘాట్‌లో మహాత్ముడికి నివాళి
- హనుమాన్ దేవాలయంలో పూజలు
- ఆప్ నేత మనీష్ సిసోడియా దినచర్య ప్రారంభం



**న్యూఢిల్లీ, ఆగస్ట్10 (జనంసాక్షి) :** ఆలస్యంగానైనా నిజాయితీ, సత్యమే గెలిచాయని ఢిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీశ్ సిసోడియా అన్నారు. ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో అరెస్టయ్యి 570 రోజులకుపైగా జైల్లో ఉన్న మనీశ్‌సిసోడియాకు బెయిల్ లభించడంతో.. శుక్రవారం ఆయన జైలు నుంచి విడుదలయ్యారు. శనివారం ఉదయాన్నే కన్నాట్ ప్లేస్‌లోని హనుమాన్ దేవాలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మనీశ్‌సిసోడియాతో పాటు పలువురు ఆప్ నేతలు కూడా ఉన్నారు. సిసోడియా మాట్లాడుతూ.. భజరంగ్ బలి ఆశీర్వాదంతోనే తాను జైలు నుంచి బయటకు వచ్చానని చెప్పారు. త్వరలో సీఎం కేజ్రీవాల్ కూడా భజరంగ్ ఆశీర్వాదంతో జైలు నుంచి విడుదలవుతారని అన్నారు. ఆ తర్వాత సిసోడియా సహా ఆప్ నేతలంతా మహాత్మాగాంధీ స్మారకమైన రాజ్‌ఘాట్‌కు వెళ్లి గాంధీజీకి నివాళులు అర్పించారు. ఆ తర్వాత ఢిల్లీలోని ఆమ్ ఆద్మీ పార్టీ హెడ్‌క్వార్టర్స్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సిసోడియా మాట్లాడుతూ.. ఆలస్యమైనా ఆఖరికి నిజాయితీ, సత్యమే గెలిచాయని వ్యాఖ్యానించారు. ఈ కష్టకాలం తనకు మానసికంగా మరింత బలాన్నిచ్చిందని సిసోడియా చెప్పారు. ఓ ఏడెనిమిది నెలల్లో తనకు న్యాయం జరుగుతుందని భావించానని, కానీ 17 నెలల కాలం పట్టిందని అన్నారు. ఆలస్యమైనా సత్యమే గెలువడం సంతోషకరమని చెప్పారు. ఈ కష్టకాలం తనకు మానసికంగా మరింత బలాన్నిచ్చిందని సిసోడియా చెప్పారు. బీజేపీ ప్రభుత్వ నియంతృత్వ పోకడలపై ప్రతిపక్ష కూటమి ఏకతాటిపైకి వచ్చి పోరాడాల్సిన అవసరం ఉందని సిసోడియా అన్నారు. ఇవాళ జైల్లో ఉన్నది ఆప్ కార్యకర్తలు, నేతలేగదా మనకెందుకు అనుకుంటే..రేపు మీ వంతు కూడా రావచ్చని వ్యాఖ్యానించారు. అందరం ఒక్కతాటిపైకి వచ్చి పోరాడితే నియంతృత్వం అంతమ వుతుందని, కేజ్రీవాల్ కేవలం 24 గంటల్లోనే జైలు నుంచి బయటికి వస్తాడని అన్నారు. ఇకపోతే మనీలాండ రింగ్‌తో ముడిపడిన ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో అరెస్టయిన ఢిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీశ్ సిసోదియా 17 నెలల తర్వాత జైలు నుంచి విడుదలయ్యారు. ఈ సందర్భంగా ఆయన శనివారం ఉదయం తొలిపోస్టు పెట్టారు. ఇంట్లో తన సతీమణితో కలిసి టీ తాగుతున్న చిత్రాన్ని షేర్ చేశారు. 17 నెలలకు లభించిన స్వేచ్ఛ తర్వాత ఉదయం ఇంట్లో టీ తాగుతున్నాను. భారతీయులందరికీ రాజ్యాంగం స్వేచ్ఛగా జీవించే హక్కు కల్పించింది. ప్రతిఒక్కరితో కలిసి స్వేచ్ఛా వాయువులు పీల్చుకునే హక్కును ఆ దేవుడు మనందరికీ ఇచ్చాడు' అని సిసోదియా పోస్టు పెట్టారు. మద్యం కుంభకోణం కేసులో గతేడాది ఫిబ్రవరి 26న సీబీఐ అధికారులు అప్పటి ఢిల్లీ ఉప ముఖ్యమంత్రి మనీశ్ సిసోదియాను అరెస్టు చేయగా, ఆ తర్వాత కొన్ని రోజులకు ఈడీ కూడా కస్టడీలోకి తీసుకుంది. అరెస్టయిన రెండు రోజుల తర్వాత ఉప ముఖ్యమంత్రి పదవికి సిసోదియా రాజీనామా చేశారు. అప్పటినుంచి గత 17 నెలలకు పైగా జైల్లోనే ఉన్నారు. ఆయన బెయిల్ అభ్యర్థనలు పలుమార్లు తిరస్కరణకు గురికావడంతో సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఏ నిందితుడినీ కాలపరిమితి లేకుండా జైలులో ఉంచలేరు. కేసు విచారణలో పురోగతి లేకపోయినా.. ఒక పరిమితి దాటిన తర్వాత ఆ వ్యక్తిని జైల్లో ఉంచడం సరికాదు. అలాకాదంటే ఆ వ్యక్తి హక్కులను హరించడమే అవుతుంది. బెయిల్‌కు దరఖాస్తు చేసుకోవడం, ఉపశమనం పొందడం నిందితుల హక్కు' అని సుప్రీంకోర్టు ధర్మాసనం పేర్కొంది. మనీశ్ సిసోదియా సమాజంలో బలమైన సంబంధాలు ఉన్న వ్యక్తి అని, ఆయన విదేశాలకు పారిపోయే అవకాశమే లేదని అభిప్రాయపడింది. సిసోదియా బెయిల్ అభ్యర్థనలను తోసిపుచ్చుతూ మే 21న ఢిల్లీ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను కొట్టివేసింది. అలాగే కొన్ని షరతులు విధించింది. నిందితుడు తన పాస్‌పోర్ట్‌ను ట్రయల్‌కోర్టుకు అప్పగించాలని, సాక్షులను ప్రభావితం చేయకూడదని ఆదేశించింది. ప్రతి సోమవారం,గురువారం ఉదయం దర్యాప్తు అధికారి ఎదుట హాజరుకావాలని స్పష్టంచేసింది. ప్రజాస్వామ్యం, రాజ్యాంగం వల్లే తాను బెయిల్‌పై రాగలిగానని తిహాడ్ జైలు నుంచి వెలుపలికి వచ్చిన సిసోదియా అన్నారు. ఇదే జైలులో ఉన్న ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ కూడా త్వరలోనే విడుదలవుతారనే ఆశాభావం వ్యక్తంచేశారు. దీనిపై భాజపా స్పందించింది. ఆప్ నేతల విమర్శలపై భాజపా తీవ్రంగా స్పందించింది. బెయిల్ వచ్చిందని మరీ ఆనందపడొద్దని కౌంటర్ ఇచ్చింది. కోర్టు తీర్పులను భాజపా గౌరవిస్తుంది. కానీ, బెయిల్ వచ్చినంత మాత్రాన.. కేసు నుంచి విముక్తి లభించినట్లు కాదు. ఇది తాత్కాలిక ఉపశమనం మాత్రమే. దీనిపై దర్యాప్తు జరుగుతోందని వ్యాఖ్యానించింది.

# మహనీయుల జీవిత చరిత్రతో మ్యూజియం

- అమరావతిలో ఏర్పాటు చేయడం సముచితం
- కుప్పుస్వామి చౌదరి విగ్రహావిష్కరణలో వెంకయ్య నాయుడు

**బాపట్ల, ఆగస్ట్10 (జనంసాక్షి) :** రాజధాని అమరావతిలో మహనీయుల జీవిత చరిత్రతో మ్యూజియం ఏర్పాటు చేయాలని మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు ఆకాంక్షించారు. మహనీయుల జీవిత చరిత్రలు నేటి తరాలకు తెలియజేయాల్సిన అవసరం ఉందని అన్నారు. జాగర్లమూడిలో మాజీ ఎమ్మెల్యే కుప్పుస్వామి చౌదరి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి వెంకయ్య నాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా ఆయనకు ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య.. చీరాల రైల్వేస్టేషన్‌లో ఘనస్వాగతం పలికారు. పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. అనంతరం వెంకయ్య నాయుడు విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన వెంట పలువురు నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు, అభిమానులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు మాట్లాడుతూ.. నిస్వార్థ సేవా మూర్తి మాజీ ఎమ్మెల్యే కుప్పుస్వామి చౌదరి. దాతృత్వం, మానవత్వం, పాలన దక్షత, స్నేహ సౌరభం కలిగిన వ్యక్తి కుప్పుస్వామి. అన్నదానం కన్నా విద్యా దానం గొప్పదని చెప్పిన మహనీయుడు. అలాంటి వారి గురించి నేటి తరాలకు తెలియాలి. అమరావతిలో వారి చరిత్రలతో మ్యూజియం ఏర్పాటు చేయాలి. ప్రభుత్వాలు సైతం పల్లెల వైపు చూడని సమయంలో గ్రామాల అభివృద్ధికి వారు కృషి చేశారు. రాజకీయ నాయకులకు సానుకూల దృక్పథం ఉండాలి. గత ప్రభుత్వంలో ఏపీ అసెంబ్లీలో బూతులు మాట్లాడారు. అలాంటి వారికి బూత్‌లో ఓట్లు వేయకుండా ప్రజలు బుద్ధి చెప్పారు. ప్రజా జీవితంలో ఉన్న నాయకులు హుందాగా వ్యవహరించాలి. రాజకీయాల్లో నేను ఒక్కటే మార్గం.. ఒక్కటే పార్టీలో ముందుకు సాగాను. పిల్లలందరూ అమ్మమ్మ, తాతయ్య, నాయనమ్మలతో గడిపే విధంగా తల్లిదండ్రులు ప్రోత్సహించాలి. అలా చేస్తేనే వారికి మన సంప్రదాయాలు, విలువలు తెలుస్తాయి. నా చిన్నతనంలోనే మా అమ్మ గేదె పొడిచి చనిపోయారు. అమ్మమ్మ, తాతయ్యల వద్దే లోకజ్ఞానం నేర్చుకున్నా. తాతతో కలిసి పొలం పనులకు వెళ్లేవాడిని. వ్యవసాయం మన సంస్కృతి, సంప్రదాయం అని తెలిసేలా పిల్లలను తీర్చిదిద్దాలి' అని అన్నారు.

# దేశంలో పెరుగుతున్న సైబర్ నేరాలు

- చదువుకున్న వారు సైతం మోసపోతున్నారు
- అవగాహనా వాకథాన్‌లో హోంమంత్రి అనిత



**విజయవాడ, ఆగస్ట్10 (జనంసాక్షి) :** దేశంలో సైబర్ నేరాలు పెరుగుతున్నాయని, చదువుకున్న వారు సైతం మోసపోతున్నారని ఏపీ హోం మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. 4 నెలల్లోనే దేశవ్యాప్తంగా రూ.1730 కోట్ల విలువైన సైబర్ నేరాలు జరిగాయని అనిత తెలిపారు. సైబర్ నేరాలపై అవగాహన కోసం విజయవాడలో వాకథాన్ నిర్వహించారు. 16 రకాల సైబర్ మోసాలపై అవగాహన, ఫిర్యాదుల కోసం రూపొందించిన యాప్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. దేశంలో 24 శాతం వరకు సైబర్ నేరాలు పెరిగాయని పేర్కొన్నారు. నిత్య జీవితంలో వినియోగించే అనేక యాప్‌ల ద్వారా మోసాలు జరుగుతున్నాయని తెలిపారు. అనేక సామాజిక మాధ్యమాలు, యాప్‌లకు పౌరులు అందిస్తున్న వ్యక్తిగత సమాచారమే ఈ మోసాలకు కారణమవుతోందన్నారు. లోన్‌యాప్‌లు, హనీట్రాప్, ఇతర యాప్‌ల ఊబిలో పడి పలువురు ప్రాణాల మీదికి తెచ్చుకుంటున్నారని చెప్పారు. ఈ నేరాల నియంత్రణకు రాష్ట్రస్థాయిలో సైబర్ సమన్వయ బృందం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ప్రతి జిల్లాలోనూ సైబర్ సెల్ చురుగ్గా పనిచేయాలని ఆదేశించారు. రోజుకు 5 నుంచి 6 సైబర్ నేరాల ఫిర్యాదులు అందుతున్నాయని విజయవాడ సీపీ రాజశేఖర్ బాబు తెలిపారు. విద్యార్థులు, వైద్యులు, ఐఏఎస్‌లు.. ఇలా చాలా మంది మోసపోతున్నారని తెలిపారు. సైబర్ నేరం జరిగిన వెంటనే 1930కు ఫోన్ చేయాలని సూచించారు. జాతీయ స్థాయిలో సైబర్ క్రైమ్ పోర్టల్.. మోసగాళ్ల ఆర్థిక లావాదేవీలను నిలిపివేస్తుందని చెప్పారు. 1930 పోర్టల్‌కు 98 బ్యాంకులతో అనుసంధానం ఉందని వివరించారు. సైబర్ మోసాల అవగాహన మహాయజ్ఞాన్ని ప్రజలంతా విజయవంతం చేయాలని సీపీ కోరారు.

# కూటమి అభ్యర్థిని తేల్చుకోవడం లేదు

- 12న నామినేషన్ వేస్తా : బొత్స

**విశాఖపట్నం, ఆగస్ట్ 10 (జనంసాక్షి) :** ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో వైఎస్సార్‌సీపీ దూసుకుపోతోంది. జీవీఎంసీ కార్పొరేటర్లతో ఎమ్మెల్సీ అభ్యర్థి బొత్స సత్యనారాయణ భేటీ అయ్యారు. నియోజకవర్గాల వారీగా ఎంపీటీసీలు, జెడ్పీటీసీ కౌన్సిలర్లతో సమవేశమయ్యారు. నేటితో ఉమ్మడి విశాఖ జిల్లాలో మొదటి విడత ప్రచారం పూర్తి కానుంది. అభ్యర్థి ఎవరనేది కూటమి నేతలు తేల్చుకోలేకపోతున్నారు. అభ్యర్థి ఎంపికపై బేధాభిప్రాయాలు కారణంగా కూటమి నాయకులు తర్జనభజన పడుతున్నారు. కార్పొరేటర్ల సమావేశంలో బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ, 12వ తేదీన నామినేషన్ వేస్తున్నానని.. ఎన్నికల్లో తప్పకుండా విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. 30వ తేదీ తర్వాత తమ వ్యూహం ఏంటో మీకు అర్థమవుతుందని బొత్స అన్నారు. మాజీ మంత్రి కన్నబాబు మాట్లాడుతూ తమకు బలం ఉంది కాబట్టే పోటీ చేస్తున్నామని.. బొత్స గెలిస్తే కౌన్సిల్‌లో ప్రజా సమస్యలపై మాట్లాడే అవకాశం ఉంటుందన్నారు. బలం లేకపోయినా ప్రలోభాలతో కూటమి నేతలు గెలవాలని చూస్తున్నారు. టీడీపీకి బలం లేకపోయినా.. బలం ఉందని ప్రచారం చేస్తున్నారు. వైస్రాయ్ కాలం నాటి రాజకీయాలు ఇప్పుడు చెల్లవు' అంటూ కన్నబాబు వ్యాఖ్యానించారు.

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
11 ఆగష్టు 2024
తెలంగాణ

# రాజన్న ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది..

• కోడెల సంరక్షణకు మాడ్రన్ గోశాలల నిర్మాణం..





**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఆగస్టు 10 (జనంసాక్షి):**
తెలంగాణ రాష్ట్రంలోని అతిపెద్ద శైవ క్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. శనివారము రాజన్న ఆలయా గోశాలల అభివృద్ధి పనుల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ తిప్పాపూర్ గోశాలలో రూ. 66 లక్షలతో నూతనంగా నిర్మించిన మూడు షెడ్లను,రూ 61 లక్షలతో సిసి రోడ్డు,మురుగు కాలువల నిర్మాణం,కట్టకింద గోశాలలో షెడ్ల నిర్మాణానికి భూమి పూజ ,గుడి చెరువులో వన మహోత్సవంలో భాగంగా మొక్కలను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా,ఆలయ ఈవో వినోద్ రెడ్డితో కలిసి నాటడం జరిగిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వున్న భక్తులు రాజన్న ఆలయానికి తరలివచ్చి కోరిన కోరికలు తీర్చాలని కోడె మొక్కులు చెల్లించుకుంటా రన్నారు. భక్తులు సమర్పించిన కోడలు గోశాలలో అధిక సంఖ్యలో నిలువ కావడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, దేవాదాశాఖ మంత్రి కొండ సురేఖ సూచనల మేరకు పేద రైతులకు 1500 కోడెలు ఉచితంగా పంపిణీ చేసినట్లు తెలిపారు. భక్తులకు విశ్వాసం కల్పించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. గోశాలలో ఉన్నటువంటి కోడెల సంరక్షణకు తీసుకోవాల్సిన చర్యలపై పశువైద్యాది కారులకు సూచనలు చేశామన్నారు. రాజన్న సన్నిధిలో కోడెమొక్కుల కోసం మూడు షిఫ్ట్ లో పనిచేసే కోడెల సంరక్షణకు మోడ్రన్ గోశాల తీర్చిదిద్ధనున్నట్లు చెప్పారు. ఆలయ ఆవరణలో స్వామివారికి ప్రీతిపాత్రమైన మొక్కలను నాటి సంరక్షించ దానికి చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు . రాష్ట్ర బడ్జెట్లో కేటాయించిన రూ 50 కోట్లతో ఆలయ విస్తరణ చేపట్టనున్నట్లు త్వరలో శృంగేరి పీఠాధిపతుల అనుమతితో వారి సూచన మేరకు కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈవోలు శ్రీనివాస్, రమేష్ బాబు, శ్రావణ్, ఈఈ రాజేష్, డిఈ రఘునందన్, తాసిల్దార్ మహేష్, జిల్లా పశువైద్యాధికారి, మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్, ప్రజా ప్రతినిధులు,ఆలయ సిబ్బంది,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# 80 ద్విచక్ర వాహనాల మాడిఫైడ్ సైలెన్సర్స్ ద్వంసం

సైలెన్సర్లు మార్పిడి చేసి, ప్రజలకు ఇబ్బంది కలిగే విధంగా చేస్తే క్రిమినల్ కేసులు నమోదు..

జిల్లా ప్రజలు విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



**నల్గొండటౌన్, ఆగష్టు 10(జనంసాక్షి)**
శనివారం నల్లగొండ పట్టణంలో జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు గత కొన్ని రోజులుగా స్పెషల్ డ్రైవ్ లు నిర్వహిస్తూ ద్విచక వాహనదారులు అధిక శబ్దం కలిగించే సైలెన్సర్ మాడిఫై చేసి అధిక శబ్దాలతో సౌండ్-పొల్యూషన్ చేస్తూ, సామాన్య ప్రజానికానికి ఇబ్బందులకు గురి చేస్తున్న దాదాపు 80 వాహనాల సైలెన్సర్స్ లను అడిషనల్ ఎస్పీ రాములు నాయక్ ఆధ్వర్యంలో క్లాక్ టవర్ కూడలి నందు రోడ్డు రోలర్ తో ధ్వంసం చేయడం జరిగింది. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పి మాట్లాడుతూ జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు ట్రాఫిక్ పోలీసులు గత కొద్ది రోజులుగా స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ మాడిఫైడ్ సైలెన్సర్లు గల 80 ద్విచక్ర వాహనాలను గుర్తించి వాటి నుండి సైలెన్సర్స్ తీసివేయించి క్లాక్ టవర్ కూడలి నందు రోడ్డు రోలర్ తో తొక్కిస్తు ద్వంసం చేయడం జరిగిందని అన్నారు. ద్విచక్ర వాహనదారులు కంపెనీతో వచ్చిన సైలెన్సర్లను మాత్రమే వినియోగించాలని, సైలెన్సర్లను ఎలాంటి మార్పుడి చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. తిరిగి మాడిఫైడ్ సైలెన్సర్లు వినియోగించినట్లైతే అట్టి వాహనదారుల లైసెన్సు రద్దు చేసి, అట్టి వాహనాన్ని సీజ్ చేయించడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ద్విచక్ర వాహనదారులు కంపెనీ-సైలెన్సర్ స్థానంలో అధిక శబ్దం వచ్చే సైలెన్సర్ల ఏర్పాటుపై జిల్లా పోలీసులు ఉక్కుపాదం మోపుతూ స్పెషల్ డ్రైవ్స్ నిర్వహించడం జరుగుతుంది అన్నారు. జిల్లా ప్రజల సురక్షిత ప్రాయాణానికి ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ సహకరించగలరని అన్నారు. ఎవరైనా అధిక శబ్దం కలిగించే సైలెన్సర్స్ లు మార్పిడి చేస్తే సంబంధిత పోలీసు అధికారులకు తెలపగలరని అన్నారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి, ట్రాఫిక్ సిఐ క్రాంతి, 2 టౌన్ సిఐ డానియల్,1 టౌన్ సిఐ రాజశేఖర్ రెడ్డి,2 టౌన్ యస్.ఐ నాగరాజు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## 13న జరిగే విజయ దండోరా జయప్రదం చేయాలి

హైదారాబాద్ లో లక్ష డప్పులతో మందకృష్ణకు స్వాగతం

**పెద్దపల్లి,ఆగస్టు 10(జనంసాక్షి) :**
మూడు దశాబ్దాల నిర్విరామ త్యాగపూరిత పోరాటాల ద్వారా మాదిగ జాతికి విజయం అందించి ఢిల్లీ నుండి ఈనెల 13న హైదరాబాద్ గడ్డపై అడుగుపెట్టబోతున్న మహాజన ఉద్యమ నేత మందకృష్ణ మాదిగకు లక్ష డప్పులతో స్వాగతం పలుకుదామని ఎం ఎస్ పి జిల్లా అద్యక్షుడు మంథని చందు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి పొట్ల రమేష్ మాదిగ తెలిపారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ యావత్ మాదిగ జాతి ఈనెల 13న చేరుకోవాలని పిలుపునిచ్చారు. విజయంలో జిల్లా లోని మాదిగలు పాలుపంచుకోవాలని కోరారు. సమావేశంలో ఎం ఎస్ పి జిల్లా అధికార ప్రతినిధి సిరిసిల్ల శంకర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు అంబాల నరేష్ మాదిగ, తాండ్ర శీను మాదిగ, రామ స్వామి మాదిగ, కలువల మల్లేష్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

## క్వారీల్లో జిలిటెన్ స్టిక్స్ వాడకంపై చర్యలు తీసుకోవాలి




**పెద్దపల్లి,ఆగస్టు 10(జనంసాక్షి) :**
పెద్దపల్లి జిల్లాలో అనుమతులు లేని క్వారీల్లో అక్రమంగా ఎలాక్ట్రికల్ జిలెటిన్ స్టిక్స్, ఎలక్ట్రికల్ డిటోనేటర్లు వినియోగిస్తూ పేలుళ్లకు పాల్పడుతున్నారని ముత్తారం మాజీ సింగిల్ విండో డైరెక్టర్ నాగినేని జగదీశ్వర్ రావు ఆరోపించారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బండ క్వారీల్లో పెద్ద ఎత్తున మందుగుండు సామగ్రి పేల్చడం వల్ల భయానక శబ్దాలతో సమీప ప్రాంతాల ప్రజలు ఆందోళన చెందుతున్నారని అన్నారు. అనుమతులు లేకున్నా పేలుడు పదార్థాలు వినియోగించి క్వారీల నిర్వాహకులు ఇష్టానుసారంగా బండలను పేల్చుతున్నారని విమర్శించారు. శక్తివంతమైన పేలుడు పదార్థాలు సంఘ విద్రోహ శక్తులకు చేరితే ప్రమాదం ఊహించడం కష్టమని, తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి అక్రమంగా ఎలక్ట్రికల్ పేలుడు పదార్థాలు వాడుతున్న క్వారీల నిర్వాహకులపై, సరఫరా చేస్తున్న వారిపై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని కోరారు.
మైదాన ప్రాంత ఆదివాసీలకు

## శిథిలావస్థకు సుల్తానాబాద్ బస్టాండ్

**సుల్తానాబాద్,ఆగస్టు 10(జనంసాక్షి) :**
సుల్తానాబాద్ బస్టాండ్ సథిలావస్థకు చేరడంతో శనివారం సుల్తానాబాద్ బస్టాండ్ కూల్చివేతను ప్రారంభించారు. గత కొన్ని సంవత్సరాలుగా సుల్తానాబాద్ బస్టాండ్ శిథిలావస్తకు చేరుకుంది. గతంలో ఎంతో మంది ప్రయాణికులకు పైపెచ్చులు పడి ప్రమాదం జరిగిన పరిస్థితులు ఎన్నో ఉన్నాయి. నామమాత్రపు నిర్మాణం కాకుండా సుల్తానాబాద్ బస్టాండును అధునాతనంగా నిర్మాణం చేయాలని ఐదు మండలాలకు ముఖ్య కూడలి సుల్తానాబాద్ బస్టాండ్ అని పలువురు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు సుల్తానాబాద్ బస్టాండును అధునాతనంగా నిర్మాణం చేయాలని కోరుతున్నారు.



## ప్రభుత్వ స్థలాల్లో ఇల్లు నిర్మించుకున్న వారికి పట్టాలు ఇవ్వాలి..

•సీపీఎం కార్యదర్శి వర్గ సభ్యులు సాగర్..



**గోదావరిఖని, జనంసాక్షి :**
సీపీఎం పార్టీ పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గోదావరిఖని పవర్హౌస్కాలనీలో జి.ఎ.గార్డెన్ ఉత్తర తెలంగాణ రాజకీయ శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. ఈ సంద ర్భంగా క్లాసులకు ముందు సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు ఏ.మహేశ్వరి జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి యాకయ్య క్లాసులను ప్రారంభించారు. అనంతరం ఈ క్లాసులకు సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు బాలకృష్ణ ప్రిన్సిపాల్గా వ్యవహరించారు. గతితార్కిక చారిత్రక భౌతికవాదం సబ్జెక్టుపై టీ.సాగర్, సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు క్లాస్ బోధించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల నుంచి తెలంగాణ రాష్ట్రంలో అనేక జిల్లాల్లో ప్రభుత్వ స్థలాల్లో ఇల్లులేని నిరుపేదలు ఇల్లు నిర్మించుకొని నివాసం ఉంటున్నారు. ఈ క్రమంలో వీరికి సరైన రోడ్లు తాగునీరు తదితర మౌలిక సదుపాయాలు లేక,వర్షాలకు చాలా ఇబ్బందులు పడుతున్నారు. వీరికి రోడ్లు డ్రైనేజీ మంచినీటి సౌకర్యం కల్పించాలని అన్నారు. ఈ మధ్య కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్లో పేదలకు ఇండ్ల కేటాయింపుకు బడ్జెట్లో నిధులేమీ లేవని పేదలని మోడీ ప్రభుత్వం విస్మరించిందని అన్నారు. అదేవిధంగా నిరుపేదలకు కేంద్ర ప్రభుత్వం 10 లక్షల రూపాయలు ఇంటి నిర్మాణానికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీంతోపాటు రాష్ట్ర ప్రభుత్వం కూడా స్పందించి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని, అదేవిధంగా పట్టాలు ఇవ్వాలని అన్నారు. లేని పక్షంలో పోరాటాలు కొనసాగిస్తామని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వేల్పుల కుమారస్వామి. ఏ.మహేశ్వరి,ఎం.రామాచారి, భాగ్య, అనూష, సృజన, భవాని, బంద్ర మహేశ్వరి, జమున, వాణి, శివకుమార్, సతీష్, బాలకృష్ణ, క్రాంతి, పెద్దపెల్లి, జగిత్యాల, మంచిర్యాల జిల్లాల నుంచి గుడిసె వాసులు పాల్గొన్నారు.



## పరామర్శ..

**సిరిమల్ల కుటుంబ సభ్యులకు మాజీ మంత్రి ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యే చందర్ పరామర్శ..**

**గోదావరిఖని, జనంసాక్షి :**
మాజీ సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ప్రముఖ సీనియర్ నాయకులు సిరిమల్ల జయరాములు,సీనియర్ పాత్రికేయుడు సిరిమల్ల మధు కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి తండ్రి సిరిమల్ల భూమయ్య అనారోగ్యంతో అకాల మరణం చెందారని తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి భూమయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి సంతాపం సానుభూతిని వ్యక్తం చేశారు. భూమయ్య చేసిన సేవలు మరువలేనివని అన్నారు. ఆయన లేని లోటు సిరిమల్ల సోదరులకు వారి కుటుంబానికి తీరనిలోటని వారన్నారు. టిఆర్ఎస్ నాయకులు, పద్మశాలి సేవా సంఘం నాయకులు, న్యాయవాదులు, పలువురు ప్రముఖులు, సిరిమల్ల సత్యనారాయణ,శ్రీనివాస్, సిపిఐ నాయకులు పుట్ట సాంబయ్య, సీనియర్ టిడిపి నాయకులు కిషన్రావు తదితరులు పాల్గొన్నారు.

## బాధితునికి లయన్స్ క్లబ్ ఆర్థిక సహాయం..

**రామగిరి, జనంసాక్షి :**




రామగిరి మండలం రత్నాపూర్ గ్రామానికి చెందిన సందెవేన. బాణయ్యకు శనివారం సెంటినరీ కాలనీ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందించారు. హమాలీ పని చేసుకునే ఇతను ఇటీవల విధు లలో ఉండగా అనుకోకుండా గ్రానైట్ రాయి పడడంతో రెండు కాళ్లు విరిగాయి. హైదరాబాదులో ఆపరేషన్ చేసుకొని వచ్చి ఇంటి వద్ద ఉంటున్నాడు. ఈ విషయం తెలుసుకున్న లైన్స్ క్లబ్ అధ్యక్షులు మొలుమూరు శ్రీనివాస్ క్లబ్ సభ్యులను ఆర్థిక సహాయం చేద్దామని కోరడం జరిగింది. దీనికి స్పందించి లైన్స్ క్లబ్ సభ్యులు అందరూ కలిసి బియ్యము,కిరణం సామాగ్రి ఇవ్వగా,మరి కొంతమంది సభ్యులందరు కలసి రూ. 6వేల విలువ చేసే ఆర్థిక సహాయం అందించారు. ఈ సామాగ్రిని బాధితుడు బాణయ్యకు ఇంటి వద్ద అందించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు మొల్మురి.శ్రీనివాస్ పటేల్,మాజీ జడ్పీటీసీ గంటా వెంకటా రమణ రెడ్డి,మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు,ప్రగతి పాఠశాల కరస్పాండెంట్ అబ్బు కేశవరెడ్డి, డా. మేకల శరణ్య మారుతి,దోర్ల శ్రీనివాస్ గుప్తా,గాండ్ల మోహన్, చందుపట్ల ప్రతాప్ రెడ్డి, కదారి. కళధర్ రెడ్డి పాల్గొన్నారు.

## వీహెచ్ఆర్ ఫౌండేషన్ ద్వారా చేయూత అందిస్తున్నాం..

**గోదావరిఖని, జనంసాక్షి :**



వాళ్ల హరీష్రెడ్డి (వీహెచ్ఆర్) ఫౌండేషన్ ద్వారా అన్ని వర్గాల ప్రజలకు చేయూత అందిస్తున్నామని ఫౌండేషన్ ప్రతినిధులు, పాలకుర్తి మాజీ ఎంపీపీ వాళ్ల అనసూయ-రాంరెడ్డి అన్నారు. గోదావరిఖనిలోని ఓ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. గత ఐదేళ్ల నుంచి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రామగుండం నియోజకవర్గంలో పాటు పరిసర ప్రాంతాలలో ఉన్న పేద, మధ్యతరగతి వర్గాలకు అండగా ఉంటున్నామని అన్నారు. విద్య, వైద్యం నిరుపేద కుటుంబాలకు అన్ని రకాలుగా చేయూత అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ రామగుండం ఇంచార్జ్ సిగిరి రాము,ఫౌండేషన్ సభ్యులు సిగిరి తిరుపతి, యుగంధర్, డి.తిరుమల్, బొల్లం మధు, ఎలక్ట్రాన్ మీడియా అధ్యక్షులు బైరం సతీష్కుమార్, ప్రధాన కార్యదర్శి మామిడి సత్యనారాయణ, ఎలక్ట్రాన్ మీడియా ప్రతినిధులు పూదరికుమార్, దొబ్బల శేఖర్, టి.రాజ్కుమార్, గంట రవి, ఏ.కుమార్, దండే విజయ్, మధుకర్, తిరుపతిరెడ్డి, మిక్కిలి శ్రీనివాస్, కృష్ణ, నరసింహచారి, వరుణ్, శ్రీమాన్, పర్స శ్రీనివాస్, శంకర్, వీహెచ్ఆర్ ఫౌండేషన్ నిర్వాహకులు పాల్గొన్నారు.

## జన గణనతోపాటు, బీసీ కుల గణన చేయాలి..

రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యుడు శుభప్రద్ పటేల్ నూలి..



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఆగస్టు 10 (జనంసాక్షి):** రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యుడు శుభప్రద్ పటేల్ నూలి శనివారం కుటుంబ సమేతంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం అయన చైర్మన్ ఛాంబర్లో విలేకర్లతో మాట్లాడుతూ దేశంలో కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న జనగణనతో పాటు బీసీ కులగణన చేయాలన్నారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు గడుస్తున్నా నేటి వరకు బిసి కులగణన చేయడం లేదన్నారు. 2011 సంవత్సరంలో బీసీ కులగనన చేసేందుకు అప్పుడు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నించిన అవి అమలుకు నోచుకోలేదన్నారు. దేశంలో బీసీ కుల గణన లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామన్నారు. దేశవ్యాప్తంగా ఎస్సీ,ఎస్టీ ల దామాషా ప్రకారం రిజర్వేషన్లు ఎలా ఉన్నాయో బీసీ కులగణన జరిగితే అదే విధంగా రిజర్వేషన్లు వస్తాయన్నారు. ఇప్పటికే కొన్ని రాష్ట్రాల్లో బీసీ కులగణనలు జరిగిన కొన్ని అవాంతరాలు రావడంతో అవి అమలుకోవడం లేదన్నారు. రాష్ట్రంలో కుల గణలను సర్వేల పేరుతో చేయడం వల్ల ఇబ్బందులు వస్తున్నాయని, వెంటనే కేంద్ర ప్రభుత్వం బీసీ కులగణన చేపట్టాలన్నారు. దేశంలో వన్యప్రాణుల లెక్కలు తీస్తున్నారు కానీ,బిసి కుల గణన లెక్కలు ఎందుకు చేయడం లేదని ఆయన ప్రశ్నించారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, గోలి మహేష్, నాయకులు శ్రీకాంత్ గౌడ్ తో పాటు పలువురు పాల్గొన్నారు.



## ఏజెన్సీ చట్టాలు అమలు చేయాలి

• పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి
• తుడుం దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవీందర్

**పెద్దపల్లి,ఆగస్టు 10(జనంసాక్షి) :**
మైదాన ప్రాంత ఆదివాసీలకు ఏజెన్సీ చట్టాలు అమలు చేయాలని తుడుం దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుర్రాల రవీందర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. స్థానిక పెద్దపల్లి గిరిజన బాలుర వసతి గృహంలో తుడుం దెబ్బ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవం జరుపుకున్నారు. కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర గుర్రాల రవీందర్ మాట్లాడుతూ 1982 లో ఐక్యరాజ్య సమితి ఆదివాసీ జీవన విధానం సంస్కృతి సంప్రదాయం భిన్నంగా ఉంటాయని గమనించి కొన్ని వర్కింగ్ గ్రూప్స్ కలసి ప్రపంచ ఆదివాసీ దినోత్సవంగా ప్రకటించిందన్నారు. ప్రభుత్వలు మారినా కూడా ఒక్క ప్రభుత్వం పటించుకోలేదని, ప్రస్థుత రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జరిపించడం చారిత్రాత్మకమని వ్యక్తం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. వర్గీకరణ అంశాన్ని వేగవంతం చేయాలని, పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, నిరుద్యోగ యువతకు జీవనోపాధి కల్పించాలని, నిరుపేద ఆదివాసీ కుటుంబాలకు గృహ నిర్మాణం చేపట్టాలని, ఆదివాసీ మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తే కఠిన చట్టాలను అమలు చేయాలని కోరారు. మెరుగైన విద్యా, వైద్యం కల్పించాలన్నారు. తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆత్రం కళ్యాణ్, తొడసం తిరుపతి, సోయం రమేష్, సోయం శ్రీనివాస్, సోయం సమ్మయ్య, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ శ్రీనివాస్, సుదర్శన్, విక్రమ్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆర్యవైశ్యుల చెట్ల తీర్థాల వేడుకలు



**సుల్తానాబాద్,ఆగస్టు 10(జనంసాక్షి) :**
ఆర్యవైశ్యుల చెట్ల తీర్థాల వేడుకలు శనివారం సుల్తానాబాద్ ఆర్యవైశ్యులు ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని బొంతకుంటపల్లి పరిధిలో గల విజయ గార్డెన్స్ లో ఈ వేడుకలు చిన్నారులు, పెద్దలు, మహిళలు ఆటపాటలతో సంతోషంగా వేడుకలు జరుపుకోవడం జరిగింది.. ఈ కార్యక్రమంలో పట్టణ మండల ఆర్యవైశ్య సంఘం యువకులు, మహిళలు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా ఆదరించండి

**వల్లకాటి రాజ్ కుమార్**

**సుల్తానాబాద్,ఆగస్టు 10(జనంసాక్షి) :**



తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా పోటీ చేస్తున్న తనను పెద్దపెల్లి జిల్లా పద్మశాలి సంఘ సోదరులు ఆదరించాలని రాష్ట్ర అధ్యక్ష పదవికి పోటీలో ఉన్న అభ్యర్థి వల్లకాటి రాజ్ కుమార్ కోరారు. పెద్దపల్లి జిల్లా పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి ఐల రమేష్, ఉపాధ్యక్షుడు సాయిరిమహేందర్ ల ఆధ్వర్యంలో పట్టణంలోని స్థానిక యశోద నరహరి ఫంక్షన్ హాల్ లో జిల్లా అధ్యక్షుడు వేముల రామ్మూర్తి అధ్యక్షతన ముఖ్య నాయకులతో ఏర్పాటుచేసిన ఎన్నికల ప్రచారం సమావేశానికి హాజరైన రాజ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్ష పదవికి ఈ నెల 18న జరగనున్న ఎన్నికలలో మగ్గం గుర్తుపై ఓటు వేసి తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. హైదరాబాద్ లోని తన సొంత స్థలంలో పద్మశాలీలకు శాశ్వత భవన నిర్మాణానికి ఏర్పాటు చేసేందుకు తోడ్పాటు అందిస్తానని, 52 సంవత్సరాలు దాటిన ప్రతి పద్మశాలికి ప్రభుత్వం నుండి పెన్షన్ సౌకర్యం కల్పిస్తానని, పద్మశాలీల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని రాజకుమార్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు మెరుగు యాదగిరి, జిల్లా సంఘం నాయకులు కొలిపాక సత్తయ్య, సామల హరికృష్ణ, బూర్ల ధనుంజయ్, తుమ్మ రాములు, సామల రాజేంద్రప్రసాద్, అడిచెర్ల స్వతంత్ర్య కుమార్, దూడం ఆంజనేయులు, మెర్గు వెంకటేష్, దూడం లింగమూర్తి, యెల్లె రాజు, సుంక శ్రీధర్, జంజిరాల లక్ష్మణ్, అరుణ్, శివ, భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

# మూడు ఫార్మాట్లకు ఆడుతా

## తొలి అడుగు వేస్తున్నా



టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తొలి సిరీస్‌లోనూ హిట్ కొట్టాడు. శ్రీలంక గడ్డపై 3-0తో భారత్‌కు పొట్టి సిరీస్ అందించిన ఉత్సాహంలో ఉన్న సూర్య టెస్టు క్రికెట్‌పై మనసు పెడుతున్నాడు. త్వరలో జరుగబోయే బుచ్చిబాబు టోర్నమెంట్‌లో మహారాష్ట్ర తరఫున మిస్టర్ 360 బరిలోకి దిగనున్నాడు. ఈ సందర్భంగా మాట్లడిన సూర్య తన మనసులోని మాట బయటపెట్టాడు. టీ20లకే పరిమితం కాకుండా మూడు ఫార్మాట్లకు ఆడడంపై దృష్టి పెడుతున్నట్టు చెప్పాడు. 'నాకు భారత జట్టు తరఫున అన్ని ఫార్మాట్లకు ఆడాలని ఉంది. టెస్టు క్రికెట్ ఆడేందుకు బుచ్చిబాబు టోర్నమెంట్ పనికొస్తుందని నా నమ్మకం' అని సూర్య తెలిపాడు. ఇదే విషయాన్ని ఈ చిచ్చరపిడుగు ముంబై చీఫ్ సెలక్టర్ సంజయ్ పాటిల్‌తోనూ చెప్పాడు. 'సూర్య నాకు ఫోన్ చేసి బుచ్చిబాబు టోర్నీలో ఆడాలని అనుకుంటున్నా అని అన్నాడు. సూర్య రాకతో ముంబై జట్టు మరింత బలోపేతం కానుంది. తమిళనాడు క్రికెట్ అసోసియేషన్ నిర్వహిస్తున్న ఈ టోర్నీ రెండో మ్యాచులో సూర్య ఆడే అవకాశముంది' అని సంజయ్ వెల్లడించాడు.

### 14 సెంచరీలు.. 29 అర్ధ శతకాలు

ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో సూర్యకు మంచి రికార్డే ఉంది. 137 ఇన్నింగ్స్‌ల్లో ఈ చిచ్చరపిడుగు ఏకంగా 14 సెంచరీలు, 29 అర్ధ శతకాలు బాదేశాడు. మొత్తంగా 63.74 స్ట్రయిక్ రేటుతో అతడు 5,628 పరుగులు సాధించాడు. దాంతో, మళ్లీ రెడ్ బాల్ క్రికెట్‌లో సత్తా చాటేందుకు సూర్య ఆతృతగా ఉన్నాడు. ఒకవేళ బుచ్చిబాబు టోర్నీలో దంచికొట్టాడంటే మళ్లీ టెస్టు జెర్సీ వేసుకొనే అవకాశముంది. అయితే.. ఇప్పటికే వన్డేల్లో తేలిపోతున్న సూర్, నిరుడు స్వదేశంలో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీకి ఎంపికయ్యాడు. కానీ, పేలవైమన ఆటతీరుతో తీవ్రంగా నిరాశపరిచాడు. కేవలం 8 పరుగులతో ఉసూరుమనిపించి జట్టులో చోటు కోల్పోయాడు.

# మీరిచ్చే ఉద్యోగం నాకొద్దు

## ఇప్పట్లో షూటింగ్‌ను వదలను



ఒలింపిక్స్‌లో కాంస్య పతకంతో మెరిసిన షూటర్ సరబ్‌జోత్ సింగ్ భవిష్యత్తును మరింత పక్కాగా ప్లాన్ చేసుకుంటున్నాడు. ఇకపైన కూడా షూటింగ్‌పై ప్రత్యేక శ్రద్ధ పెట్టడం కోసం ఈ యంగ్‌స్టర్ భారీ ఆఫర్‌ను సైతం వదలుకున్నాడు. రాష్ట్ర ప్రభుత్వం ఇస్తామన్న ప్రభుత్వ ఉద్యోగాన్ని సరబ్‌జోత్ తిరస్కరించాడు. అబ్బే.. మీరిచ్చే ఉద్యోగం నాకొద్దు. ఇప్పట్లో షూటింగ్‌ను వదిలే ముచ్చటే లేదని స్పష్టంగా చెప్పేశాడు. దాంతో, పంజాబ్ సర్కార్ కంగుతిన్నది. పారిస్ వేదికగా జరుగుతున్న విశ్వ క్రీడల్లో సరబ్‌జోత్ సింగ్ పతక గర్జన చేశాడు. వ్యక్తిగత విభాగంలో నిరాశపరిచిన అతడు.. 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో మను భాకర్‌తో కలిసి కంచు మోత మోగించాడు. దాంతో, ఒలింపిక్స్‌లో మెడల్ గెలవాలనే కలను నిజం చేసుకున్నాడు. దేశ ప్రతిష్ఠతో పాటు రాష్ట్ర పరపతిని పెంచిన ఈ ఒలింపిక్ విజేతకు పంజాబ్ ప్రభుత్వం ఉద్యోగం ఇస్తామంటూ ప్రకటించింది. రాష్ట్ర స్పోర్ట్స్ విభాగానికి డిప్యూటీ డైరెక్టర్‌గా నియమించేందుకు సర్వం సిద్ధం చేసింది. మరెవరైనా అయితే ఎగిరి గంతేసేవారు. సరభ్‌జోత్, మను భాకర్ కానీ, సరభ్‌జోత్ మాత్రం ఆ జాబ్‌ను సున్నితంగా తిరస్కరించాడు. 'వాళ్లు ఉద్యోగం ఇస్తామన్నందుకు చాలా సంతోషంగా ఉంది. అయితే.. ఇప్పుడు నా దృష్టంతా షూటింగ్ మీదే ఉంది. జాబ్ గురించి తర్వాత ఆలోచిస్తాను' అని సరబ్‌జోత్ సింగ్ బదులిచ్చాడు.

# చరిత్ర సృష్టించిన నెదర్లాండ్స్

## 'హాకీ'లో రెండు స్వర్ణాలు



ఒలింపిక్స్‌లో చరిత్రలో కనీవినీ ఎరుగని అద్భుతం జరిగింది. హాకీలో నెదర్లాండ్స్ రెండు స్వర్ణాలు కొల్లగొట్టింది. విశ్వ క్రీడల్లో డచ్ పురుషుల, మహిళల హాకీ జట్లు పసడితో మెరిశాయి. దాంతో, ఒలింపిక్స్ చరిత్రలో హాకీలో రెండు గోల్డ్ మెడల్స్ సాధించిన తొలి దేశంగా నెదర్లాండ్స్ చరిత్రపుటల్లో నిలిచింది. నెదర్లాండ్స్ పురుషుల హాకీ జట్టు హెూరాహెూరీగా జరిగిన సెమీ ఫైనల్లో జర్మనీని ఓడించి పసిడిని అందించింది. ఆ తర్వాత తమ వంతు అన్నట్టు ఆ దేశ మహిళలు సైతం ఫైనల్లో చైనాకు చెక్ పెట్టి బంగారాన్ని ఒడిసిపట్టింది. శనివారం జరిగిన మహిళల హాకీ ఫైనల్లో నెదర్లాండ్స్, చైనా జట్లు నువ్వానేనా అన్నట్టు తలపడ్డాయి. ఆరో నిమిషంలో చైనా ఫార్వర్డ్ చెన్ యి తొలి గోల్ కొట్టింది. అనంతరం చైనా డిఫెన్స్ ఆయుధంగా నెదర్లాండ్స్‌ను నిలువరించే ప్రయత్నం చేసింది. కానీ, డచ్ ప్లేయర్ ఇబ్బి జాన్‌సెన్ సూపర్ గోల్‌తో స్కోర్ సమం అయింది. అనంతరం నిర్వహించిన షూటౌట్‌లో నెదర్లాండ్స్ అమ్మాయిల జట్టు 3-1తో చైనాను ఓడించింది. మరోవైపు నెదర్లాండ్స్ పురుషుల జట్టు జర్మనీని మట్టికరిపించిన స్వర్ణ పతకాన్ని తన్నుకుపోయింది. మ్యాచ్ సమయానికి స్కోర్లు 1-1తో సమం కాగా షూటౌట్‌లో డచ్ ఆటగాళ్లు సత్తా చాటారు. దాంతో, 3-1తో నెదర్లాండ్ జట్టు విజేతగా నిలిచింది.

# నీరజ్-నదీమ్ మంచి సందేశాన్ని ఇచ్చారు

## గోల్డ్ మెడల్‌తో వినేశ్‌ను చూడకపోవడం నిరాశపరిచింది:హర్భజన్



పారిస్ ఒలింపిక్స్‌లో భారత్, పాక్‌కు చెందిన జావెలిన్ త్రోయర్లు నీరజ్ చోప్రా, నదీమ్ పతకాలు సాధించారు. ఇద్దరు పతకాలు సాధించిన అనంతరం ఒకరినొకరు మాట్లాడుకోవడం కనిపించింది. దీనిపై భారత మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ హర్షం వ్యక్తం చేశారు. ఇద్దరు ఆటగాళ్ల మధ్య సోదరభావం సరిహద్దులు దాటి క్రీడలు ప్రజలను ఏకం చేస్తాయని నమ్ముతున్నానని పేర్కొన్నాడు. ఒలింపిక్స్‌లో గురువారం పాక్‌కు చెందిన నదీమ్ 92.97 మీటర్లు జావెలిన్‌ను విసిరి రికార్డు సృష్టించాడు. దాంతో బంగారు పతకాన్ని సాధించాడు. ఢిపెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన నీరజ్ చోప్రా సీజన్‌లో అత్యుత్తమంగా 89.45 మీటర్లు విసిరి రజతం గెలిచాడు. స్వతంత్ర భారతం నుంచి రెండు ఒలింపిక్స్‌లో పతకాలు సాధించిన తొలి ట్రాక్ అండ్ ఫీల్డ్ అథ్లెట్‌గా నీరజ్ నిలిచాడు. 'పోటీలు ముగిసిన అనంతరం నీరజ్, నదీమ్ ఒకరి నొకరు మాట్లాడుకోవడం చూశాం. ఇద్దరు తమ తమ దేశ జెండాలను పట్టుకున్నారు. ఇద్దరు ఒకరినొకరు ఆటగాళుగా గౌరవించుకున్నారు. క్రీడలు అన్ని హద్దులకు అతీతంగా ఉంటాయి. వీరిద్దరూ చాలామంచి సందేశాన్ని ఇచ్చారు. ఇది తాము క్రికెట్‌లో పాకిస్తాన్‌తో మైదానంలో పోటీ పడ్డాం. ఆటగాళ్ల మధ్య మంచి సంబంధం ఉంది' అని మాజీ ఆఫ్ స్పిన్నర్ పేర్కొన్నాడు. ఈ సందర్భంగా నీరజ్ తల్లి చేసిన ప్రకటనను సైతం హర్భజన్ స్పందించాడు. నీరజ్ తల్లి సరోజ్ దేవి బంగారు పతకం సాధించిన నదీమ్ సైతం తనకు కొడుకులాంటివాడేనని పేర్కొన్నారు. దీనిపై పలువురు సానుకూలంగా స్పందించగా.. మరికొందరు వ్యతిరేకించారు. హర్భజన్ మాత్రం ప్రకటనను స్వాగతించాడు. ఈ సందర్భంగా గోల్డ్ మెడల్ సాధించిన నదీమ్‌కు అభినందనలు తెలిపాడు. నీరజ్ తమ హీరోనని తెలిపాడు. ఇక వినేశ్‌పై అనర్హత వేటువేయడంపై హర్భజన్ నిరాశ వ్యక్తం చేశాడు. వంద గ్రాముల బరువు కారణంగా ఫైనల్‌కు దూరం కావడం చాలా నిరాశకు గురి చేసిందని.. బాధగా ఉందని పేర్కొన్నాడు. వంద గ్రాములు పెద్ద బరువేం కాదని.. ఒలింపిక్స్‌లో నియమాలు అందరికీ ఒకేలా ఉంటాయని తెలిపాడు. ఈ కష్ట సమయంలో వినేశ్‌కు అండగా ఉంటామని.. దాన్ని నుంచి కోలుకోవాలని ఆశిస్తున్నామన్నారు. గోల్డ్ మెడల్‌తో ఆమెను చూడకపోవడం నిరాశపరిచిందని.. కానీ, వినేశే మనకు బంగారం పతకం.. దేశానికి గర్వకారణమని టర్బోనేటర్ చెప్పుకొచ్చాడు.



# మేజర్ ధ్యాన్‌చంద్‌కు భారత హాకీ టీమ్ నివాళులు


హాకీ లెజెండ్ మేజర్ ధ్యాన్‌చంద్‌కు భారత పురుషుల హాకీ జట్టు నివాళులర్పించింది. దేశ రాజధాని ఢిల్లీలోని మేజర్ ధ్యాన్‌చంద్ నేషనల్ స్టేడియంలో ధ్యాన్‌చంద్ విగ్రహానికి పూలమాల వేసిన పురుషుల హాకీ టీమ్ సభ్యులు అంజలి ఘటించారు. పారిస్ ఒలింపిక్స్‌లో కాంస్యం పతకం గెలిచిన భారత హాకీ టీమ్ శుక్రవారం స్వదేశానికి చేరుకుంది. ఇవాళ జట్టు సభ్యులందరూ ఢిల్లీలోని ధ్యాన్‌చంద్ స్టేడియానికి వచ్చిన ఆయనకు నివాళులు అర్పించారు. భారత హాకీ టీమ్ సభ్యులు హాకీ లెజెండ్‌కు నివాళులు అర్పిస్తున్న దృశ్యాలను కింది వీడియోలో చూడవచ్చు.

# వారానికే రంగు కోల్పోతున్న ఒలింపిక్ మెడల్స్

**సంచలన విషయం బయటపెట్టిన అథ్లెట్!**



పారిస్ ఒలింపిక్స్‌లో క్రీడల కంటే ఇతర విషయాలు చర్చనీయాంశాలుగా మారుతున్నాయి. క్రీడాకారుల కోసం రూపొందించిన ఒలింపిక్ గ్రామంలో సదుపాయాలు సరిగ్గా లేవంటూ ఇప్పటికే చాలా మంది అథ్లెట్లు తమ అసంతృప్తిని వెల్లడించారు. తాజాగా మరో అథ్లెట్ సంచలన విషయాన్ని బయటపెట్టాడు. విజేతలకు ఇస్తున్న మెడల్స్ చాలా నాసిరకంగా ఉన్నాయని, వారం రోజుల్లోనే తన మెడల్ రంగును కోల్పోయిందని వెల్లడించాడు. ఈ ఘటన చాలా మందికి షాక్ కలిగిస్తోంది. అమెరికా స్కేటరల్ నిజా హ్యూస్టన్ పారిస్ ఒలింపిక్స్‌లో కాంస్య పతకం సాధించాడు. కొత్తగా ఉన్నప్పుడు అద్భుతంగా కనిపించిన ఆ పతకం, వారం రోజులకే రంగు వెలసిపోయిందని తెలిపాడు. రంగు మారిన పతకం ఫొటోను సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు. పతకం తీసుకున్నప్పుడు అద్భుతంగా ఉంది. దానిని తీసుకుని మెడలో వేసుకున్నాక చెమట తగలగానే కొంత రంగు పోయింది. ఆ తర్వాత వారానికి రంగు వెలసిపోయి గరుకుగా మారిపోయింది. ముందువైపు చాలా మార్పు వచ్చింది. ఈ పతకాల నాణ్యత చాలా తక్కువ. ఈ పతకాన్ని చూస్తుంటే ఏదో యుద్ధానికి వెళ్లి సాధించి తెచ్చినట్టుగా ఉందని హ్యూస్టన్ పేర్కొన్నాడు. హ్యూస్టన్ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఆ పోస్ట్‌పై పారిస్ ఒలింపిక్స్ అధికార ప్రతినిధి స్పందించారు. సోషల్ మీడియా ద్వారా తాము విషయం తెలుసుకున్నామని, మెడల్స్ నాణ్యతపై విచారణ జరిపిస్తున్నామని చెప్పారు. డ్యామేజ్ అయిన పతకాల స్థానంలో కొత్తవాటిని ఇచ్చే విషయంలో నిర్ణయం తీసుకుంటామని అన్నారు.



# రెజ్లర్ రితికకు చుక్కెదురు

## ఆమె ఫైనల్ చేరితే మరో చాన్స్..?

ఒలింపిక్స్ బరిలో ఉన్న ఆఖరి రెజ్లర్ రితికా హుడాకు చుక్కెదురైంది. మహిళల 76 కిలోల ఫ్రీ స్టయిల్ విభాగంలో ఆమె పోరాటం క్వార్టర్ ఫైనల్లోనే ముగిసింది. శనివారం జరిగిన బౌట్‌లో కిర్గిస్థాన్‌కు చెందిన టాప్ సీడ్ ఐపెరి మెడెట్ కిజీ చేతిలో రితికా ఓటమి పాలైంది. తొలి రౌండ్‌లో 1-0తో ఆధిక్యం కనబరిచిన ఆమె ఆ తర్వాత కూడా జోరు చూపింది. ఐపెరి సైతం ఓ పాయింట్ సాధించగా 1-1తో స్కోర్ సమం అయింది. అయితే.. అనూహ్యంగా జడ్జిలు ఐపెరిని విజేతగా ప్రకటించారు. ఆరు నిమిషాల పాటు జరిగిన బౌట్‌లో చివరి టెక్నికల్ పాయింట్ సాధించిన ఆమెను సెమీస్‌కు వెళ్లింది. దాంతో, రితిక 3-1తో ఓడి సెమీస్ చాన్స్ చేజార్చుకుంది. ఒకవేళ ఐపెరి ఫైనల్‌కు దూసుకెళ్తే రితికకు రెపెచేజ్ రౌండ్‌లో ఆడే అవకాశం ఉంటుంది. ఆ పోరులో భారత రెజ్లర్ అదరగొడితే భారత్‌కు మరో కాంస్యం దక్కినట్టే. అంతకముందు జరిగిన 16వ రౌండ్‌లో రితిక తన డిఫెన్స్‌తో ప్రత్యర్థిని కట్టడి చేసింది. హంగేరికి చెందిన నగీపై 12-2తో గెలుపొంది క్వార్టర్స్‌లో అడుగుపెట్టింది.



# సమస్యల పరిష్కారానికి ముందుంటా

## ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ

**శేరిలింగంపల్లి, ఆగస్టు 10 (జనం సాక్షి) :**

శేరిలింగంపల్లి నియోజకవర్గం మాదాపూర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీల సమస్యల పరిష్కారానికి తాను ఎల్లప్పుడూ నిజాయితీగా ముందుంటానని శేరిలింగంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ తెలిపారు. ఈ మేరకు డివిజన్ పరిధిలోని పల్లి కాలనీలలో మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్‌తో కలిసి ఆయన శనివారం పర్యటించారు. ప్రధానంగా సైబర్ విలేజ్, సైప్రస్ విల్లాస్, సైబర్ వ్యాలీ, కృష్ణ కాలనీ, శిల్ప పార్క్, మై స్కేప్ సంక్చరీ కాలనీలలో నెలకొన్న పలు సమస్యలు మరియు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే, కార్పొరేటర్ పర్యటనలో భాగంగా స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలు కాలనీల వాసులు మాట్లాడుతూ తమ తమ కాలనీలలో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉందని, ఆయా కాలనీలలో నెలకొన్న ట్రాఫిక్ సమస్యను వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. ప్రధాన రహదారినుండి వచ్చే వాహనాలు కాలనీల అంతర్గత రోడ్లను ఉపయోగించడంవల్ల కాలనీ వాసులకు, ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని, అవసరమున్న చోట్ల రోడ్లను విస్తరించాలని, పాదాచారులకు ఇబ్బంది కలగకుండా ఉండడానికై ఫుట్ ఫాత్ లు నిర్మించాలని కోరారు. కాలనీలలో నెలకొన్న అన్ని సమస్యలను దశల వారిగా పరిష్కరిస్తామని ఆయన వారికి హామీని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాదాపూర్ ట్రాఫిక్ అడిషనల్ ఇన్స్ పెక్టర్ నాగరాజు, వర్క్ ఇన్స్ పెక్టర్ వెంకటేష్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, సాంబశివరావు, కృష్ణ, సత్యం అంకారావు, బృందరావు, నర్సింగ్ యాదవ్, బుజ్జన్న, రాజు కాలనీవాసులు నవీన్, సూర్యం, ఏబి రెడ్డి, జయప్రకాష్ రెడ్డి, కిరణ్ కుమార్, కృష్ణారావు, శ్రీధర్, పాండు, యాదగిరిరెడ్డి, కిషోర్, సురేష్, రాము, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# సెంట్రింగ్ కాంట్రాక్ట్ హెల్పర్ అసిస్టెంట్ సభ్యుల సంక్షేమానికి కృషి



## ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**కాప్రా, ఆగష్టు 10 (జనంసాక్షి)**

సెంట్రింగ్ కాంట్రాక్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు సంక్షేమానికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. కాప్ర జోన్ సెంట్రింగ్ కాంట్రాక్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్య అతిథులుగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్, కాప్ర కార్పొరేటర్ స్వర్ణరాజ్, మాజీ కార్పొరేటర్లు గోళ్ళూరి అంజయ్య, కొత్త రామారావు హాజరయ్యారు. ఈ సమావేశంలో సెంట్రల్ కమిటీ నాయకులు, వివిధ డివిజన్ల నాయకులు తదితరులు పాల్గొన్నారు.అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గం అధ్యక్షుడుగా బి.కనకరాజ్ గౌడ్, ఉపాధ్యక్షుడు అరిగే శ్రీశైలం, ప్రధాన కార్యదర్శిగా మంచాల మల్లేష్, కోశాధికారిగా బాల్దే శ్రీశైలం, సంయుక్త కార్యదర్శిగా గాలిగళ్ళ పాండు, సహాయ కార్యదర్శులు కుందనపల్లి మల్లేష్, గంగరబోయిన నరసింహ, రాచకొండ జహంగీర్, రేగు రాజేష్, ప్రచార కార్యదర్శులుగా బండారి ముత్యాలు, ఢీకొండా కొండలు, బండారి కృష్ణ, ఇండ్ల రాజు, బండారి నాగరాజ్, కేంద్ర కమిటీ సభ్యులుగా కళ్లెం రాము, ఉడుత స్వామి, పి.వెంకటస్వామి




గౌడ్, ముఖ్య సలహాదారులుగా దొడ్డి నరసింహారావు, మోకు నర్సింహారెడ్డి, కె.పోచయ్య, మల్లేష్ వంశరాజు ఎన్నికయ్యారు.



# తెలుగు యూనివర్సిటీకి పొట్టి శ్రీరాములు పేరు కొనసాగించాలి

## తెలుగు యూనివర్సిటీకి పొట్టి శ్రీరాములు పేరు తొలగించడమంటే..తెలుగు భాషను, తెలుగు వారందరినీ కించపరిచినట్లే

**ఎల్బీనగర్, ఆగస్టు 10 (జనం సాక్షి)**

తెలుగు యూనివర్సిటీకి పొట్టి శ్రీరాములు పేరు కొనసాగించాలి, ఒక జిల్లాకు ఆయన పేరు పెట్టి ఆయన త్యాగాన్ని గౌరవించాలి. పొట్టి శ్రీరాములు పేరును తొలగించడం అంటే మొత్తం తెలుగుజాతిని, ప్రతి తెలుగువాడిని అవమానించినట్టేనంటూ జాగృతి అభ్యుదయ సంఘం అధ్యక్షులు భావన శ్రీనివాస్ ఆల్ ఈజ్ వెల్ ఫౌండేషన్ అధ్యక్షులు ఎస్ జె ఎస్ నందకిషోర్ అన్నారు. భాషా ప్రయుక్త రాష్ట్రాల ప్రాతిపదికన తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రం పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగం తోటి ఏర్పడిందని, వారు 54 రోజుల ఆమరణ నిరాహారదీక్షలు చేసి ప్రాణాలర్పించిన కారణంగా పెల్లుబికిన ప్రజా ఉద్యమం తోటి అప్పటి ఉమ్మడి మద్రాసు రాష్ట్రం నుండి తెలుగు వారందరికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సిద్ధించినదని, వారి ప్రాణ త్యాగానికి కృతజ్ఞతగా ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని ప్రజలు వారి విగ్రహాలు ప్రతిష్ఠించి ఇప్పటికీ 'అమరజీవి' గా కొలుస్తున్నారన్నారు. తెలుగు యూనివర్సిటీకి ఉన్న ఆయన పేరుని తొలగించాలనే మన రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలోచన శోచనీయం అని, తక్షణం ఆ ఆలోచనని విరమించుకుని అమరజీవి పొట్టి శ్రీరాములు కొనసాగించే ప్రకటన సీఎం చేసి తెలుగు ప్రజల అభిమానాన్ని తిరిగి పొందాలన్నారు.

జనంసాక్షి www.janamsakshi.org
ఆదివారం 11 ఆగస్ట్ 2024

# స్పీకర్ ప్రసాద్‌కుమార్‌పై అనుచిత పోస్టులు

### వ్యక్తిని అరెస్ట్ చేసిన సైబర్ క్రైమ్ పోలీసులు

**హైదరాబాద్,ఆగస్ట్10(జనంసాక్షి) :** అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై అనుచిత పోస్టులు పెట్టిన నిందితుడిని సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై అనుచిత వాఖ్యలు చేస్తూ సోషల్ మీడియాలో పోస్టులు చేశాడు. తాజాగా జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో స్పీకర్ ప్రసాద్ కుమార్ మాట్లాడిన వీడియోలను సేకరించి స్పీకర్‌పై అనుచిత వాఖ్యలు చేసి, కించపరిచే విధంగా పోస్టులు చేసి సోషల్ మీడియాలో వైరల్ చేశాడు. ఈ విషయంపై గతంలో హైదరాబాద్ సైబర్ క్రైం పోలీసులకు అసెంబ్లీ కార్యదర్శి ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. వికారాబాద్ మోమిన్‌పేటకు చెందిన విజయ్ కుమార్ అనే వ్యక్తిని ఈ కేసులో అరెస్ట్ చేశారు. హైదరాబాద్ సైబర్ క్రైం పోలీసులు నిందితుడిని రిమాండ్‌కు తరలించారు. విజయ్ కుమార్ ఎవరు చెబితే ఈ పోస్టులను వైరల్ చేశారన్న అంశంపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ కేసులో మరికొంత మందిని పోలీసులు అరెస్ట్ చేసే అవకాశాలు ఉన్నాయి.

## కబ్జాలపై హైడ్రా కొరడా

**హైదరాబాద్,ఆగస్ట్10(జనంసాక్షి) :** రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ లో అక్రమ నిర్మాణాలను హైడ్రా అధికారులు కూల్చివేశారు. శివరాంపల్లిలో కబ్జారాయుళ్లు చెరువును కబ్జా చేశారు. చెరువును కాస్తా ఎ÷–లాట్లుగా మార్చి ఏకంగా కబ్జారాయుళ్లు నిర్మాణాలు చేపట్టారు. హైడ్రా ఆద్వర్యంలో కూల్చివేతల పర్వం కొనసాగుతుంది. చెరువు కబ్జాపై ముఖ్యమంత్రి రేవంత్ ఆగ్రహం వ్యక్తం చేయడంతో శనివారం తెల్లవారుజామున నుండి కూల్చివేతలు ప్రారంభ మయ్యాయి. భారీ బందోబస్తు నడుమ కూల్చివేతలను హైడ్రా అధికారులు చేపట్టారు. శివరాంపల్లి చెరువు సమీపంలో ఎవ్వరినీ రానివ్వకుండా పోలీసులు అడ్డుకుంటున్నారు.

# తులం బంగారం కాదు..ఉన్న లక్ష కూడా లేదు

- కుక్క కాటు బాధితులను ఆదుకోవాలి
- హైకోర్టు హెచ్చరించినా చలనం లేదు
- సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావు విమర్శలు



**సిద్దిపేట,ఆగస్ట్10(జనంసాక్షి) :** కాంగ్రెస్ ప్రభుత్వం ఎగవేత, కోతల ప్రభుత్వమని భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. పింఛన్ పెంపు, రైతుబంధు, తులం బంగారం.. మాటలకే పరిమితమైందని ఎద్దేవా చేశారు. సిద్దిపేట క్యాంప్ కార్యాలయంలో ఆయన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. పింఛన్ పెంపు దేవుడెరుగు, 2 నెలల నుంచి ఉన్న పింఛనే రావట్లేదని ఆరోపించారు. "తులం బంగారం దేవుడెరుగు. కేసీఆర్ ఇచ్చిన రూ.లక్ష కూడా ఎగ్గొట్టారు. అబద్ధాలు, మాయ మాటలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. గ్రామాల్లో చెత్త పేరుకుపోతోంది. ట్రాక్టర్ డీజిల్‌కు కూడా డబ్బుల్లేవు. మధ్యాహ్న భోజనం కార్మికులకు 8 నెలలుగా జీతాలు లేవు. ఎస్సీ, ఎస్టీ, బీసీ రెసిడెన్షియల్ స్కూళ్లలో పని చేసే కార్మికులకు జీతాల్లేవు. గ్రామాల్లో కుక్కలు, వసతి గృహాల్లో ఎలుకలు దాడి చేస్తున్నాయి" అని హరీశ్‌రావు అన్నారు. ఇదిలావుంటే రాష్ట్రంలో వీధి కుక్కల దాడులు విపరీతంగా పెరిగిపోతున్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం కనీస చర్యలు తీసుకోకపోవడం అత్యంత దారుణం అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. వీధి కుక్కల దాడులపై పలుమార్లు హైకోర్టు హెచ్చరించినా కాంగ్రెస్ సర్కార్ మొద్దు నిద్ర వీడట్లేదని మండిపడ్డారు. నిన్న ఒక్కరోజే వరంగల్ ఎంజిఎం ఆస్పత్రిలో పసికందు మృతదేహాన్ని కుక్కలు పీక్కతినడం, హైదరాబాద్ శివారులోని నార్సింగ్ మున్సిపాలిటీ పరిధిలో మరో దివ్యాంగ చిన్నారి మర్మాంగాలపై కుక్కల దాడి, రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో నాలుగేళ్ల చిన్నారి కుక్కల దాడిలో గాయాలపై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి.. వంటి హృదయవిధారక ఘటనలు జరగటాన్ని చూసి కూడా ప్రభుత్వం చలించకపోవడం అమానవీయం అని హరీశ్‌రావు పేర్కొన్నారు. బతికున్న మనుషులను సైతం కుక్కలు చంపి పీక్కుతిన్న సంఘటనలు ప్రజల్లో భయాందోళనలు రేకెత్తిస్తున్నాయి. మరోవైపు చిన్నారులపై కుక్కల దాడులు నిత్యకృత్యం అవుతున్నాయి. రాష్ట్రంలో కుక్కల దాడుల్లో మనుషులు చనిపోవడం అనేది ఒక సాధారణ అంశంగా ప్రభుత్వం భావిస్తుండటం దుర్మార్గం. కుక్క కాటు కేసులు నమోదైన మొదట్లోనే తగిన చర్యలు తీసుకొని ఉంటే గడిచిన ఎనిమిది నెలల కాలంలో 343 కుక్కకాటు సంఘటనలు జరిగి ఉండేవి కావు. ఎంతో మంది ప్రాణాలు కోల్పోయేవారు కాదు. రాష్ట్రంలో 3,79,156 వీధి కుక్కలు ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల హైకోర్టుకు తెలిపింది. కానీ వీటి సంఖ్య ఇంతకు రెట్టింపు ఉంటుంది అని ప్రజలు భావిస్తున్నారని హరీశ్‌రావు తెలిపారు. గ్రామాల్లో, పట్టణాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి కార్యక్రమాలు నిలిపివేయడం వల్ల పారిశుధ్య నిర్వహణ పడకేసిందని హరీశ్‌రావు పేర్కొన్నారు. చెత్తాచెదారం పేరుకుపోయిన ప్రాంతాల్లో వీధికుక్కల బెడద మరింత ఎక్కువైంది. మున్సిపల్ టౌన్లలో పురపాలక శాఖ వైఫల్యం వల్ల వీధి కుక్కల నియంత్రణ లేకుండా పోయింది. అంతే కాక సరైన నిధుల కేటాయింపు లేక కుక్కలకు సంతాన నియంత్రణ ఆపరేషన్లు చేసే వ్యవస్థ కూడా అసలు సరిగా పనిచేయడం లేదు. దీనివల్ల వీధి కుక్కల సంతానం విపరీతంగా పెరిగిపోయింది. ఇప్పటికే పలుమార్లు హైకోర్టు కూడా రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరికలు జారీ చేసినా ప్రభుత్వం మాత్రం మొద్దు నిద్ర వదలడం లేదు అని హరీశ్‌రావు మండిపడ్డారు. ప్రభుత్వం వెంటనే కుక్కకాటు దాడులు అరికట్టే విధంగా తక్షణ చర్యలు తీసుకోవాలి. ఇప్పటివరకు జరిగిన కుక్కకాటు ఘటనలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి. ప్రాణాలు కోల్పోయిన వారికి, గాయపడిన వారికి నష్టపరిహారం చెల్లించాలి. ప్రభుత్వ ఆస్పత్రుల ద్వారా కుక్కకాటు బాధితులకు తక్షణ వైద్యం అందేలా చూడాలి, యాంటీ రేబీస్ మందులు అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో, ఆస్పత్రుల్లో అందుబాటులో ఉంచాలి. దీంతోపాటు వీధి కుక్కల నియంత్రణ కోసం సమగ్ర కార్యాచరణ అమలు చేయాలి. క్రమం తప్పకుండా మానిటర్ చేస్తూ సంఖ్య పెరగకుండా చూసుకోవాలని హరీశ్‌రావు సూచించారు.

## సుంకిశాల రిటైనింగ్‌వాల్ ఘటనపై సమగ్ర దర్యాప్తు

### సిపిఎం నేత జూలకంటి రంగారెడ్డి డిమాండ్

**హైదరాబాద్ (జనంసాక్షి) :** సుంకిశాల రిటైనింగ్‌వాల్ కూలిన ఘటనపై సమగ్ర దర్యాప్తు జరపాలని, అందుకు బాధ్యులైన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని సీఎంఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ప్రాజెక్టు రిటైనింగ్‌వాల్ కూలిన ప్రాంతాన్ని సీపీఎం ప్రతినిధి బృందం పరిశీలించింది. నిర్మాణ పనులు చేస్తున్న మెగా ఇంజినీరింగ్ కన్‌స్ట్రక్షన్ కంపెనీ కాలపరిమితిలో నిర్మాణం పూర్తి చేయకపోవడంతో ఈ ప్రమాదం జరిగిందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం ఈ ప్రాజెక్టుపై జరుగుతున్న పనులను పర్యవేక్షించడం లేదన్నారు. కూలిపోయిన సమయంలో పనిచేసే వారు లేకపోవడంతో ప్రాణనష్టం జరుగలేదన్నారు. పర్వేదుల నుంచి సుంకిశాల ప్రాజెక్టు వరకు రోడ్డు అధ్వాన్నంగా ఉందని.. రాష్ట్ర ప్రభుత్వం ప్రాజెక్టుకు అవసరమైన భూసేకరణ పనులు కూడా చేయలేదన్నారు. నిర్మాణం చేస్తున్న సంస్థ కొన్ని జాగ్రత్తలు తీసుకొని ఉంటే ఈ ప్రమాదం జరిగి ఉండేది కాదని, వరదలు పైనుంచి వస్తున్నప్పుడు సిమెంట్ పనులు చేయడం, సరిగా క్యూరింగ్ కాలేదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం జరుగుతున్న పనులపై నిరంతరం పర్యవేక్షణ పెట్టి త్వరగా పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) ప్రతినిధి బృందం ప్రభుత్వాన్ని కోరింది.

# సురక్షిత సింగరేణిని ఆవిష్కరిద్దాం



### రక్షణ లేని ఉత్పత్తి అవసరం లేదు

**కార్మికుల ప్రాణాల కన్నా ఉత్పత్తి ప్రధానం కాదు**
**సింగరేణి సీఎండీ ఎన్ బలరామ్ పిలుపు**
**అన్ని గనుల సేఫ్టీ, మైన్స్ కమిటీ లతో సుదీర్ఘ సమీక్ష**
**11 ఏరియాల నుంచి హాజరైన**
**1500 మంది ఉద్యోగులు**
**ప్రతి ఏరియా నుంచి సూచనలు చేసిన కార్మికులు**

**(ప్రత్యేక ప్రతినిధి / జనంసాక్షి) :** బొగ్గు ఉత్పత్తి కన్నా కార్మికుల ప్రాణాలు విలువైనవని, రక్షణ లేని ఉత్పత్తి అవసరం లేదని, రక్షణ పై ఉన్న నియమ నిబంధనలను పాటిస్తూ అందరూ కలిసి సురక్షిత సింగరేణిని ఆవిష్కరించే లక్ష్యంతో పనిచేస్తూ ఉత్పత్తిని సాధించాలని సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ కార్మికులకు పిలుపునిచ్చారు. సింగరేణి చరిత్రలోనే తొలిసారిగా ఆయన 11 ఏరియాలోని మొత్తం 40 గనులు, విభాగాలకు చెందిన రక్షణ కమిటీలు, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్లు, మైన్స్ కమిటీ సభ్యులు, ఇతర రక్షణ సూపర్వైజర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఎప్పుడూ గనుల్లో మేనేజర్ల సమక్షంలోనే జరిగే ఈ సమావేశాన్ని సంస్థ సీఎండీ స్వయంగా నిర్వహించి నేరుగా సలహాలు సూచనలు స్వీకరించడం ఇదే తొలిసారి కావడంతో కార్మికులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. సింగరేణి సంస్థ అన్ని రంగాలలో అత్యుత్తమ కంపెనీగా నిలిచినప్పటికీ ప్రమాదాల నివారణలు మాత్రం కొంత వెనకబడటం విచారకరమని, దీనికి కారణం ఎక్కువగా మానవ తప్పిదాలే అని సీఎండీ పేర్కొన్నారు. ప్రతి పనికి కొన్ని ఎస్ ఓ పి (సేఫ్ ఆపరేటింగ్ ప్రొసీజర్స్) నిర్దేశించబడ్డాయని, వీటిని సరిగా పట్టించుకోక పోవడం వల్ల ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రతి ఒక్కరూ వీటిని పాటించాలన్నారు. కార్మికుల రక్షణకు ఖర్చుకు ఏమాత్రం వెనకాడకుండా సౌకర్యాలు సౌకర్యాలు సమకూరుస్తామన్నారు. ఆసుపత్రుల్లో అవసరమైన ప్రత్యేక వైద్య నిపుణులను నియమిస్తున్నామని, రామగుండం ఏరియా ఆసుపత్రిని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా రూపుదిద్దుతున్నామని హామీ ఇచ్చారు. సూపర్వైజర్ల, ఇతర ఉద్యోగుల కొరతను తీర్చేందుకు 1800 పోస్టులకు ఇప్పటికే నియామకల ప్రక్రియ చేపట్టామని, వచ్చే రెండు నెలల్లో ఇది పూర్తవుతుందన్నారు. తద్వారా గనుల్లో సూపర్వైజర్ల కొరత ఉండబోదని స్పష్టం చేశారు. కార్మిక కాలనీలను గేటెడ్ కమ్యూనిటీ గా తీర్చిదిద్దే లక్ష్యంతో పనిచేస్తున్నామని, దీనికి అందరూ సహకరించాలని కోరారు. చాలామంది ఉన్నత చదువులు చదివిన యువకులు ఉద్యోగాలు లేకుండా ఖాళీగా ఉన్నారని, అలాంటిది సింగరేణిలో ఉద్యోగ అవకాశం లభించిన వాళ్లంతా అంకితభావం, సంస్థ పట్ల కృతజ్ఞతతో పనిచేయాలన్నారు. గనిలో జరిగే ప్రమాదాల కన్నా రోడ్డు ప్రమాదాల్లో యువ కార్మికులు మృతి చెందని పట్ల ఆయన తీవ్ర విచారం వ్యక్తంచేశారు. రక్షణపై అవగాహనకు ఎంవీటీసీలలో ప్రత్యేక శిక్షణలు ఇప్పించనున్నట్లు, అలాగే ఎంవీటీసీలను ఆధునికీకరించనున్నట్లు తెలియజేశారు. రక్షణ, మైన్స్ కమిటీ సభ్యులు అనేక విలువైన సూచనలు చేశారు. వారసత్వ ఉద్యోగాల కారణంగా ఉన్నత చదువులు చదివిన యువకులు సింగరేణిలో చేరారని, వీరికి గనిలో పని చేయడంలో మరింత ప్రత్యేక శిక్షణ అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. సీనియర్ కార్మికులు రిటైర్ అవ్వటం వల్ల కొంత అనుభవ రాహిత్యం ఏర్పడుతుందన్నారు. కార్మికులకు నాణ్యమైన బూట్లు అందించాలని, గనుల్లో అధునాత ఆటోమేషన్ జరపాలని సూచించారు. దాదాపు నాలుగు గంటల పాటు సాగిన ఈ సమావేశంలో ప్రతి ఏరియా నుంచి మాట్లాడిన కార్మికులు సీఎండీతో నేరుగా మాట్లాడే అవకాశం లభించడంతో భావోద్వేగాలకు గురయ్యారు. సమావేశంలో కొత్తగూడెం నుంచి డైరెక్టర్లు ఎన్ వి కె శ్రీనివాస్ (ఆపరేషన్స్, పర్సనల్), డి సత్యనారాయణ రావు(ఈ అండ్ఎం), జి వెంకటేశ్వర్ రెడ్డి (పిఅండ్‌పి) మాట్లాడారు.

# సాంకేతిక పరిజ్ఞానానికి శాసనపరమైన అంశాలు!

### శామీర్‌పేట్ నల్సార్ యూనివర్సిటీలో కృత్రిమ మేధస్సు, చట్టం, న్యాయంపై సదస్సు



**శామీర్‌పేట్ (జనంసాక్షి) :** నల్సార్ యూనివర్సిటీ ఆఫ్ లా, లా కమిషన్ ఆఫ్ ఇండియా సహకారంతో, భారతదేశంలో కృతిమ మేధస్సు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), చట్టం, న్యాయం అనే అంశంపై శనివారం ఒక రోజు సదస్సును నిర్వహించారు. శామీర్‌పేట్ పరిధిలోని నల్సార్‌లోని ఆర్ఎన్ ఝున్‌జున్‌వాలా కాన్ఫరెన్స్ హాల్‌లో ఈ కార్యక్రమం జరిగింది. ఇటీవలి కాలంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిణామం ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్, ఈ సాంకేతిక పరిజ్ఞానానానికి చట్టానికి ,న్యాయ వ్యవస్థకి మధ్య ఎలాంటి సంబంధం ఉండబోతున్నదన్న అంశాన్ని చర్చించడానికి ప్రభుత్వ విభాగాలు, విద్యాసంస్థలు, న్యాయ సాంకేతికత, పరిశ్రమల నిపుణులు ఈ ఒకరోజు సమావేశంలో పాల్గొన్నారు. భారతదేశంలో ఈ సాంకేతిక పరిజ్ఞానానికి సంబంధించిన శాసన పరం అయిన అంశాలు ఎట్లా రూపొందాలి? న్యాయవ్యవస్థ పని సామర్థ్యాన్ని పెంచేదానికి, న్యాయ స్థానాలలో నాణ్యతా వేగం, సమాచార నిర్వహణ వంటి వాటి కోసం కృత్రిమ మేధస్సును వాడుకోవడం ఎలా అన్న అంశాలు చర్చించారు. భారత న్యాయవ్యవస్థ ఇప్పటికే వ్యాజ్యాలను వినేదానికి , ఇతర అవసరాల కోసం ఈ ఆర్టిఫీషియల్ ఈనాలిజెన్స్ అనే ఆధునిక సాంకేతికతను వాడుకుంటూ ఉన్నది. ఈ సమావేశం న్యాయ రంగంలో కృత్రిమ మేధస్సు పరిజ్ఞానం అందించిన అవకాశాలు, సవాళ్లను పరిశోధించిందన్నారు. నల్సార్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కృష్ణదేవ రావ్ స్వాగత ఉపన్యాసం ఇస్తూ నల్సార్, భారత లా కమిషన్ (లా కమిషన్ ఆఫ్ ఇండియా) ఈరోజు ఎదిగి వస్తున్న సాంకేతిక పరిజ్ఞానికి చట్టానికి, న్యాయ వ్యవస్థ పనితీరుకు నడుమ ఉండే సంబంధం గురించి చర్చ జరిపే క్రమంలో భాగంగా ఈ సమావేశం అని వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మోహన్ రెడ్డి, డాక్టర్ రీటా వశిష్ట, రమాదేవి లంక, ప్రొఫెసర్ కృష్ణ దేవరావులు పాల్గొన్నారు.

# పేద పిల్లల ప్రాణాలు పట్టవా?

### గురుకుల విద్యార్థుల మరణాలపై ఆర్ఎస్‌పీ ఆందోళన

**హైదరాబాద్,ఆగస్ట్10(జనంసాక్షి) :** గత ఏడు నెలల్లో ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూళ్లలో 36 మంది విద్యార్థులు చనిపోయారని, దాదాపు 500 మంది విద్యార్థులు ఈ ఏడు నెలల్లో ఫుడ్ పాయిజనింగ్ బారిన పడ్డారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి భాషలో చెప్పాలంటే ఈ విద్యార్థుల మరణాలు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన హత్యలే అని చెప్పారు. తెలంగాణ భవన్‌లో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే సంజయ్ మీడియాతో మాట్లాడారు. ఇంతకు ముందు మంచాన పడ్డ మన్యం అని వార్తలు చూసేవాళ్లం. కేసీఆర్ పదేండ్ల పాలనలో ఆ న్యూస్ కనబడకుండా పోయింది. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో మంచాన పడ్డ గురుకుల విద్యార్థులు అని రోజు వార్తలు వస్తున్నాయి. విద్యార్థుల మరణాలపై మంత్రులు, అధికారుల నుంచి స్పందన లేదు. తన సొంత నియోజకవర్గంలోని పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో ఆరుగురు విద్యార్థులు ఫుడ్ పాయిజనింగ్ బారిన పడ్డారని, వారిలో ఇద్దరు మరణించారని తెలిపారు. ప్రభుత్వం వైపు నుంచి విచారణ కూడా జరగలేదు. రేవంత్ రెడ్డి భాషలో చెప్పాలంటే.. ఇది ప్రభుత్వ హత్య. బాధ్యతగల లీడర్‌గా నేను ఈ మాటలు మాట్లాడను. కానీ రేవంత్ ప్రతిపక్షంలో ఉంటే ఈ విధంగానే మాట్లాడేవారు అని సంజయ్ పేర్కొన్నారు. గురుకుల హాస్టళ్లలో నెలకొన్న పరిస్థితిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. బీఆర్ఎస్ హయాంలో 1,200 గురుకులాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గురుకులాల పనితీరును అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, జాగ్రత్తలు తీసుకున్నారని గుర్తు చేశారు. కానీ నేడు అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. నాసిరకమైన భోజనాన్ని పిల్లలకు అందించడంతో.. వారు తీవ్ర అస్వస్థతకు గురవుతున్నారు. హాస్టళ్లలో పాములు, ఎలుకలు ఉండడంతో విద్యార్థులు నానా అవస్థలు పడుతున్నారు. గురుకుల విద్యావ్యవస్థను రేవంత్ సర్కార్ ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం చేస్తోందని ఎమ్మెల్యే సంజయ్ మండిపడ్డారు. గురుకులాల్లో చదువుతున్న పేద పిల్లల సంక్షేమం, రక్షణపై బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు.

# మల్లారెడ్డి కాలేజీలో విద్యార్థుల ఆందోళన

### విద్యార్థి మృతికి పరిహారం కోసం డిమాండ్


**మేడ్చల్, ఆగస్ట్10(జనంసాక్షి) :** మైసమ్మగూడలోని మల్లారెడ్డి అగ్రికల్చర్ ఇంజనీరింగ్ కళాశాలలో గుండెపోటుతో మృతి చెందిన బీటెక్ ఫస్టియర్ విద్యార్థికి న్యాయం చేయాలని, కళాశాలలో సౌకర్యాలు కల్పించాలని కోరుతూ విద్యార్థులు చేపట్టిన ఆందోళన ఉద్రిక్తంగా మారింది. వందలాది మంది విద్యార్థులు కళాశాల ఎదుట ఆందోళన దిగారు. మాజీ మంత్రి మల్లారెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఫర్నిచర్‌ను ధ్వంసం చేశారు. సోఫాకు నిప్పంటించడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. దాదాపు మూడు నుంచి నాలుగు గంటల వరకు కళాశాల ముందు ఆందోళన చేపట్టారు. విద్యార్థుల ఆందోళనకు ఏబీవీపీ, ఎన్ఎస్‌యుఐ విద్యార్థి సంఘాలు మద్దతు తెలపడంతో ఆందోళన తారా స్థాయికి చేరింది. మల్లారెడ్డికి వ్యతిరేకంగా విద్యార్థులు చేసిన నినాదాలతో ఆ ప్రాంతమంతా దద్దరిల్లింది. పోలీసులు జోక్యం చేసుకున్నప్ప టికీ విద్యార్థులు ఎక్కడ తగ్గలేదు. చివరకు మల్లారెడ్డి కొడుకు మహేందర్ రెడ్డి, కోడలు ప్రీతిరెడ్డి దిగివచ్చి పరిస్థితిని శాంతింప చేశారు. విద్యార్థుల సమస్యలన్నింటిని పరిష్కరిస్తామని, గుండెపోటుతో మృతి చెందిన అరుణ్ కుమార్ అనే విద్యార్థికి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో చివరకు విద్యార్థులు శాంతి ఇచ్చారు. అగ్రికల్చర్ యూనివర్సిటీలో మొదటి సంవత్సరం చదువుతున్న అరుణ్‌కుమార్ అనే విద్యార్థి తరగతి గదిలో ఉండగా గుండెపోటుతో మృతి చెందాడు. విద్యార్థి మృతికి కళాశాల యాజమాన్యం నిర్లక్ష్యమే కారణమంటూ విద్యార్థి సంఘాలు, విద్యార్థులు ఆరోపణలు చేస్తున్నారు. సకాలంలో అంబులెన్స్‌ను ఏర్పాటు చేయకపోవడం వల్ల విద్యార్థి మృతి చెందాడని విద్యార్థులు, విద్యార్థి సంఘాల నేతలు ఆరోపించారు. అంబులెన్స్ ఏర్పాటు చేయాలని విద్యార్థులకు సౌకర్యాలు కల్పించాలంటూ ఆందోళన చేపట్టారు. విద్యార్థుల డిమాండ్లన్నీ పరిష్కరిస్తామని, ముఖ్యంగా అన్ని క్యాంపస్లకు అంబులెన్స్ సౌకర్యం కల్పిస్తామని మల్లారెడ్డి విద్యా సంస్థల డైరెక్టర్ ప్రీతి రెడ్డి స్పష్టం చేశారు. విద్యార్థులకు హెల్త్ చెకప్ క్యాంపులను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

## తెలంగాణలో కొత్త విమానాశ్రయాల ఏర్పాటు

### మంత్రి రామ్మోహన్ నాయుడు

**హైదరాబాద్,ఆగస్ట్10 (జనంసాక్షి) :** తెలంగాణలో కొత్త విమానాశ్రయాల ఏర్పాటును పరిశీలిస్తామని కేంద్ర పౌర విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. విమానాశ్రయాల భద్రతలో అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ప్రయాణికులు సైతం విమానాశ్రయాల్లో తనిఖీలు, భద్రత పట్ల అవగాహన కలిగి ఉండి.. భద్రతా సిబ్బందికి సహకరించాలని కోరారు. చంద్రబాబు హయాంలోనే శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు బీజం పడిందని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. అప్పుడు ఇంత భూమి ఎందుకు కేటాయించారని పలువురు విమర్శలు చేశారన్నారు.. శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఏవియేషన్ సెక్యూరిటీ కల్చర్ వీక్ నిర్వహించారు. కార్యక్రమంలో రామ్మోహన్ నాయుడు పాల్గొని మొక్కలు నాటారు. తల్లిపేరు మీద మొక్క నాటాలన్న ప్రధాని మోడీ సూచనలతో ప్రతి ఒక్కొ మొక్కలు నాటాలని అన్నారు. అనంతరం మాట్లాడుతూ.. చంద్రబాబు దూరదృష్టితోనే శంషాబాద్ విమానాశ్రయానికి అంతర్జాతీయ స్థాయిలో పేరు వచ్చిందని చెప్పారు. ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారని చెప్పారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని కేంద్రమంత్రి సూచించారు.

## కార్గో సర్వీసుల్లో రాఖీల డోర్ డెలివరీ




**హైదరాబాద్, ఆగస్ట్10 (జనంసాక్షి) :** ఈ నెల 19వ తేదీన రాఖీ పండుగ నేపథ్యంలో టీజీఎస్ ఆర్టీసీ కీలక నిర్ణయం తీసుకుంది. రాఖీ పండుగకు నాలుగైదు రోజుల ముందు నుంచి కార్గో సెంటర్లలో ప్రత్యేక కౌంటర్లు తెరిచేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. దూర ప్రాంతాల్లో ఉన్న తమ సోదరులకు సోదరీమణులు రాఖీలు పంపేందుకు వీలుగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆర్టీసీ అధికారులు పేర్కొన్నారు. రాఖీలతో పాటు స్వీట్ బాక్సులు, బహుమతులు, ఇతర సామగ్రిని కూడా పంపే అవకాశం కల్పించారు. తెలంగాణలోని వివిధ ప్రాంతాలతో పాటు పొరుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక తదితర రాష్ట్రాలకు రాఖీలను పంపించుకోవచ్చని పేర్కొన్నారు. ఇందుకోసం అన్ని బస్టాండ్లలోని కార్గో సెంటర్లలో ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కార్గో సెంటర్లలో బుక్ చేసిన 24 గంటల్లోనే రాఖీలను డెలివరీ చేసే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్టు పేర్కొన్నారు. కార్గో అధికారులు కౌంటర్లు తెరవడానికి సిద్ధంగా ఉన్నప్పటికీ, రాఖీల రవాణా ధర ఇంకా ఖరారు కాకపోవడంతో ఉన్నతాధికారుల అనుమతి కోసం వేచి ఉన్నారు. రాఖీల రవాణకు సంబంధించిన ధరల విషయంలో సోమవారం స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

## ఫైలేరియా, నులిపురుగుల నిర్మూలనకు కృషి

### ఫైలేరియా రహితంగా తెలంగాణ అభివృద్ది

### కేంద్రమంత్రితో వర్చువల్ మీటింగ్‌లో దామోదర



**హైదరాబాద్,ఆగస్ట్10 (జనంసాక్షి) :** అసలే వర్షాకాలం కావడంతో రాష్ట్రంలో సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్నాయి. వ్యాధుల నివారణపై చర్చించడానికి కేంద్ర మంత్రితో రాష్ట్ర మంత్రి వర్చువల్‌గా సమావేశం అయ్యారు. ఫైలేరియా, నులిపురుగుల నిర్మూలనకు తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనరసింహ ఈ సందర్భంగా పేర్కొన్నారు. జాతీయ ఫైలేరియా, నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి ప్రతాప్ రావు జాదవ్ అధ్యక్షతన నిర్వహించిన వర్చువల్ కార్యక్రమంలో దామోదర్ శనివారం పాల్గొన్నారు. హైదరాబాద్‌లోని అంబేద్కర్ సచివాలయంలోని తన కార్యాలయం నుంచి దామోదర్ ఇందులో పాల్గొన్నారు. వీటి నిర్మూలన కోసం సంగారెడ్డి, మహబూబాబాద్ జిల్లాలలో 14 ఆరోగ్య కేంద్రాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.తెలంగాణలో ఫైలేరియా, నులిపురుగుల నివారణకు చేపడుతున్న చర్యలను దామోదర్.. కేంద్రమంత్రికి వివరించారు. సంగారెడ్డి, మహబూబాబాద్ జిల్లాలో 14 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని ప్రజలకు బోదకాలు వ్యాధి, నులిపురుగుల నివారణకు ఆగస్టు 10 నుంచి మందులుపంపిణీ చేస్తున్నట్లు మంత్రి వివరించారు. ఇందుకుగానూ 2,600 మంది సిబ్బందికి శిక్షణ ఇచ్చి ఇందులో భాగస్వామ్యం చేశామన్నారు. అలాగే 2,522 మంది డ్రగ్ అడ్మినిస్ట్రేటర్లు క్షేత్రస్థాయిలో సేవలందిస్తారని మంత్రి వెల్లడించారు. ఈ సందర్భంగా నివారణకు చేపడుతున్న కార్యక్రమాలపై అవగాహనపత్రాలను, బ్రోచర్లను ఆయన ఆవిష్కరించారు. వర్చువల్‌గా జరిగిన ఈ కార్యక్రమంలో బిహార్, జార్ఖండ్, కర్ణాటక, ఒడిశా, తెలంగాణ, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాల ఆరోగ్య శాఖ మంత్రులు పాల్గొనగా.. తెలంగాణ నుంచి ప్రభుత్వ కార్యదర్శి డా. క్రిస్టినా ఉన్నారు.




Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370